తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Hyderabad, Vijayawada, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-3-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 47 పేజీలు: 16 వెల: 6.50




శ్రీపరాభవ నామ
ఉగాది సందర్భంగా
మా పాఠకులు,
ప్రకటన కర్తలు, ఏజెంట్లు,
శ్రేయోభిలాషులకు
**శుభాకాంక్షలు**
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# ఇక ఉద్యమంగా పి-4 కార్యక్రమం

## పేదలకు అండగా నిలిచిన వారికి అవార్డులు: సీఎం చంద్రబాబు

**విజయవాడ మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4ను కార్యక్రమంలా కాకుండా ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని పేదలకు చేయూత ఇచ్చేలా చేపట్టిన ఈ విశిష్ట కార్యక్రమానికి మార్చి 30 తేదీ నాటికి ఏడాది పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని సీఎం సూచించారు. తొలి ఏడాదిలో ఇప్పటి వరకూ 2.5 లక్షల మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపామని, బంగారు కుటుంబాలకు చేయూతను ఇవ్వటంలో ఆదర్శంగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో దీనిపై ప్రణాళికా విభాగం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష >>2

# దివ్యాంగులకు భరోసా



బుధవారం దివ్యాంగునితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్, మంత్రి లోకేష్

వారికి ఆత్మస్థైర్యం కల్పించే చర్యలు తీసుకొంటున్నాం
రూ.6వేలు పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం మాదే
5 రకాల బస్సుల్లో దివ్యాంగులకు ఇక ఉచిత ప్రయాణం: సిఎం చంద్రబాబు
దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన సిఎం, మంత్రి లోకేష్






19-3Pg2exHMNWJQE.qxd/p:19-3Pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1



# పోలవరం ప్రాజెక్ట్ 2027లో జాతికి అంకితం

**విజయవాడ.మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో జాతికి అంకిత మిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్వాశితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిరక్ష్యంగా వది లేశారని సీఎం విమర్శించారు.

**నిర్వాశితుల కోసం రూ.226.6 కోట్లు జమ:** ప్రాజెక్ట్ కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి స్థలం కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికీ న్యాయం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నిర్వాసితులంతా సంతోషంగా ఉండా లన్న లక్ష్యంగా మేం పనిచేస్తున్నాంజగత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయం చేసి కట్టిన డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టాం. కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేది.67 ఏళ్ల పాటు ప్రాజెక్టు ఆలస్యం అయిపోయింది. నిర్వాసితులు కూడా పూర్తిగా సెటిల్ అయ్యేవారు. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారు. పోలవరం నిర్వాసి తుల పట్ల మా ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉంది. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్మెంట్ కూడా చేస్తాం అన్నారు.నిర్వాసితుల నుంచి వచ్చే అభినందనలు మా అందరికీ గౌరవం. మీకు ఇచ్చిన నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానన్నారు.

**మరో రూ.5 వేల కోట్లు అవసరం:** గత పాలకుల నిరక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిరక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యికోట్లతో నిర్మాణం చేపట్టా మన్నారు. 6, 7ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందన్నారు. వారంరోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు:** నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని



బుధవారం పోలవరం నిర్వాసితులకు చెక్కును అందచేస్తున్న సిఎం చంద్రబాబు

చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దివ్యాంగులకు భరోసా



బుధవారం దివ్యాంగ లబ్దిదారులతో కలిసి భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** దివ్యాంగుల్లో ఆత్మస్థయిర్యంతో పాటు,వారికి సంపూర్ణ భరోసాను కలిపిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లని సీఎం చంద్రబాబు కొనియడారు.వారు ఎవ్వరికి తీసిపోనీ సృజనాత్మక శక్తి కలిగి,.అద్భుతాలు చేయగల శక్తివంతులన్నారు.తమ ప్రభుత్వం గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని వివరించారు. ట్రైసైకిళ్లతో పాటు తమ ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లు అందించామని చంద్రబాబు తెలిపారు. దివ్యాంగులకు పింఛను కింద రూ. 6,000 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తేల్చి చెప్పారు. గతంలో రూ. 500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను ప్రస్తుతం రూ. 6,000 పెంచి ఇస్తున్నామని గుర్తు చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10,000, మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 ఇస్తున్నామని సీఎం వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ భోజనం చేసారు.ఈ సందర్భంగా దివ్యాంగులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి మీతో ప్రయాణించటం నాకు సంతృప్తిని ఇచ్చింది.

**దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు రూ.రెండు వేలు ఆదా:** ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని సీఎం వివరించారు. దీని ద్వారా నెలకు రూ. 2,000 వరకు అందరికీ ఆదా అయ్యే అవకాశం ఉందని సీఎం అభిప్రాయ పడ్డారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత బాగా జరుపుకోవాలని సీఎం సూచించారు. అంతేకాకుండా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.

# 5 రకాల బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం




బస్సులో సిఎం చంద్రబాబు. డి.సిఎం పవన్ కళ్యాణ్‌లకు టిక్కెట్లు కొనుగోలు చేస్తున్న మంత్రి నారా లోకేష్

## దివ్యాంగ శక్తిని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## రాష్ట్ర వ్యాప్తంగా 11.16 లక్షల మందికి లబ్ధి

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు ఎపిఎస్ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి విభిన్న ప్రతిభావంతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు బస్సు ప్రయాణం చేశారు. మంగళగిరి నుంచి పెనుమాక వరకు పల్లె వెలుగు బస్సులో విభిన్న ప్రతిభావంతులతో కలిసి నేతల ప్రయాణం చేశారు. కూటమి ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి బాగోగుల గురించి సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ప్రారంభం సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్దిదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.దివ్యాంగ శక్తి పథకం కింద విభిన్న ప్రతిభావంతులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న వికలాంగులందరికీ స్త్రీ శక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనుంది. వారితో పాటు వచ్చే సహాయకుల కు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభించనుం ది. ప్రస్తుతం 1.71 లక్షల విభిన్న ప్రతిభావంతులలకే లబ్ధి చేకూరుతుండగా.. పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది. ఇప్పటి వరకు 33,800 మంది సహాయకులకే రాయితీ లభిస్తుండగా.. ఇకపై 1.60 లక్షల మంది సహాయకులకు 50 శాతం రాయితీ లభించనుంది. దీంతో ప్రయోజనం పొందే మొత్తం లబ్ధిదారుల సంఖ్య 2.05 లక్షల నుంచి 12.76 లక్షలకు పెరగనుంది. ఇప్పటికే వికలాంగులకు, వారి సహాయకులకు మూడేళ్ల కాలానికి ఇచ్చిన పాసులు ఈ కొత్త పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసేందుకు ఉపయోగపడ తాయి. ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఎపిఎస్ఆర్‌టిసి యాప్ ద్వారా పొందొచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్లలోని 134 కౌంటర్లలో వికలాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్‌లను సదరం యాప్‌తో అనుసంధానించడంతో ఫిజికల్ ధ్రువీకరణ పత్రాలు చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.207 కోట్లు సబ్సిడీ అందించనుంది. దివ్యాంగ శక్తి పథకం లబ్దిదారులతో కలిసి మంగళగిరి నుంచి పెనుమాక వరకు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ ప్రయాణిస్తున్న సందర్భంలో వారికి . దారి పొడుగునా నేతలకు ప్రజలు హర్షాతిరేకాలతో ఎదురేగి వచ్చారు. ప్రజలకు, మూడు పార్టీల కార్యకర్తలకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు.

**సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ్‌లకు టిక్కెట్టు తీసుకున్న మంత్రి నారా లోకేష్**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డీసీఎం పవన్ కళ్యాణ్‌లు దివ్యాంగ శక్తి ప్రారంభం సందర్భంగా నిర్దేశిత పల్లెవెలుగు బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణించారు.వారి ముగ్గురికి మంత్రి నారా లోకేష్ స్వయంగా టిక్కెట్లు తీసుకున్నారు.టిక్కెట్లు విషయంలో పవన్,చంద్రబాబు లోకేష్‌ను ఈ విషయంలో వారించబోగా కుటుంబంలో పెద్దల బాధ్యత పిల్లలదే అంటూ టిక్కెట్లుకు డబ్బు చెల్లించారు.ఈ సందర్భంగా బస్సు మహిళా కండక్టర్ తోను సీఎం చంద్రబాబు ముచ్చటించారు.అమ్మా బస్సులో ఆడబిడ్డలతో పాటు దివ్యాంగుల బాధ్యత మీదేనంటూ వ్యాఖ్యానించారు.

## మాది చేతల ప్రభుత్వం: డి.సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం నిక్కచ్చితనంతో పనిచేస్తోందని ఏపీ డీసీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.దివ్యాంగశక్తి కార్యక్రమం సందర్భంగా దివ్యాంగులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో స్వయంగా సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాది చేతల ప్రభుత్వం,ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేస్తాం అన్నారు.సీఎం చంద్రబాబు దార్శినీకుడన్నారు.ఆయన ప్రతి వర్గానికి ప్రయోజనం కల్పించేదిశలో ఆలోచిస్తారన్నారు.21 నెలల్లో ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం అన్నారు.దివ్యాంగ శక్తి పథకం ఎంతో ప్రయోజనకరం అన్నారు.చేయూత ద్వారా దివ్యాంగులకు సహాయం చేయడంలో సీఎం చంద్రబాబు ఎంతో ఆదర్శంగా నిలిచారన్నారు.ట్రై సైకిళ్లతో పాటు ఆత్మవిశ్వాసం నింపేందుకు టూ వీలర్లు అందించారన్నారు.ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అందుతుందన్నారు.భవిష్యత్తు సీఎం చంద్రబాబు ఇచ్చిన ఇంద్రధనస్సు కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు మరింత ప్రయోజనం లభిస్తుందన్నారు.

## దివ్యాంగుల్లోని ప్రతిభకు గుర్తింపు కల్పిస్తాం: మంత్రి లోకేష్



**విజయవాడ,మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** దివ్యాంగుల్లో అపార నైన్యాభివృద్ధి కలిగిన వారున్నారని ఏపీ విద్యా.ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు.దివ్యాంగశక్తి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో అనేక మంది సాంకేతికత,సృజనాత్మక రంగాల్లో నిపుణులున్నారన్నారు.వారి ప్రతిభకు గుర్తింపును ఇస్తామన్నారు.ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు.లోకేష్ దివ్యాంగులతో బస్సు ప్రయాణం అనంతరం తమ ఇంటవారికిచ్చిన విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాం గులకు ఆత్మస్థయిర్యం కల్పిస్తామన్నారు.వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఏపీఎస్ఆర్టీసీ లోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. 21 కేటగిరీల్లో 40శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకం అమలు చేయబోతున్నారు. దివ్యాంగులకు వారి సహాయకులతో కలిపి 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు.ఈ పథకంకోసం ఏటారూ.207 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామన్నారు.క్వాంటం కంప్యూటిరింగ్ రంగంలో దివ్యాంగులకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు.

# అనుమానాస్పదస్థితిలో ఎఎస్ఐ మృతి

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా యనమలకుదురులో ఓ ఏఎస్ఐ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. విజయవాడ పటమట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న వీరవల్లి గోపి వెంకట దుర్గాప్రసాద్ (54) మృతదేహం కరకట్ట శివారులోని ఒక పాకలో లభ్యమైంది.ఒక కేసు విషయంలో 15 రోజుల క్రితమే దుర్గాప్రసాద్ సస్పెన్షన్‌కు గురయ్యారు. విధులకు దూరం కావడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన మృతదేహం నిర్జన ప్రదేశంలో కనిపించడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పెనమలూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దుర్గాప్రసాద్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా? లేక ఎవరైనా హతమార్చారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



# పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు

## వెంకట్రామిరెడ్డికి నిరాకరణ

**మాచర్ల, మార్చి 18 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గురజాల కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో ఎ6గా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 98 రోజులుగా నెల్లూరు సెంట్రల్ జైల్లో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. బెయిల్ మంజూరుతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. అయితే ఈ కేసులో ఎ7గా ఉన్న ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి మాత్రంగురజాల కోర్టు బెయిల్ నిరాకరించింది. కేసు తీవ్రత దృష్ట్యా ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటీషన్‌పై విచారణ జరిపిన కోర్టు బెయిల్‌ను తిరస్కరించింది.

# ఇక ఉద్యమంగా పి-4 కార్యక్రమం

>> నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో మార్చి 30 తేదీన పీ4 పై ఆయా జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 30 తేదీన తిరుపతిలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రస్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరిట అవార్డులు ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో విశిష్ట మార్గదర్శి పేరిట ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నారు. నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గదర్శులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో జరిగే పీ4 తొలి ఏడాది కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రులు, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేలా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో మిగతా వారికి స్ఫూర్తిని నింపేలా బంగారు కుటుంబాలు, వారికి చేయూత ఇచ్చిన మార్గదర్శుల కు సంబంధించిన ప్రచార చిత్రాలను కూడా సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. వసుధైక కుటుంబం అనే థీమ్ తో గివ్ బ్యాక్ టుది సొసైటీ అనే నినాదంతో విస్తృత ప్రచారం జరగాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికీ మెరుగైన జీవన ప్రమాణాలు, భవిష్యత్తును అందించేలా చేపడుతున్న విశిష్ట ఉద్యమంగా పీ4 నిలిచిపోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు ఉగాది శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది శుభాకాంక్షలు సామాజిక మాధ్యమం వేదిక తెలిపారు.ఎక్స్‌లో చేసిన పోస్టులో సీఎం చంద్రబాబు ఇలా పేర్కొన్నారు."షడ్రుచుల సమ్మేళనం, పరవశింపచేసే వసంతకాల ఆగమనం, అన్నింటినీ మించిన ఆనందం, భావి జీవితంపై ఆశ రేకెత్తించే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికి శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగు తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీరు, మీ కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మీ ఆశలు, ఆకాంక్షలు తీరి, జీవన సాఫల్య ప్రయోజనాలు సిద్ధించాలని కోరుకుంటున్నాను. పేదరికం లేని సమ సమాజ నిర్మాణం కోసం మనం తలపెట్టిన పీ4 తో బాటు, వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందరూ అందిపుచ్చుకుని పురోగమించాలి. స్వర్ణాంధ్ర విజన్ 2047 విజయవంతంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.

# 'కల్తీ' నెయ్యిలో విచారణకు ఇక నోటీసులు: దినేశ్‌కుమార్



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన ,సంచలనం రేకెత్తించిన తిరుమల కల్తీనెయ్యి బాగోతంలో గత పదిరోజులుగా క్షుణ్ణంగా రికార్డులు పరిశీలించిన ఏకసభ్యకమిటీ విశ్రాంత ఐఎఎస్అధికారి,విశ్రాంత సిఎస్ దినేశ్‌కుమార్ ఇక సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీచేసి విచారణ చేపట్టనున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే ఆయన ఈ కేసులో నిశితంగా ఆధారాలు, రికార్డులు పరిశీలించారు. ఇప్పుడు కొందరిని పిలిచి విచారణ చేస్తే మరికొంత సమాచారం వెలుగచూడనుంది. బుధవారం ఉదయం ఏకసభ్యకమిటీ దినేశ్‌కుమార్ తిరుమలకు చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడటానికి విముఖత చూపారు. అయితే ఈ కేసులో ఇప్పుడు కొత్త కోణంలో విచారణ సాగనుందనేది తెలుస్తోంది. తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే విషయంలో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు అందించిన నివేదికల ఆధారంగా టిటిడి వద్ద ఉన్న రికార్డులను తెప్పించుకుని క్షుణ్ణంగా పరిశీలన చేశారు. 2019-2024 మధ్య కాలంలో అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలోని వైసిపి బోర్డు పెద్దలు శ్రీవారి లడ్డూల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలవడం, ఆ టెండర్లలో ఎక్కడెక్కడ నుండి ఏఏ డెయిరీ సంస్థలు పాల్గొన్నాయి,ఏజెన్సీలు టెండర్లు వేయడం, అర్హత ఏ మేరకు ఉంది,ఆ తరువాత ఎలా టెండర్లు పరిశీలన చేసి నెయ్యి సరఫరాకు అనుమతించారు,దీనివెనుక టిటిడి పెద్దలు కలగజేసుకుని మద్దతు ఎంతవరకు ఉందనే రికార్డులు పరిశీలన చేయడం జరిగింది. ఆయనకు టిటిడికి చెందిన ఎఇఒ ప్రాపర్టీస్‌సెల్ ఎన్.రవినిసహాయకుడిగా కేటాయించారు. ఇంకా విశ్రాంత అటవీఅధికారి మునీంద్ర, విశ్రాంత అధికారి శివకుమార్ ,ఆర్టీజీఎస్ డిప్యూటీ సిఇఒ మాదురి ఆ కమిటీలో ఉన్నారు. ఆయన లోతుగా అధ్యయనం చేసి సమగ్ర సమాచారంతో నెయ్యిలో కల్తీ జరగడానికి ప్రధాన కారణాలు, టెండర్లు ఎలా దక్కించుకుని,ఆ తరువాత నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేశారు, నెయ్యిట్యాంకర్లను తనిఖీ చేసి నాణ్యత పరీక్షించకుండానే వినియోగించిన విధానం వంటి అంశాలను ఇప్పుడు వెలుగులోకి తీసుకురానున్నారు. విచారణకు పిలవాల్సిన వ్యక్తులు,నిందితుల జాబితా సిద్దంచేసుకున్నట్లు తెలుస్తోంది. మరో 35రోజుల్లో ఈ విచారణ నివేదికలను ప్రభుత్వానికి అందిం చాల్సి ఉండటంతో ఇక వేగం అందుకోనుంది. టిటిడి మార్కెటింగ్, కొనుగోళ్ళ కమిటీ, పోటు విభాగంతో బాటు తిరుచానూరు మార్కెట్ కమిటీ ఉద్యోగులు, కొనుగోళ్ళ కమిటీ,పూర్వ టిటిడి ఇఒ,అదనపు ఇఒలు కీలకంగా ఉన్నారు.

# చిన్న కాంట్రాక్టర్లకు ఊరట కల్పించిన ప్రభుత్వం

**విజయవాడ.మార్చి 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టిన చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఊరట కల్పించింది.వేల మంది చిన్న కాంట్రాక్టర్లకు రూ.2 వేల కోట్ల బిల్లుల చెల్లింపునకు ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది.ప్రణాళికాబద్ధంగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఎం చంద్రబాబు సూచన బిల్లుల చెల్లింపులపై 2 రోజులుగా ఆర్థిక మంత్రి పయ్యావుల కసరత్తు చేసారు.ఇటీవలే అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకం కింద రైతులకు మూడో విడత చెల్లింపులు చేసారు.ఉగాది నాటికి కొన్ని బిల్లులు చెల్లించేలా చూడాలని సీఎం సూచించడంతో చిన్న కాంట్రాక్టర్లకు ఊరట ఇవ్వాలనే ఉద్దేశంతో బిల్లులు విడుదల ప్రభుత్వం ఆర్థిక శాఖ బిల్లు చేసింది.డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎస్డీఆర్ఎఫ్ఎస్డీఎంఎఫ్‌వంటి హెడ్స్ కింద పనులు చేసిన కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తారు. రూ.కోటిలోపు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లే అత్యధికంగా ఉన్నారని ఆర్థికశాఖ వెల్లడించింది.

# పలు జిల్లాలకు పిడుగుపాటుతో కూడిన వర్షాలు

**విజయవాడ మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగుపాటుతో కూడిన వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రాగల మూడు గంటల్లో పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిసింది. కోనసీమ, సత్యసాయి, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు గన్నవరం విమానాశ్రయంలో భారీ ఈదురుగాలులు వీస్తున్నాయి. దిల్లీ నుంచి విజయవాడ వచ్చిన ఇండిగో విమానం, ప్రతికూల వాతావరణంలో ఇక్కడ దిగలేదు.ఈ క్రమంలో ఎన్టీఆర్, గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసాయి. విజయవాడలో ఓ మోస్తరు వాన కురిసింది.

## వారం - వర్జ్యం

19-03-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
● అమావాస్య ఉ.6.53, పాడ్యమి తె.4.51
ఉత్తరాభాద్ర తె.4.03
వర్జ్యం : ఉ.2.26-3.52
దు.ఉ.10.14-11.02,
మ.3.04-3.52
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. శ్రేయోభిలాషులతో సలహాలు సంప్రదింపులు జరుపుతారు. తద్వారా లాభపడతారు.

**వృషభం:** నకాలంలో పనులు పూర్తిచేయటానికి విఫలయత్నం చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వస్తు భద్రత పట్ల మెలుకువలు అవసరం. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** కార్యాలయాలలో అధికారుల ప్రశంసలు పొందుతారు. దూరప్రాంతాల నుండి అనుకూలమైన సమాచారాన్ని అందుకుంటారు.

**సింహం:** మీ ప్రమేయం లేకుండానే వివాదాలలోకి లాగబడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి.

**కన్య :** కొత్త వ్యాపారాల ప్రయాణాలు ముమ్మరం చేస్తారు. పలుకుబడి నామమాత్రంగా పెరుగుతోంది. ఋణబాధలు తప్పవు.

**తుల :** స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం విషయంలో మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ కలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు ఉన్నాయి. ఇంటా బయటా కొంత అనుకూలం. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నూతన అంశాలను కూడా పరిగణలోనికి తీసుకుంటారు.

**మకరం:** ఊహించని ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు. మిత్రత్వానికి దారి తీస్తాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** గతంలో మీతో శతృత్వం వహించినవారు ఇప్పుడు మీతో మిత్రత్వం వహించడానికి రాయబారం నడుపుతారు.

**మీనం:** పంతాలు పట్టింపులకు పోకుండా సామరస్యంగా పరిష్కరించుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ముగిసిన షర్మిల నరేగా పోరాట యాత్ర

విశాఖపట్నం, మార్చి 18 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైయస్ షర్మిల చేపట్టిన పోరాట యాత్ర బుధవారం విశాఖలో పద్మనాభం మండలంలో ముగిసింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకం పేరు ఎంజి నరేగా నుండి విబి జి రామ్ జిగా పేరు మారుస్తూ పథకం స్వరూపం మార్చేసింది యుపియే హయాంలో పేద రైతులకు ఆదుకోవాలనే లక్ష్యంతో తీసుకువచ్చిన పథకం ద్వారా రాష్ట్రాలకు 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగ ప్రస్తుత ఎన్డిఏ ప్రభుత్వం ఏప్రిల్ నుండి అమలులోకి తీసుకువస్తున్న విధానంలో భారీగా కోతలు విధించి 60శాతనికి పరిమితం చేస్తోంది అని చెప్పారు. మిగతా 40శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 13 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు అని అన్నారు. ఇది అత్యంత శక్తి వంతమైన పథకం అని కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోంది, పొలం పనులు, పూడిక తీతలు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు పనులు చేపడుతున్నారు, ఎన్డిఏ విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం పడి ఎందరికో ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఉపాధి హామి పోరాటంలో పిసిసి స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో రైతులను సంగటితం చేస్తూ ఎన్డిఏ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వారికి వివరించడంలో, రైతుల మద్దతు కూడగట్టడంలో కమలాకర్ ప్రధాన పాత్ర పోషించారని ఆమె తెలిపారు. తాను చేపట్టిన చేపట్టిన ఉపాధి హామి పోరాట యాత్ర విజయవంతం చేయడంలో పూర్తి శ్రద్ధ, శక్తులు పెట్టడంతో విశాఖలో జరిగిన చివరి పోరాట యాత్ర సభలో ఆమె కమలాకర్ చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు.



### విజయవాడ సిపికి కేంద్ర ప్రభుత్వ సేవా పతకం

## అభినందనల వెల్లువ

విజయవాడ, మార్చి 18, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకమైన కేంద్రప్రభుత్వ అతి ఉత్కృష్ట సేవాపతకానికి ఎంపికయిన విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును పలువురు పోలీస్ అధికారులు సత్కరించి అభినందనలు తెలిపారు. బుధవారం విజయవాడ సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిసిపిలు తిరుమలేశ్వరరెడ్డి, షరీన్‌బేగం, కె.జి.వి. సరిత, కె.కృష్ణప్రసన్న, బి.లక్ష్మీనారాయణ, ఎస్.వి.డి.ప్రసాద్, ఏడిసిపిలు నాదెండ్ల మురళీ, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు సిపికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాజశేఖరబాబు నేతృత్వంలో విజయవాడ పోలీసులు ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. అవకాయ్ ఉత్సవాలు, దసరా ఉత్సవాలు విజయవంతం చేయటంతోపాటు, విజయవాడ నగరంలో ఏకార్యక్రమం చేపట్టినా పోలీస్‌శాఖ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాలను విజయవంతం చేసిన సంగతి గుర్తుచేసారు. క్రమశిక్షణతో పాటు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తూ విశేష ప్రతిభ కనపరచినందుకు ఈ సేవాపతకం దక్కిందని అధికారులు కొనియాడారు. నగరంలో శాంతిభ్రదతలు కాపాడటంలో రాజశేఖరబాబు నాయకత్వం ఎంతో కీలకమైందని అభినందనలు తెలిపారు.

## మరో ఐదు జబ్బులకు వైకల్యాల గుర్తింపు

విజయవాడ,మార్చి18,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం ప్రభుత్వం మరో ఐదు జబ్బులకు వైకల్యాల గుర్తింపు ఇవ్వనుంది. ఇప్పుడు అందిస్తున్న 16 జబ్బులతో పాటు ఆమ్ల దాడి బాధితులు, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిసేబిలిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ, ఆటిజం స్పెక్ట్రమ్ మల్టిపుల్ డిసేబిలిటీస్‌లను కొత్తగా ఈ జాబితాలో చేర్చింది.ఈ మేరకు వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్(ఆర్‌పిడబ్ల్యూడి) యాక్ట్ ప్రకారం ఈ జబ్బులను చేర్చినట్లు వివరించారు. సదరం కింద ఇకపై వైకల్యాల గుర్తింపు సర్టిఫికేట్లను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ విధానంలో మాత్రమే ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు తగట్టుగా సాంకేతిక పరిజ్ఞానానికి తగ్గట్లు కొత్త సాఫ్ట్‌వేరును రూపొందించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 13 రకాల డబ్బులకు డిజిలైజేషన్, మూడు రకాల డబ్బులకు మాన్యువల్ విధానంలో సర్టిఫికేట్లు ఇస్తున్నట్లు వివరించారు. హేమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ డబ్బులకు మ్యానువల్ సర్టిఫికేట్లు ఇస్తున్నారని, తాజా నిర్ణయం ప్రకారం వీటితో పాటు కొత్తగా చేర్చే 5 రకాల డబ్బులకు కూడా ఆన్‌లైన్ ద్వారానే అందిస్తామన్నారు. ఈ నెల 25 నుంచి స్లాట్ బుకింగ్ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మొదలవుతుందని, 30వ తేది నుంచి ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు ప్రారంభమవుతాయని వివరించారు. ఇప్పటివరకు 40శాతం ప్రామాణికంగా జారీ చేసే వైకల్యాల సర్టిఫికెట్లను, ఇకపై వైకల్య శాతం ఎంత ఉన్నా ఇస్తామని వెల్లడించారు. పెన్షన్ వంటి ప్రయోజనాలు 40శాతం అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారికి మాత్రమే అందుతాయని తెలిపారు.

## ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి హాతం



టెహ్రాన్, మార్చి 18: మధ్యప్రాచ్యం మంటలు ఎక్కడా తగ్గుతున్న సూచనలు లేవు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు చేస్తున్న సంయుక్త దాడులు మరింత ఉగ్రరూపం దాల్చాయి. హర్మూజ్ జలసంధిని మూసివేయడంతో ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జలసంధి సమీపంలోని ఇరాన్ క్షిపణి కేంద్రాలపై అతిపెద్ద బంకర్ బస్టర్ బాంబులను ప్రయోగించారు. ఒక్కొక్కటి 2200 కిలోల బరువుండే ఈ బాంబులతో ఆప్రాంతం మొత్తం హోరెత్తించారు. హర్మూజ్ జలసంధి రక్షణకు పునరుద్ధరణకు కలిసి రావాలన్న ట్రంప్ పిలుపునకు మిత్రదేశాలు కలిసిరాకపోవడం, నాటో కూటమి సైతం స్పందించకపోవడంతో ట్రంప్ తానే నేరుగా రంగంలోకి దిగి బంకర్‌బస్టర్ బాంబులతో క్షిపణిస్థావరాల విధ్వంసం షురూచేసారు. ఇదిలా ఉంటే ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖాతిబ్‌ను వైమానిక దాడుల్లో అంతం చేసామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ వెల్లడించారు. ఇరాన్ సుప్రీం కమాండర్‌ను కూడా వెంటాడి హతమారుస్తామంటూ హెచ్చరికలు చేయడం ఇరాన్‌ను రెచ్చగొట్టినట్లయింది. ఇప్పటికే సెక్యూరిటీ చీఫ్ ఆలి లారిజాని తన కుమారుడితోసహా ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఖాతిబ్‌పై అమెరికా 2022 నుంచి కూడా ఆంక్షలు విదించింది. ఇప్పటికే ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసం చేసింది.

# టిడ్కో ఇల్లు రానోళ్లకు దరఖాస్తు సొమ్ము వెనక్కి

- 83,865 మందికి రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయం
- త్వరలో లబ్దిదారులతో 1,00,875 టిడ్కో ఇళ్లకు గృహప్రవేశం
- రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఇళ్లకు క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్లు
- తాగునీరు కలుషితం కాకుండా స్మార్ట్ వాటర్ పైప్ లైన్ గ్రిడ్
- 123 యూఎల్బీల్లో మౌలిక వసతులకు 100 రోజుల ప్రణాళిక అమలు
- త్వరలోనే మరో 70 అన్న క్యాంటిన్లు
- మున్సిపల్ శాఖపై సిఎం సమీక్ష



విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకు డబ్బులు చెల్లించి, ఫ్లాట్ కేటాయింపులు జరగని వారికి వాళ్ల దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 83,865 మంది దరఖాస్తుదారులకు రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్మాణం పూర్తైన 1,00,875 టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్దిదారులకు అందించి, గృహప్రవేశాలు చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణాభివృద్ధి శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 123 యూఎల్బీల్లో ప్రతీ ఇంటికి క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ డోర్ నెంబర్లు త్వరితగతిన కేటాయించాలని సీఎం చెప్పారు. ఆస్తి పన్ను నుంచి మొదలుకుని అన్ని వివరాలు క్యూఆర్ కోడ్‌తో లింక్ చేయాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో మౌలిక వసతులు, ఇతర మరమ్మతులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలన్నారు. పండ్లు, పాలు, కూరగాయలు అమ్మేవాళ్ల వివరాలు రిజిస్టర్ చేయాలని సూచించారు.

### 17 లక్షలు దాటిన పురమిత్ర రిజిస్ట్రేషన్లు

మరోవైపు పురమిత్ర యాప్‌ను రాష్ట్రంలో 17 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీని ద్వారా అన్ని మున్సిపల్ సేవలు పొందగలుగుతున్నారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ యాప్ ద్వారా 92 వేల గ్రీవెన్స్‌లు రాగా, వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పురమిత్ర యాప్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను బట్టి, ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాన్ని హాట్ స్పాట్‌గా గుర్తించి స్థానిక అధికారులు అక్కడ పర్యటించి సమస్యలు పరిష్కరించేలా చూడాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. అన్ని మున్సిపాలిటీల్లో మున్సిపల్ బాండ్స్ జారీతో పాటు, అర్బన్ అథారిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా... రాజమండ్రి, కొవ్వూరు, నిడదవోలును కలుపుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు చేపట్టాలన్నారు. విజయవాడఅమరావతి కెనాల్ సిటీలుగా, విశాఖ బీచ్ సిటీగా తీర్చిదిద్దాలని చెప్పారు.

### 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు

మున్సిపల్ షాపు అద్దెలు... ప్రస్తుతం 3 ఏళ్లకు ఒకేసారి 33 శాతం పెంచడానికి బదులుగా ప్రతీ ఏటా తక్కువ శాతం మాత్రమే పెరిగేలా కొత్త విధానం తీసుకురావాలని సీఎం అన్నారు. 2024 నుంచి ఇప్పటివరకు పట్టణాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తకు గాను... 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని జూన్ కల్లా పూర్తి స్థాయిలో తొలగింపు జరుగుతుందన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో విలీనమైన గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు వంటి సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.

### అన్నక్యాంటిన్లకు ఏడాదికి రూ.167 కోట్ల వ్యయం

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మరో 70 అన్న క్యాంటిన్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అన్న క్యాంటిన్లను సూపర్ సక్సెస్ చేసేందుకు... రాజస్థాన్‌లోని అన్నపూర్ణ రసోయి, తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు అధ్యయనం చేయాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 204 అన్న క్యాంటీన్లకు ఏడాదికి రూ.167 కోట్లు వ్యయం అవుతోందని అధికారులు తెలిపారు. అయితే అన్న క్యాంటిన్లను కార్పొరేట్ సంస్థలు, దాతల సాయంతో నడిపించేలా పటిష్టం చేయాలని సీఎం సూచించారు.

### వాయుకాలుష్యం నియంత్రణకు చర్యలు

మరోవైపు అమరావతి పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. 72 కి.మీ మేర పవర్ డక్ట్ ద్వారా అమరావతికి విద్యుత్ సరఫరా చేసే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అమరావతిలో గాలి నాణ్యత పెరిగేలా చూడాలన్నారు. నిర్మాణం పనులు జరుగుతున్నందున స్ప్రింక్లర్ల వినియోగం ద్వారా దుమ్ము, ధూళిని కట్టడి చేయాలన్నారు. అమరావతిలో నిర్మించతలపెట్టిన కన్వె న్షన్ సెంటర్ గురించి సీఎం చర్చించారు. విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, రైతు బజార్లు, హోటళ్లు వంటివి రాజధానికి ఏకకాలంలో రావాలన్నారు. చివరిగా టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టరేట్ రూపొందించిన ప్రజాహిత ప్రణాళిక పుస్తకాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో ప్లాట్ల విభజన

### 4 వేల గజాల పైబడి 920 ప్లాట్లు



విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతి పరిధిలో మాస్టర్ ప్లాను ప్రకారం రైతులకిచ్చిన ప్లాట్లను విభజించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంలో దీనిపై త్వరలోనే తుదినిర్ణయం తీసుకోనున్నారు. అమరావతి ఏర్పాటు సమయంలో రాజధానిలో నవనగరాల ప్రణాళిక అమలు చేశారు. అనంతరం ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రాధాన్యత కల్పిస్తూ మాస్టర్‌ను రూపొందించారు. దీనిలో రెసిడెన్షియల్, కమర్షియల్‌గా విభజించి ఒక్కో దానికి ఒక్కో తరహా ప్రాంతాన్ని నిర్దేశించారు. ఒక ప్రాంతంలో ఒకే నిర్దేశిత కట్టడాలు ఉండాలని, దానికి అనుగుణంగానే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ కూడా ఉండాలని సూచించారు. ఇలా తయారుచేసిన ప్లాట్లను విస్తీర్ణం ఆధారంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. దీనివల్ల మొత్తం రాజధానిలో నిర్మాణాలు ఒకేలా ఉండేలా చూడాలని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పలు సందర్భాల్లోనూ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో 4 వేలు చదరపు గజాల ప్లాట్లు పైబడి 25 వేల గజాల వరకూ 920 ప్లాట్లు ఉన్నాయి. వీటిల్లో 4 వేల నుండి 5 వేల గజాల వరకూ 512 ప్లాట్లు ఉన్నాయి. 5 వేల నుంచి 6 వేల గజాల వరకూ 186, 6 వేల నుంచి 8 వేల గజాల మధ్యలో 89 ప్లాట్లు ఉన్నాయి. 8 వేల నుంచి 12 వేల గజాల మధ్యలో 88 ప్లాట్లు ఏర్పాటు చేశారు. 12 వేల గజాల నుంచి 13 వేల గజాల మధ్యలో ప్లాట్లు 13, 13 వేల నుంచి 14 వేల గజాల మధ్యలో 6, 15 వేల గజాల నుంచి 16 వేల గజాల మధ్యలో 3, 17 వేల గజాల నుంచి 19 వేల గజాల మధ్యలో ప్లాట్లు 9, 20 వేల గజాల నుంచి 24 వేల గజాల ప్లాట్లు 6, 25 వేల గజాల పాట్లు 10 ఉన్నాయి. ఈ 10లో రెండు దేవాదాయశాఖకు చెందినవి కాగా, మూడు ప్లాట్లు ఒకరివే ఉన్నాయి. ఇటీవల 4 వేల గజాల ప్లాట్లు ఒకటీ ఆరా కలిశాయి. ప్రస్తుతం రైతులు కొద్ది మంది తమ ప్లాట్లు అమ్మకానికి వీలు కావడం లేదని, విడగొట్టాలని కోరినట్లు తెలిసింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అయితే అధికారులు మాత్రం ఇలా విడగొట్టుకుంటూ పోతే మాస్టర్ ప్లాను ఇబ్బందులొస్తాయని, ఒకవేళ ఇంటి నిర్మాణంలో అత్యవసరం అనుకుంటే ఒకటీ రెండు ప్లాట్లు కలిపినా ఇబ్బంది ఉండదని తెలిపినట్లు తెలిసింది. పెద్దప్లాట్లు ఉండే ప్రాంతంలో రోడ్ల విస్తీర్ణం, జోనింగ్ రెగ్యులేషన్లు వేరుగా ఉన్నాయని, అక్కడ చిన్నప్లాట్లు వేస్తే మొత్తం వ్యవస్థలో మార్పులు చేయాల్సి వస్తుందని, మాస్టర్ ప్లాను ఆమలు వీలుకాదని తెలిపినట్లు సమాచారం. అదే సమయంలో రాజధాని కోసం భూములిచ్చిన రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే పెద్ద ప్లాట్లను 4800, 2400 గజాల వరకు విభజనకు అవకాశం ఇవ్వాలనే కోణంలో పరిశీలన చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## పదోతరగతి మూల్యాంకనంలో నిర్లక్ష్యం చేస్తే జరిమానా

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: పదోతరగతి జవాబుపత్రాల మూల్యాంకనం (స్పాట్ వాల్యూయేషన్)లో మార్కుల నమోదు, రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌లో సిబ్బంది నిర్లక్ష్యంలో వ్యవహరిస్తే చర్యలు తీసుకునేందుకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే ఇంటర్మీడియట్‌లో ఉన్న నిబంధనలను ఈ ఏడాది పదో తరగతి మూల్యాంకనానికి అమలు చేయనుంది. పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 4 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. గతేడాది మార్కుల కౌంటింగ్‌లో కొన్ని తప్పిదాలు చోటుచేసుకున్నందున ఈసారి విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు తప్పు చేసిన సిబ్బందికి జరిమానా విధించేలా నిబంధనలు తీసుకొచ్చింది. ట్యాబ్‌లలో మార్కులు నమోదుచేయడం వల్ల కౌంటింగ్‌లో తప్పులు తగ్గుతాయి. ఒకవేళ మూల్యాంకనంలో నిర్లక్ష్యం, లోపాలను గుర్తిస్తే నివేదికను కమిషనర్, డైరెక్టర్‌కు సమర్పిస్తారు. ముందుగా సిబ్బంది వివరణ కోరుతూ నోటీసులు ఇస్తారు. వివరణ ఇచ్చిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటారు.

## ఉన్నత విద్యా మండలి నిర్వీర్యం తగదు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఉన్నత విద్యా మండలి నిర్వీర్యం చేయాలనుకోవడం దుర్మార్గం సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. "దేశంలో మొట్టమొదటిసారిగా 1988లో నాటి ముఖ్యమంత్రి ఉన్నత విద్యా మండలి నందమూరి తారక రామారావు ఏర్పాటు చేశారు. ఉన్నత విద్యలో సలహాలు పర్యవేక్షణ ప్రమాణాలు పెంచాలన్నది ఉన్నత విద్యామండలి లక్ష్యం. ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం కుమ్మక్కై కళాశాల విద్యను కమిషనరేట్‌కు బదలాయించడం సరైనది కాదు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల అనుమతులు, లక్షలాది రూపాయల ఫీజుల దోపిడీ కోసమే విద్యా మండలి నిర్వీర్యం. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల చిత్తశుద్ది ఉంటే ఉన్నత విద్యా మండలిని స్వయం ప్రతిగత్తి గల సంస్థగా పాత పద్దతిలో కొనసాగించాలి" అని ఈశ్వరయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉగాది వేడుకల ఆహ్వాన పత్రికలో అన్ని తప్పులే

### చివరికి సరిదిద్దుకున్న రాష్ట్ర సంస్కృతి, సృజనాత్మక సమితి

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి, సృజనాత్మక సమితి తెలుగు వారి ఉగాది వేడుకల ఆహ్వాన పత్రికలో అక్షరదోషాలు చోటు చేసుకోవడం వివాదస్పదంగా మారింది.ఏపీ ప్రభుత్వం పరిధిలోని రాష్ట్ర సంస్కృతి, సృజనాత్మక సమితి ఉగాది వేడుకలను విజయవాడలో నిర్వహిస్తుంది. మొదట ఈ వేడుకలను అంబేద్కర్ స్వరాజ్ మైదానంలోని విజ్ఞాన కేంద్రంలో నిర్వహించాలనుకున్నారు. ఆ దిశలో ప్రకటన వెలువడింది. చివరి దశలో తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలోకి ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలుగు నూతన సంవత్సరాది ఉగాది వేడుకల ఆహ్వాన పత్రికను రాష్ట్ర సంస్కృతి, సృజనాత్మక సమితి సంస్థ అక్షర దోషాలతో నింపేసింది. ఆహ్వానపత్రికలో అనేక అక్షర దోషాలున్నాయి. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధుల పేర్లు, వారు నిర్వహిస్తున్న శాఖల పేర్లు తప్పుగా రాశారు.

ఆహ్వానపత్రిక రూపొందించిన వారికి ప్రస్తుతం పదవుల్లో ఉన్న వారెవరు? మాజీలు ఎవరన్న కనీస పరిజ్ఞానం కూడా కొరవడింది. పరాభవ నామ సంవత్సర అని రాయాల్సిన చోట సంవత్సరు అని ముద్రించారు. పి.అశోక్‌బాబు, కె.ఎస్.లక్ష్మణరావు పదవీకాలం ముగిసి చాన్నాళ్లయినా ఆహ్వానపత్రికలో వారిని ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా పేర్కొన్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఇంటి పేరు మండిపల్లి అయితే ఆహ్వానపత్రికలో మందపల్లి అని రాశారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్ పేరును జకియా ఖానవ్ అని, ఉపసభాపతి, రఘురామకృష్ణరాజు పేరును రఘురామ కృష్ణంరాజు అని తప్పుగా రాశారు.

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి నిర్వహిస్తున్న శాఖల్లో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ ఒకటి కాగా దాని పేరును ఆహ్వానపత్రికలో సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖగా పేర్కొన్నారు. కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కాగా స్వచ్ఛాంధ్ర కమీషన్ చైర్మన్ అని ముద్రించారు. ఆహ్వానపత్రికను తప్పుల తడకగా రూపొందించడంపై విమర్శలు రావడంతో వాటిని సరిచేసి కొత్త ఆహ్వానపత్రికలను ముద్రించేందుకు సృజనాత్మకత, సంస్కృతి శాఖ చర్యలు చేపట్టింది. చివరికి అధికారులు తప్పులు సరిచేసారు.



## విజయవాడలో వైసిపి ఇఫ్తార్ విందు

### మాజీ సిఎం వైయస్ జగన్ హాజరు

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ముస్లిం మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటానని మాజీ సీఎం జగన్ అన్నారు.ముస్లిం సోదరులందరికి రంజాన్ పర్వదినం సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని విజయవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో వైయస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. రంజాన్ మాసం సేవా భావం, సామరస్యం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సామరస్యంతో జీవించాలని ఆకాంక్షించారు. విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ వేదికగా జరిగిన ఈ ఇఫ్తార్ విందులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### ద్రోణి ప్రభావంతో ఎపిలో ఒక్కసారిగా మారిన వాతావరణం

# గాలి వాన బీభత్సం

- తుళ్లూరులో పిడుగుపాటుకు ఒకరి మృతి
- గాలివానకు నేలకొరిగిన మొక్కజొన్న, పెసర
- నేలరాలిన మామిడి పండ్లు, అరటి గెలలు
- రైతన్నలు ఆందోళన... ప్రభుత్వం ఆదుకోవాలని వినతి



విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ద్రోణి ప్రభావంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మండుతున్న ఎండల నుంచి ప్రజలంతా కాస్త ఉపశమనం పొందారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు దంచికొడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, వడగళ్లతో కూడిన వర్షం పడుతోంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ మండలం మాగల్లు గ్రామం వద్ద గాలివానకు మొక్కజొన్న, పెసర పంట నేలమట్టమైంది. మొక్కజొన్న చేతి కందే దశలో నేలకొరిగి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు జిల్లాలోని తుళ్లూరులో పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానిక మేరీమాత స్కూల్ మైదానంలో పిడుగుపడింది. అదే సమయంలో అక్కడే ఉన్న శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందారు. మృతుడు బీఎస్ఆర్ కంపెనీలో సర్వేయర్ విభాగ మేనేజర్‌గా పని చేస్తున్నారు. అదే విధంగా నంద్యాల జిల్లాలోని పగిద్యాల మండలం ప్రాతకోట గ్రామంలో వర్షానికి గోడ కూలి ఏడాది బాలుడు మృతి చెందాడు. కాగా మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే జయసూర్య పరామర్శించారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో మొవ్వ, తోట్లవల్లూరు, పెదపారుపూడి, పామర్రు మండలాల్లో మినప తీతలు నూర్పిడి దశలో ఉన్నాయి. కాగా ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో తెలియక రైతుల ఆందోళన చెందుతున్నారు. పమిడిముక్కల మండలంలో అనూహ్యంగా ఒక్కసారిగా మారిన వాతావరణం చల్లటి గాలులతో మేఘాలు ఏర్పడి చిరుజల్లులతో మొదలయ్యాయి. పంటలు చేతికందే సమయంలో వడగళ్ల వాన పడటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట పట్టణంలో భారీ వర్షం కురిసింది. ఇప్పటి వరకు ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఒక్కసారిగా వర్షం పడటంతో కొంత ఊరట లభించింది. ఉదయం నుంచి మేఘామృతమై ఉన్నప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం పడటంతో పట్టణంలోని పలు బజార్లు నీటితో నిండిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉండగా ఈ అకాల వర్షాల తమ మిర్చి పంట దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10.57 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన పరీక్షకు 3,86,886 మంది హాజరయ్యారని వెల్లడించారు. మైనర్ సబ్జెక్టులు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. మూల్యాంకనం పారదర్శకంగా, తప్పులు లేకుండా చేసేందుకు సూచనలు, పెనాల్టీలు జారీ చేశామన్నారు.

# 74 మంది ఎమ్మెల్యేలకు షాక్

## - టిక్కెట్లు నిరాకరించిన తృణమూల్ కాంగ్రెస్
## - సువేందుతో మమత ఢీ!

**కోల్‌కతా, మార్చి 18:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత మమతా బెనర్జీ 74 మంది ఎమ్మెల్యేలకు షాకిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో వారికి టికెట్లు నిరాకరించారు. 291 మందితో ప్రకటించిన జంబో జాబితాలో వారికిచోటు లభించలేదు. భవానీపుర్‌లో అసెంబ్లీ ప్రతిపక్షనేత సువేందు అధికారితో మమతా బెనర్జీ తలపడనున్నారు. కాళీఘాట్‌లోని తన నివాసంలో ఆమె అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు.



ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కోవడానికి, పాత కొత్తల కలయికకు, సంస్థాపరమైన సమతుల్యతకు, బిజెపి దూకుడుకు అడ్డుకట్ట వేయడానికి మమత ప్రాధాన్యమిచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మొత్తం 294 స్థానాల్లో 291 చోట్ల తాము పోటీచేస్తున్నామని, మిగిలిన 3 సీట్లను డార్జిలింగ్ హిల్స్ లోని భారతీయ గూర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చాకు కేటాయించామని తెలిపారు. పార్టీ కున్న 224 మంది ఎమ్మెల్యేల్లో 135 మందికి మళ్లీ టికెట్లు దక్కాయి. 15 మంది సీట్లు మారాయి. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనను ఓడించిన సువేందు అధి కారిపైనే మమత మళ్లీ పోటీకి దిగారు. అయితే ఈసారి వారిద్దరూ భవానీపుర్‌లో తల పడనున్నారు. నందిగ్రామ్‌లో పవిత్రకర్‌కు టికెట్టు ఇచ్చారు. అక్కడ సువేందు అధికారే పోటీ చేస్తున్నారు. టికెట్లు దక్కిన వారిలో యువ నేతలు, వృత్తి నిపుణులు, ప్రము ఖులు ఉన్నారు. ఈసారి సెలబ్రిటీలకంటే బలమైన అభ్యర్థులకే పార్టీ ప్రాధాన్య మిచ్చింది. రాజ్‌గంజ్ నుంచి ఒలింపియన్, ఆసియా క్రీడల బంగారు పతక విజేత స్వప్న బర్మన్, తుఫాన్‌గంజ్ నుంచి మాజీ క్రికెటర్ శివ్‌శంకర్ పాల్ బరిలో నిలిచారు. 291 మంది అభ్యర్థుల్లో 239 మంది పురుషులు, 52 మంది మహిళలు ఉన్నారు. 149 మంది జనరల్, ఒబిసి వర్గాలకు చెందినవారు. 78 మంది ఎస్సీలు, 17 మంది ఎస్టీలున్నారు. 11 అన్‌రిజర్వుడ్ సీట్లలో ఎస్సీలను మమత బరిలో దించారు.



# కీలక రంగాలకు రూ.54,926కోట్లు

- 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులకు రూ.33,660 కోట్లు
- పత్తి రైతులకు కనీస మద్దతు ధర కోసం రూ.11,712 కోట్లు
- కేబినెట్ వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**మార్చి 18:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన మంత్రివర్గం సమావేశంలో పలు కీలక రంగాలకు రూ. 54,926 కోట్ల కేటాయింపులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదించిన ప్రతిపాదనల వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. దేశవ్యాప్తంగా 100 ప్లగ్‌అండ్‌ప్లే పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు రూ.33,660 కోట్ల కేటాయింపులతో భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకానికి మంత్రివర్గం ఆమోదించిందని తెలిపారు. ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, దేశ ఉత్పాదక సామర్థ్యాన్ని వెలికితీయడం లక్ష్యమని వివరించారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (ఎన్ఐసిడిపి) కింద అభివృద్ధి చేసిన పారిశ్రామిక స్మార్ట్ సిటీల విజయం ఆధారంగా రాష్ట్రాలు, ప్రైవేటు సంస్థల భాగస్వామనయంతో 'భవ్య' పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. భవ్య పథకం భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు దోహదపడుతుందని, తయారీ, లాజిస్టిక్స్, సేవల రంగాలలో గణనీయమైన ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పిస్తుందని, అలాగే భారీ పెట్టుబడులను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది, పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేస్తుందన్నారు. కేంద్ర కేబినెట్ పత్తి రైతులకు గణనీయమైన నిధులను ఆమోదించింది. పడిపోతున్న మార్కెట్ ధరల నుండి పత్తి సాగుదారులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకుంటూ, 2023-24 సీజన్‌కు గాను పత్తికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కింద రూ.11,712 కోట్లను బుధవారం నాడు మంత్రివర్గం ఆమోదించింది. దీనివల్ల సుమారు 7.25 లక్షల మంది రైతులు లబ్ధి పొందనున్నారు. లక్షలాది మంది రైతులకు, అనుబంధ కార్మికులకు మద్దతు ఇస్తుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో కీలకమైన జాతీయ రహదారి (ఎన్‌హెచ్-927)లో బారాబంకి నుంచి బహ్రెయిచ్ వరకు దాదాపు 101.515 కి.మీ. మేర రూ.6,969 కోట్లతో రోడ్డు విస్తరణ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ జాతీయ రహదారి పనులను హైబ్రిడ్ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దేశవ్యాప్తంగా చిన్న జల విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి రూ.2,585 కోట్లు ప్రోత్సాహకం కింద అందించడానికి చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేయబోయే విద్యుత్ ప్రాజెక్టుల (1-25 మెగావాట్ల సామర్థ్యం)కు ప్రాజెక్టు వ్యయంలో 20 నుంచి 30శాతం కేంద్ర ఆర్థిక సహాయం అందించనుంది.




# ముంచుకొస్తున్న ఎరువుల సంక్షోభం

ఎరువుల కర్మాగారాలలో ఎల్ఎన్‌జి కొరత నివారణకు కేంద్రం చర్యలు

గ్యాస్ కొనుగోలుకు రూ.600 కోట్లు కేటాయింపు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

**న్యూఢిల్లీ, మార్చి 18:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్ఎన్‌జి కొరత ఏర్పడింది. పరోక్షంగా ఎరువుల ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతోంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు మరింత ముదిరితే, పరిస్థితి చేయిదాటిపోతుందని కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒక వైపు వంటగ్యాస్ కొరత తీర్చడంతోపాటు, ఎరువుల ఉత్పత్తి కర్మాగారాలకు గ్యాస్ కొరత ఎదుర్కోకుండా, ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగేలా చర్యలకు కేంద్రం శ్రీకారం చుట్టింది. అవసరమైతే తక్షణమే గ్యాస్‌ను కొనుగోలు చేసేందుకు వీలుగా, ప్రభుత్వం ఎల్ఎన్‌జి కోసం సుమారు రూ.600 కోట్ల నిధులు కేటాయించింది. ఎరువుల ఉత్పత్తికి గ్యాస్ చాలా కీలకం. గ్యాస్ సరఫరాలో కొరత ఏర్పడితే, అది వ్యవసాయంపై, రైతులపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆకస్మిక కొరతలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ఈ నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కీలకమైన సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధి చుట్టూ అనిశ్చితిని పెంచాయి. ప్రపంచ ఇంధన సరఫరాకు ఈ మార్గం చాలా కీలకమైనది. అక్కడ ఏ చిన్న అంతరాయం కలిగినా గ్యాస్ సరఫరాపై గణనీయమైన ప్రభావం పడవచ్చు. ఈ ఉద్రిక్తత ఎక్కువ కాలం కొనసాగితే, గ్యాస్ లభ్యత 70శాతం నుండి 50-60శాతానికి పడిపోవచ్చు. తత్ఫలితంగా, ధరలు విపరీతంగా పెరిగి, భారతదేశం వంటి దిగుమతులపై ఆధారపడిన దేశాలపై ప్రత్యక్ష ప్రభావం పడవచ్చు. ఇంధన రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆసియాలో ఎల్ఎన్‌జి ధరలు 40శాతం వరకు పెరగవచ్చు. దీనివల్ల గ్యాస్ కొనుగోలు మరింత భారంగా మారడంతో పాటు, ఉత్పత్తి వ్యయాలు కూడా పెరుగుతాయి. అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం నిధులను సిద్ధం చేస్తోంది. దీంతో సరఫరాలను స్థిరీకరించడానికి స్పాట్ మార్కెట్ నుండి తక్షణమే గ్యాస్ కొనుగోలు చేయడానికి వీలవుతుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం, భారతదేశంలోని యూరియా ప్లాంట్లు తమ గ్యాస్ అవసరాలలో అధిక భాగాన్ని దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా తీర్చుకుంటుంది. ఒక చిన్న భాగాన్ని స్పాట్ మార్కెట్ నుండి కొనుగోలు చేస్తున్నాయి. సరఫరా కొరత ఏర్పడితే, ఉత్పత్తి ప్రభావితం కావచ్చు. ప్లాంట్ల మూసివేతను నివారించడానికి, నిరంతరాయ ఉత్పత్తిని నిర్ధారించడానికి ప్రభు త్వం ఇప్పుడు స్పాట్ మార్కెట్ నుండి మరింత గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. దీని వల్ల రైతులకు ఎరువులు సకాలంలో అందించడానికి వీలు కలుగు తుంది. ఖరీఫ్ సీజన్‌లో ఎరువులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ఈ సమయంలో, దేశానికి ప్రతి సంవత్సరం లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుంది. గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, ఉత్పత్తి తగ్గి, దిగుమతులపై ఆధారపడటం పెరగ వచ్చు. ప్రభుత్వం ఈ పరిస్థితిని నివా రించాలనుకుంటోంది.

## వలసదారుల కోసం ట్రంప్ సర్కార్ బంపర్ ఆఫర్!

# గౌరవంగా వెళ్లిపోండి.. లేదంటే అరెస్టుచేసి మేమే పంపిస్తాం..

**వాషింగ్టన్, మార్చి 18:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) ఎగ్జిట్ బోనస్‌గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు సీబీపీ హోమ్ అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కొత్త విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా భారీ ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. ఒక వలసదారుడిని బలవంతంగా అరెస్ట్ చేసి, దేశం నుంచి పంపడానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకానికి కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని తెలిపింది. ఇది అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేస్తుందని వివరించింది. అయితే, ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. గౌరవంగా వెళ్లిపోండి, లేదంటే మేమే పట్టుకుని అరెస్ట్ చేస్తాం. అప్పుడు మళ్లీ అమెరికాలో అడుగుపెట్టలేరు అని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ స్పష్టం చేశారు. గతంలో 1,000 డాలర్లుగా ఉన్న ఈ బోనస్‌ను, ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 2,600 డాలర్లకు పెంచింది. ఇప్పటివరకు ఈ విధానంలో సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# ఎల్‌పిజి ఎటిఎం వచ్చేసింది!

## - పైలట్ ప్రాజెక్టుగా గురుగ్రామ్‌లో బిపిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు
## - తొలుత నగరాల్లో, ఆ తర్వాత దేశవ్యాప్తంగా అందుబాటులోకి




**న్యూఢిల్లీ, మార్చి 18 :** అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా ఎల్‌పిజి కొరత ఏర్పడింది. కేంద్రం రంగంలోకి దిగి ఇరాన్‌తో చర్చలు జరిపి, హార్మూజ్ జలసంధిలో చిక్కుకున్న ఎల్‌పిజి, చమురు నౌకలను సురక్షితంగా భారత్‌కు తీసుకొస్తోంది. ఇప్పటికే రెండు నౌకలు రాగా, మరో 22 నౌకలు హార్మూజ్ జలసంధి నుంచి బయలుదేరాయని కేంద్రం వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఎల్‌పిజి గ్యాస్ ఎటిఎం సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందులో భాగంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) ఆధ్వర్యంలో గురుగ్రామ్ నివాసితుల కోసం ఎల్‌పిజి గ్యాస్ ఎటిఎంను ప్రారంభించింది. ఇది దేశంలోనే మొట్టమొదటి ఎల్‌పిజి గ్యాస్ ఏటిఎమ్. ఈ ఎటిఎం అందుబాటులోకి రావడంతో గ్యాస్ అయిపోయినప్పుడు గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం తప్పింది. ఇప్పుడు కేవలం 2 నుండి 3 నిమిషాల్లోనే నింపిన సిలిండర్‌ను పొందవచ్చు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా, సోహ్నాలోని సెక్టార్ 22, సెంట్రల్ పార్క్ ఫ్లవర్ వ్యాలీలో ఈ స్మార్ట్ వెండింగ్ మెషీన్‌ను ఏర్పాటు చేసింది. ఈ యంత్రం పూర్తిగా ఆటోమేటెడ్, కాంటాక్ట్‌లెస్ (స్పర్శరహితం). వినియోగదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ చేసి, ఓటిపి ద్వారా ధ్రువీకరించుకోవాలి. ఆ తర్వాత వారు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఏదైనా యుపిఐని ఉపయోగించి డిజిటల్ చెల్లింపు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, నింపిన సిలిండర్ యంత్రం నుండి బయటకు వస్తుంది. ఖాళీ సిలిండర్ లోపల నిల్వ చేయబడుతుంది. ఇది 24 గంటలూ అందుబాటులో ఉండటం. అంటే మీరు ఇకపై గ్యాస్ ఏజెన్సీ డెలివరీ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. మీరు ఎప్పుడైనా వెళ్లి కేవలం కొన్ని నిమిషాల్లో కొత్త సిలిండర్‌ను పొందవచ్చు. ఈ యంత్రం ఒకేసారి 10 సిలిండర్లను నిల్వ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, తొలి దశలో నగరాల్లో, ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఎల్‌పిజి ఎటిఎంలు అందుబాటులోకి రావచ్చు.




## ఎమిరేట్స్‌నుంచి గుజరాత్‌కు చేరిన జగ్‌లాడ్కి చమురునౌక
## 80,886 మెట్రిక్ టన్నుల ముడిచమురు నిల్వలతో రాక

**అహ్మదాబాద్, మార్చి 18:** భారత జెండా కలిగిన జగ్ లాడ్కి అనే ముడి చమురు నౌక బుధవారం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను ఫుజైరా పోర్టులో లోడ్ చేశారు. జగ్ లాడ్కి మొత్తం పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది. ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. మార్చి 14న ఫుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. జగ్ లాడ్కి అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది.

## నాలుగంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం
## తొమ్మిది మందిమృతి, మరో ముగ్గురికి గాయాలు

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఢిల్లీలోని రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు జరిగిన అగ్నిప్రమాదంలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ఫైర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# సిఎం పదవి ఆఫర్ చేసినా మా అధినేత తిరస్కరించారు

## టివికె విజయ్ పార్టీనేత అధవ్ అర్జున

**చెన్నై మార్చి 18:** టీవీకే అధినేత, నటుడు విజయ్‌కు తమిళనాడులో ఒక జాతీయ పార్టీ సీఎం పదవి ఆఫర్ చేసిందని చెప్పిన టీవీకే నేత అధవ్ అర్జున ఈ ఆఫర్‌ను విజయ్ తిరస్కరించినట్లు చెప్పిన అర్జున అది ఏ పార్టీయో వెల్లడించలేదు. ఆయన వ్యాఖ్యల్ని బట్టి, అది జాతీయ పార్టీ అని స్పష్టమవుతోంది.



తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీ ప్రభావాన్ని కాదనలేం. ఆ పార్టీ అధినేత, నటుడు విజయ్‌కు ఉన్న ఫాలోయింగ్ తప్పకుండా ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఆయన పార్టీ అధికారంలోకి వస్తుందా రాదా అంటే ఇప్పుడే చెప్పలేం. కానీ, ఓటర్లను ప్రభావితం చేయగలదు. అందుకే విజయ్‌ను తమ వైపు తిప్పుకొనేందుకు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయన్నది ఒక ప్రచారం. ఇటీవల పలు సందర్భా కాంగ్రెస్ నేతలు విజయ్ పట్ల సానుకూలంగా మాట్లాడారు. ఇదే సమయంలో బీజేపీ నేతలు కూడా విజయ్‌ను తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నించారని ప్రచారం మొదలైంది. మొదట ఆయనకు డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది. ఇదే అంశంపై టీవీకే నేత ఆదవ్ అర్జున మాట్లాడారు. ఒక జాతీయ పార్టీ విజయ్‌కు సీఎం పదవి ఆఫర్ చేసిందని వెల్లడించారు. అంతేకాదు.. మొదట 50 సీట్ల నుంచి మొదలై 90 సీట్లు, ఆపై సగం సీట్ల వరకు ఇచ్చేందుక సిద్ధమైనట్లు తెలిపారు. అయితే, సీఎం పదవి కోసం విజయ్ ఢిల్లీ ముందు తలవంచబోరని చెప్పారు. ఈ ఆఫర్‌ను విజయ్ తిరస్కరించారని అర్జున అన్నారు. అది ఏ పార్టీయో చెప్పకపోయినప్పటికీ బిజెపి అని కొందరు టీవీకే నేతలు అంటున్నారు. విజయ్ కూడా ఈ ఎన్నికల వరకు తమ పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేశారు. వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. విజయ్ పార్టీతో తమ పార్టీ చర్చలు జరపడం లేదని ఏఐఏడీఎంకే ఇటీవల స్పష్టం చేసింది. బీజేపీ మాత్రం అధికార డీఎంకేను ఓడించాలంటే పొత్తు అవసరం అని భావిస్తోంది.

## ఉత్తరకొరియా ఎన్నికల్లో మళ్లీ కిమ్‌దే రాజ్యం..
## 99.93% ఓట్లతో అనూహ్య విజయం

**ప్యాంగ్యాంగ్, మార్చి 18:** ఉత్తర కొరియాలో ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు ప్రపంచదేశాలను నివ్వెరపోయేలాచేసాయి. దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ నేతృత్వంలోని వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ఏకంగా 99.93 ఓట్లతో మెగా విజయం నమోదు చేసింది. ఈ విజయంతో కిమ్ వరుసగా మూడో సారి అధికార పగ్గాలు చేపట్టారు. ఉత్తర కొరియాలో ఎన్నికల ప్రక్రియ ఎంత సులువో, ఎంత పారదర్శకమో ఈ ఫలితాలే చెబుతున్నాయి. బ్యాలెట్ పేపర్‌పై కేవలం అధికార పార్టీ అభ్యర్థి పేరు మాత్రమే ఉంటుంది. ఓటర్లు వచ్చి, ఆ పేరుకు మద్దతుగా ఓటు వేసి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడమే. ఒకవేళ ఎవరికైనా అభ్యర్థి నచ్చకపోతే, పేరును కొట్టివేసే విశాల హృదయం కూడా ఎన్నికల సంఘం కల్పించింది. అయితే, అలా చేసిన వారిని దేశద్రోహులుగా పరిగణిస్తారు. వారి భవిష్యత్తు ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ నేపథ్యంలో, ప్రజలు నాయకుడిపై ఉన్న విశ్వాసంతో పోలింగ్‌లో పాల్గొన్నారు.

## మంటల్లో పశ్చిమాసియా

# మొజ్తాబా ఎక్కడున్నా అంతం చేస్తాం: ఇజ్రాయెల్

**జెరూసలెం, మార్చి 18:** ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ఎక్కడ ఉన్నా వెంబడించి అంతం చేస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. తమ దేశానికి ముప్పుగా ఉన్న



వారు ఎప్పుడూ తమ టార్గెట్‌లోనే ఉంటారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. అయితే ప్రస్తుతం ఖమేనీ ఎక్కడున్నారనే దానిపై తమ వద్ద సమాచారం లేదని మీడియాకు ఐడిఎఫ్ ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ సమాధానం ఇచ్చారు. ఆయన ఎక్కడున్నారన్న దానిపై మా వద్ద ప్రస్తుతం సమాచారం లేదు. కానీ మా దేశానికి ముప్పుగా పరిణమించిన వారిని వెంబడించడం మాత్రం ఆపం. మాకు వ్యతిరేకంగా వ్యవహరించేవారు మా నుంచి తప్పించుకోలేరు. వారిని తరిమి, తరిమి అంతం చేస్తాం. ఎప్పుడు ఎక్కడ అనేది ఇప్పుడే ఖచ్చితంగా చెప్పలేం. మా టార్గెట్ మిస్ కాదు అని డెఫ్రిన్ అన్నారు. మరోవైపు, దాడుల్లో గాయపడిన ఖమేనీని చికిత్స కోసం రష్యాకు తరలిండాన్ని ఇరాన్ ఖండించింది. ఇదొక కొత్త తరహా మానసిక యుద్ధం. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన, షెల్టర్లలో దాక్కోవాల్సిన అవసరం లేదు. వారు ప్రజల మధ్యే ఉంటారు అని రష్యాలో ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇరాన్ అత్యున్నత సైనికాధికారి అలీ లారిజానీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ అనుబంధ బసీజ్ మిలీషియా అధిపతి జనరల్ గులాం రెజా సొల్మనీ ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు. తమ దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న లారిజానీ మృతిని ఇరాన్ కూడా ధృవీకరించింది. ఈ దాడి జరిగినప్పుడు ఆయన కుమార్తె ఇంటివద్ద ఉన్నారు. ఈ ఘటనలో ఆయనతో పాటుకుమారుడు, సహాయకులు ప్రాణాలు కోల్పోయారని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది.

# హార్ముజ్ సమీపంలో ఇరాన్ భూగర్భ క్షిపణి కేంద్రాలు ధ్వంసం

## బంకర్‌బస్టర్ బాంబులతో అమెరికా భీభత్సం



**వాషింగ్టన్, మార్చి 18:** మధ్య ప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా అలము కున్నాయి. ఇరాన్ లక్ష్యంగా అమెరికా బలగాలు బుధవారం భారీ వైమానిక దాడులకు దిగాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హార్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న భూగర్భ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో సుమారు 2,268 కిలోల బరువుండే అత్యంత శక్తిమంతమైన బంకర్ బస్టర్ బాంబులను ఉపయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ సెంట్‌కామ్ ధ్రువీకరించింది. ఈ బాంబులు భూగర్భంలోని కాంక్రీట్ కట్టడాలను ఛేదించుకుని వెళ్లి, అక్కడ దాచి ఉంచిన నౌకా విధ్వంసక క్షిపణులను పూర్తిగా నాశనం చేశాయని తెలిపింది. అంతర్జాతీయ నౌకాయానానికి ఈ క్షిపణుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ విషయంలో మిత్రదేశాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. మాకు ఎవరి సహాయం అవసరం లేదు, ఒంటరిగానే ఇరాన్‌ను ఎదుర్కోగలం“ అని ఆయన స్పష్టం చేశారు. ఫ్రాన్స్ వంటి దేశాలు ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనడానికి నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ దాడుల నేపథ్యంలో ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం వాటా ఉన్న జలసంధి మార్చి మొదటి వారం నుంచే దాదాపు మూతపడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు భగ్గుమన్నాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని రామత్ గన్ నగరంపై క్షిపణి దాడులు చేయగా, ఇద్దరు పౌరులు మరణించారు. మరోవైపు, ఇరాన్ నుంచి వస్తున్న డ్రోన్లు, క్షిపణులను యూఏఈ, కువైట్, బహ్రెయిన్ తమ రక్షణ వ్యవస్థలతో సమర్థవంతంగా కూల్చివేస్తున్నాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను వేగవంతం చేయవచ్చన్న ఆందోళనల నడుమ అమెరికా తన దాడులను అణు ప్లాంట్ల సమీపంలోని క్షిపణి కేంద్రాలపైకి మళ్లించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

## ఇదిగో మళ్లీ చెపుతున్నా..
# నేను బతికే ఉన్నా..

## ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారితో ప్రధాని నెతన్యాహు

**టెల్ అవీవ్, మార్చి 18:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తన మరణంపై కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి మరో వీడియోతో ఘాటు జవాబిచ్చారు. తాను బతికే ఉన్నానని, ఆరోగ్యంగా ఉన్నానని స్పష్టం చేస్తూ



ఒక వీడియోను విడుదల చేశారు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి మైక్ హాకబీతో కలిసి ఆయన ఈ వీడియోలో కనిపించారు. ఈ పరిణామంతో నెతన్యాహు ఆరోగ్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న తీవ్ర ప్రచారానికి తెరపడినట్లయింది. ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో నెతన్యాహు వరుసగా ఏడు కేబినెట్ సమావేశాలకు హాజరుకాలేదని, ఆయన తీవ్రంగా గాయపడ్డారని లేదా మరణించారని ఆన్‌లైన్‌లో విస్తృతంగా వదంతులు వ్యాపించాయి. గతంలో ఆయన కార్యాలయం విడుదల చేసిన వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సృష్టించిన డీప్‌ఫేక్ అని, ఒక వీడియోలో ఆయనకు ఆరు వేళ్లు ఉన్నాయని కూడా ప్రచారం చేశారు. ఈ పుకారు ఈ వీడియో సంభాషణలో, హాకబీ తన పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, “మీరు క్షేమంగా ఉన్నారో లేదో కనుక్కోవాలని డొనాల్డ్ ట్రంప్ నన్ను పంపారు“ అని అన్నారు. దీనికి నెతన్యాహు వెంటనే స్పందిస్తూ, అవును మైక్, నేను బతికే ఉన్నానని బదులిచ్చి, ఆయనతో కరచాలనం చేశారు. ఇది మార్ఫింగ్ చేసిన వీడియో లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సృష్టించినది కాదని చెప్పే ప్రయత్నంలో, తన చేతికి ఐదు వేళ్లు ఉన్నాయని చూపిస్తూ చమత్కరించారు. నెతన్యాహు తన చేతిలో పంచ్ కార్డ్ చూపిస్తూ ఇరాన్‌పై తమ వైఖరిని స్పష్టం చేశారు. “ఇది ఒక పంచ్ కార్డ్. ఈ రోజు ఈ కార్డుపై ఉన్న ఇద్దరి పేర్లను చెరిపేశాను. ఈ బ్యాచ్‌లో ఇంకా ఎంతమంది ఉన్నారో చూడండి. మేం వాళ్లను తుడిచిపెట్టేస్తున్నామని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. దీనికి హాకబీ హాస్యంగా, మంచి విషయం ఏంటంటే ఈ పంచ్ కార్డులో నా పేరు లేదు నెతన్యాహు నవ్వుతూ, మీరు మంచి వాళ్ల జాబితాలో ఉన్నారని బదులిచ్చారు. అణు ఆయుధాలను అభివృద్ధి చేసి, ఇజ్రాయెల్‌ను నాశనం చేశాక అమెరికాలోని ప్రతి నగరంపై దాడి చేయాలనుకుంటున్న ఉన్మాదులను ఏరివేయడంలో అమెరికా దళాలు చేస్తున్నది అద్భుతం. వారితో కలిసి నిలబడటం మాకు గర్వకారణమని నెతన్యాహు అన్నారు. హాకబీ కూడా తన ఎక్స్ ఖాతాలో, ఈ రోజు నేను ఇజ్రాయెల్ ప్రధానితో సమావేశమయ్యాను.

19-3Pg6exHMNWJQE.qxd:19-3Pg6exHMNWJQE.qxd 1/1/02 5:54 AM Page 1





## వైభవంగా నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య పండగ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి రవీంద్ర

అనకాపల్లి, మార్చి 18 ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య పండగ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. చిన్న, మధ్యతర పరిశ్రమల మంత్రిత్వ శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సమాజం మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే కమిటీ బోర్డ్ చైర్మన్ సిఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయ ట్రస్టీ బోర్డు చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల శ్రీధర్ పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగజగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో వేసవి భద్రతా తనిఖీలు

విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త: వేసవి కాలం ప్రారంభం కావటంతో ఎన్టిఆర్ జిల్లావ్యాప్తంగా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణాచర్యల్లో బాగంగా ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రత్యేక పారిశ్రామిక బృందాలు కొండపల్లి ఐడిఏలోని నిఫ్టీల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు చేసి, మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈసందర్బంగా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ జిల్లాకలెక్టర్ లక్ష్మీశా ఆదేశాల మేరకు పరిశ్రమల్లో తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈతనిఖీల నిమిత్తం అగ్నిమాపక, కాలుష్య, ఫ్యాక్టరీలు, పోలీస్, విద్యుత్, కార్మికశాఖ, బాయిలర్, రెవెన్యూ, ఏపిఐఐసి, ఔషద నియంత్రణ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫార్మా, కెమికల్, సిమెంటు, బాణాసంచా గోదాములు, ఎల్పీజి బాట్లింగ్ యూనిట్లు, మధ్య, భారీ పరిశ్రమల్లో ఈతనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల సరిగా ఉన్నాయో లేదో చెక్‌లిస్టు ప్రకారం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక పరికరాల పనితీరు, ప్రమాదకర రసాయనాల నిల్వ విధానం, విద్యుత్ వ్యవస్థల స్థితిగతులు, భద్రతా పరికరాల ధృవపత్రాలు, కార్మికుల భద్రతపై తనిఖీలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు కొండపల్లిలోని ఇన్‌కెమ్ ల్యాబ్స్, రాణి లైఫ్‌సైన్సెస్, నిఫ్టీల్యాబ్స్, ఆర్చ్‌ల్యాబ్స్ సంస్థల్లో తనిఖీలు చేసినట్లు పరిశ్రమల అధికారి తెలిపారు.

# క్యూఆర్ కోడ్‌తో భక్తుల లగేజీలకు స్టిక్కర్

### - పారదర్శకత, నిజాయితీ సేవలతో భద్రతకు భరోసా



తిరుమల, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: దేశం నలుమూలల నుండి ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వివిధ రకాలుగా తిరుమలకు వస్తున్న భక్తుల లగేజీలను స్వీకరించి వాటికి క్యూఆర్ కోడ్‌తో స్టిక్కరింగ్ వేయడంతో భద్రతకు భరోసాకల్పిస్తున్నారు. ఈ విధానం వల్ల యాత్రికులు తమ వద్ద ఉన్న లగేజీ సంచులు, సెల్‌ఫోన్లను డిపాజిట్ కౌంటర్లలో భద్రపరచి, టోకెన్ ఆధారంగా తిరిగి పొందే సదుపాయం టిటిడి కల్పించింది. నూతన విధానంలో పారదర్శక సేవల ద్వారా భక్తులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం కలిగింది. తిరుమల, తిరుపతిలో మొత్తం 80 కౌంటర్లు 394మంది సిబ్బంది నిరంతర సేవలందిస్తున్నారు. వేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టిటిడి విస్తృత స్థాయిలో లగేజీ డిపాజిట్, తిరిగి ఇచ్చు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. తిరుపతి అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన వచ్చే భక్తులకు, తిరుమలలో వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, కల్యాణకట్ట ప్రాంతాల్లో తమతో తీసుకువచ్చే లగేజీ, బ్యాగులు, సెల్‌ఫోన్లను భద్రంగా డిపాజిట్ చేసుకుంటున్నారు. మూడు షిఫ్టుల్లో నిరంతరంగా సేవలందిస్తున్నారు. అలిపిరి కాలినడక మార్గంలో 7 కౌంటర్లు లగేజీ డిపాజిట్ పనిచేస్తున్నాయి. ఇక్కడ 46 మంది సిబ్బందితో 10,194 లగేజీ డిపాజిట్ల సామర్థం ఉంది. శ్రీవారి మెట్టు లగేజీ కేంద్రంలో రెండు కౌంటర్లు, 10 మంది సిబ్బందితో 3,,025 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం ఉంది. ఇక్కడ లగేజీ డిపాజిట్ చేసిన భక్తులు తిరుమలకు చేరుకున్న తరువాత డెలివరీ కేంద్రాల్లో సులభంగా తిరిగి పొందే సౌకర్యం కలిగింది.

తిరుమలలో వివిధ ప్రాంతాల్లో భక్తుల కోసం లగేజీ, సెల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం అందుబాటులో ఉంది. ఉచిత హాళ్ళ వద్ద 10 కౌంటర్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో రెండు కౌంటర్లు, నారాయణగిరి షెడ్‌లలో 8 కౌంటర్లు, డిడి హాల్‌లో మూడు కౌంటర్లు, ఎస్ఇడి హాల్‌లో 5 కౌంటర్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్ స్కానింగ్ (కంపార్ట్‌మెంట్03) రెండు కౌంటర్లు, కల్యాణకట్ట సమీపంలో ప్రత్యేక డిపాజిట్/డెలివరీ కేంద్రాలు టిటిడి ఏర్పాటు చేసింది.

యాత్రికుల వసతి సముదాయాలు పిఏసి 1, 2, 3 - మూడు కౌంటర్లు, సుపథం వద్ద ఒక కౌంటర్, సీనియర్ సిటిజన్ / దివ్యాంగులుఒక కౌంటర్, తిరుమలలో లగేజీ డెలివరీ కేంద్రాలు డిపాజిట్ చేసిన లగేజీని తిరిగి పొందేందుకు సులభంగా ఉన్నాయి. అలిపిరి నడకమార్గం భక్తులకు జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద ఐదు కౌంటర్లు, శ్రీవారి మెట్టు నడకమార్గం భక్తులకు టిబిసి వద్ద రెండు కౌంటర్లు, పలు చోట్ల సులభంగా నిర్వహిస్తున్నారు. లగేజీ డిపాజిట్ కేంద్రాల్లో భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసే సమయంలో సిబ్బంది ముఖ గుర్తింపు సాంకేతిక పరిజ్ఞానంద్వారా క్యూఆర్ కోడ్ సృష్టించి లగేజీ సంచిపై కోడ్ స్కిక్కర్ వేస్తారు. ఆ తర్వాత లగేజీకి సంబంధించిన సమాచారంతో ఒక రశీదును భక్తులకు అందిస్తారు. డిపాజిట్ డెలివరీ సమయంలో డెలివరీ కేంద్రంలో ఆ స్లిప్ సిబ్బందికి చూపితే ఆ నెంబర్ ఆధారంగా లగేజీని సులభంగా గుర్తించి ఒక నిమిషంలోపు లగేజీని భక్తులకు అందిస్తున్నారు. ఈ సేవలను తిరుమల, తిరుపతిలో భక్తులు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. 2026 జనవరి నెలలో అత్యధికంగా 10,44,268 డిపాజిట్లు నమోదయ్యాయి. 2026 జనవరి 25రథసప్తమి రోజున అత్యధికంగా 1,34,749 డిపాజిట్లు నమోదయ్యాయి. వైకుంఠ ఏకాదశి, గరుడసేవ, రథసప్తమి వంటి ఉత్సవాల సమయంలో భారీగా వినియోగం నమోదవుతోంది.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ దొంగలు అరెస్ట్



### భారీగా సొత్తు స్వాధీనం

తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లా పోలీసులు పనితీరును మరోసారి రుజువుచేసుకుని రెండు జిల్లాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలకు పాల్పడిన ఐదుగురు అంతర్ జిల్లాదొంగలను అరెస్ట్ చేశారు. వారినుండి తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో 195 ట్రాన్స్‌ఫార్మర్లచోరీలో సుమారు రూ.4 లక్షల విలువ గల 400 కిలోల రాగి వైర్లతో పాటు నేరానికి ఉపయోగించిన రెండు ఆటో లు, రెండు మోటార్ సైకిళ్ళు, రెండు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు బుధవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. 15 నుండి 20 వేల రూపాయల విలువ చేసే రాగివైర్ల కోసం 2.5 లక్షల విలువైన ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి రైతులకు నష్టం కలిగిస్తున్నారు. ఒక వైపు పంట నష్టం మరో వైపు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల అమర్చడంలో ఆలస్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల సమస్యలను ప్రత్యేక దృష్టితో తీసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, క్రైమ్ అదనపుఎస్పీ శ్రీనివాసులు, నాయుడుపేట డిఎస్పీ చెంచు బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. పక్కా ప్రణాళిక తో పోలీసులు చేపట్టిన ఈ దర్యాప్తులో ఐదుగురు అంతర్ జిల్లా దొంగల హస్తం గుర్తించారు. వివిధ కోణాల్లో చేపట్టిన దర్యాప్తులో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో నాయుడుపేట సబ్‌డివిజన్‌లో 23 కేసులు, పుత్తూరు సబ్‌డివిజన్‌లో 11 కేసులు, శ్రీకాళహస్తి సబ్‌డివిజన్‌లో 8 కేసులు, రేణిగుంట సబ్‌డివిజన్‌లో 2 కేసులు, చంద్రగిరి సబ్‌డివిజన్‌లో ఒక కేసులో (తిరుపతి జిల్లాలో మొత్తం 45 కేసులు), నెల్లూరు జిల్లాలో గూడూరు సబ్ డివిజన్‌లో 10 కేసులు మొత్తం 55 కేసులలో నేరాలు చేసినట్లు నిందితులను గుర్తించారు. నిందితులు బండి వాసు (22), బూదూరు మణి (27), కత్తి పోలయ్య (40), పురేటి చందు (25), ఏకోలు మధు (32).వీరంతా నెల్లూరు జిల్లా గూడూరు మండలం ప్రాంతవాసులు. ఈ చోరీ సొత్తును చల్లా రాఘవ (44) నెల్లూరు జిల్లా మనుబోలు మండలంగా గుర్తించారు. ఈ దర్యాప్తులో వెంకటగిరి సిఐ రమణ, బాలయ్యపల్లి, డక్కిలి ఎస్ఐలు గోపి, శివశంకర్ రావు సిబ్బంది కేసులను ఛేదించినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ, కానిస్టేబుల్ ఖాదర్ మస్తాన్, వి.తిరుపాలు, శ్రీనివాసులు, అజయ్‌బాబు, హోమ్ గార్డులు శ్రీహరి, శీనయ్యలను జిల్లా ఎస్పీ అభినందించారు. రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరచారి, శ్రీనివాసులు, వెంకటగిరి డిఎస్పి చెంచు బాబు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

### - ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్



తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడించారు. తిరుపతిలోని సంస్థ కార్యాలయంలో బుధవారం పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలుగా పారిశ్రామిక విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఎస్పిడిసిఎల్ పరిధిలోని పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. బిల్లింగ్, ట్రూఅప్, ఎఫ్ పిపిసిఎలకు సంబంధించి బుధవారం నలుగురు వినియోగదారులు వినతులను అందజేశారని తెలిపారు. పారిశ్రామిక వినియోగదారుల సమస్యల్ని సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నెలా మొదటి బుధవారం ఉదయం 10:30 గంటల నుండి 11:30 వరకు ఆయా జిల్లాల్లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ, మూడవ బుధవారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు తిరుపతిలోని ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోనూ పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పారిశ్రామిక వినియోగదారులు నేరుగా సంబంధిత జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కు సమస్యను తెలియజేయాలని, అక్కడ ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోనట్లయితే మూడవ బుధవారం తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండిని కలిసి నేరుగా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి, పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె. గురవయ్య, డైరెక్టర్ కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె.ఆదిశేషయ్య, ఎం.ఉమాపతి, ఎం.మురళీ కుమార్, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలంలో ఎర్రచందనం దొంగతనం చేసిన కేసులో ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ళ జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తిరుపతి జిల్లా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. 2017లో ఎరరచందనం దుంగలు తరలిస్తూ టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డారు. తమిళనాడు జిల్లా కృష్ణగిరికి చెందిన షాదిక్‌బాష, గణేశన్‌లను అప్పట్లోనే అరెస్ట్ చేశారు. ఈ కేసులో విచారణ రావడంతో న్యాయమూర్తి ఆధారాలతో సహా స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు, ఆరులక్షల రూపాయలు జరిమానా విధించారు. నిందితులను పోలీసులు జైలుకు తరలించారు.

## బార్ కౌన్సిల్ సభ్యుడిగా చలసాని అజయ్

విజయవాడ, మార్చి 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ ఎన్నికల్లో 23 మంది సభ్యులకు గాను మొదటి సభ్యుడిగా చలసాని అజయ్ కుమార్ ఎన్నికైయ్యారు. తొలిసారిగా మహిళలకు 30 శాతం ప్రాతినిధ్యం కల్పించిన ఈ ఎన్నికల్లో ఐదుగురు మహిళా సభ్యులతోపాటు 23 మంది సభ్యులు ఎన్నికైయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 143 మంది న్యాయవాదులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. రెండు, మూడు స్థానాలలో కె చిదంబరం, ఆలూరు రామిరెడ్డి నిలవగా, నాలుగు, ఐదు, ఆరు స్థానాలలో జి శరత్ కుమార్, వి బ్రహ్మారెడ్డి, వై బాలాజీ నిలిచారు. బివి కృష్ణారెడ్డి, వి శ్రీనివాసరాజు, సుంకర రాజేంద్రప్రసాద్ లు వరుసగా ఏడు, ఎనిమిది, తొమ్మిది స్థానాలలో నిలిచారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎన్నికల ప్రక్రియను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయి పర్యవేక్షణలో బార్ కౌన్సిల్ కార్యదర్శి బి.పద్మలత, తమ సిబ్బంది పర్యవేక్షి ంచారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీలో ఉన్న 143 మంది అభ్యర్థులు సాధించిన ఓట్ల ప్రాధాన్యత క్రమంలో ఎపి బార్ కౌన్సిల్‌కు 23 మందిని ఎన్నుకోవాల్సి ఉంది. ఎన్నికయ్యే వారిలో 18 మంది పురుషులు, ఐదుగురు మహిళలు ఉంటారు. మరో ఇద్దరు మహిళా న్యాయవాదులను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నామినేట్ చేస్తుంది. ఈ 25 మందిలో ఒకర్ని చైర్మన్‌గా, మరొకర్ని వైస్‌చైర్మన్‌గా ఎన్నుకుంటారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలిసారిగా మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించారు.



# నగరిలో కొండచుట్టూ మండపాన్ని పరిరక్షించండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి

పుత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త: జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కూల్చివేతకు గురవుతున్న చిత్తూరు జిల్లా నగరి మునిసిపాలిటీలో 600 సంవత్సరాల చరిత్ర కలిగిన కొండచుట్టు మండపాన్ని తొలగించకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీలో వైసిపికి చెందిన రాజంపేట, తిరుపతి, అరకు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మద్దెల గురుమూర్తి, డాక్టర్ గుమ్మ తనూజారాణిలతో కలిసి ఆమె కేంద్ర మంత్రిని కలిశారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ మరుసటి రోజున చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు ఈ మండపానికి వచ్చి దేవతామూర్తులను కొలువుంచుతారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ప్రజల మనోభావాలకు సంబంధించిన కొండచుట్టు మండపం అంశంలో సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. దీనికి సమాధానంగా కేంద్ర మంత్రి గడ్కరీ మాట్లాడుతూ మండపాన్ని రక్షించడానికి జాతీయ రహదారి ప్రస్తుత మార్గాన్ని మార్చి... ప్రత్యామ్నాయ మార్గంలో రహదారి పనులు చేయడానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చేందుకు అవసరమైన భూమిని సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని దీని కోసం తాను పోరాడతానని తెలిపారు. అలాగే జాతీయ రహదారి నిర్మాణంలో నగరి నియోజకవర్గానికి సంబంధించిన మరికొన్ని సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. నగరి పట్టణంలో పెరుగుతున్న రాకపోకలను దృష్ట్యా ఒక ఫ్లై ఓవర్ అవసరమని, పుత్తూరు మండలంలో జాతీయ రహదారి పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు కోల్పోతున్నాయని మంత్రికి వివరించానని, ఈ సమస్యల పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.

# జిల్లా స్థాయి నుంచి హెచ్ఐవి పై పోరు

- విజయవాడలో సురక్ష సంకల్ప కార్యశాల ఆరంభం
- రాష్ట్రంలో హెచ్ఐవి బాధితులు 3,10,451 మంది
- వయోజన హెచ్ఐవి ప్రాబల్యం 0.58 శాతం




విజయవాడ, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి: భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో), జిల్లా స్థాయిలో హెచ్ఐవి నివారణ చర్యలను బలోపేతం చేసేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన ముమ్మర ప్రయత్నంలో భాగంగా, బుధవారం విజయవాడలో రాష్ట్ర స్థాయి సురక్ష సంకల్ప కార్యశాలను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌కు భారత ప్రభుత్వ ఎన్ఎసిఓ అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, నేషనల్ హెల్త్ మిషన్ కమిషనర్, మిషన్ డైరెక్టర్ జి.వీరపాండియన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె.నీలకంఠ రెడ్డితో పాటు రాష్ట్రవ్యాప్త జిల్లా కలెక్టర్లు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవి నియంత్రణ పురోగతిని సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణను వీరంతా కలిసి రూపొందిస్తున్నారు. మిషన్ ఎయిడ్స్ సురక్షలో భాగంగా ఈ కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇది ఒక కేంద్రీకృత జాతీయ కార్యక్రమంగా తెలిపారు. దీని ద్వారా దేశంలోని ఎక్కువగా హెచ్ఐవి కేసులు నమోదయిన జిల్లాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ఎన్ఎసిఓ ముందుకు వస్తుంద ్న్నారు. ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాలతో వరుసగా చర్చలు జరుపుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం వయోజన హెచ్ఐవి ప్రాబల్యం 0.58 శాతంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 3,10,451 మంది హెచ్ఐవితో జీవిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీకాకుళం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి జిల్లా, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి, వై.ఎస్.ఆర్ కడప వంటి 23 ప్రాధాన్యత జిల్లాల్లో కార్యక్రమ అమలు, పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ జిల్లాల నుంచి కార్యక్రమ బృందాలు వర్క్‌షాప్‌లో పాల్గొని తమ పురోగతిని, సవాళ్లను వివరిస్తాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో హెచ్ఐవి నివారణ ప్రచారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యం

### జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్



శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 18, ప్రభాతవార్త: మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేడ్కర్ చెప్పిన సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాల నీ అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో మహిళా జనసునావ్తి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్బంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు.

మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు.శక్తి టీమ్ స్త్రీ శక్తి పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ, ఆరోగ్య, స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు, మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు.

# ఖాకీ ముసుగులో గంజాయి గుట్టుగా రవాణా

- టాస్క్‌ఫోర్స్ దాడిలో ఇద్దరు కానిస్టేబుళ్లు సహా ఐదుగురు అరెస్ట్
- 8 కిలోల గంజాయి, 5 మొబైళ్లు, కారు స్వాధీనం

విశాఖ(క్రైమ్), మార్చి 18 ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ ఖాకీ ముసుగులో వ్యవహరించిన ఇద్దరు పోలీసు సిబ్బందితో పాటు మరో ముగ్గురిని నగర సిట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖ నగర శివారులో జాతీయ రహదారి-26 వద్ద ఫార్చ్యూనర్ కారులో తరలిస్తున్న 8 కిలోల గంజాయి, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 18వ తేదీ తెల్లవారుజామున ప్రత్యేక సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు చేపట్టింది. అనుమానాస్పదంగా వెళ్తున్న టయోటా ఫార్చ్యూన్ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. కారులో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి రవాణా నెట్‌వర్క్‌పై కీలక సమాచారం లభించింది. ఇద్దరు కానిస్టేబుళ్ల పాత్ర బయటపడింది అరెస్టైన వారిలో వేపాడ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్, ఎపిపిఎస్ కానిస్టేబుల్, మరో కొత్తవలస పోలీస్‌స్టేషన్ సిబ్బంది కుటుంబ సభ్యుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, ప్రైవేట్ ఉద్యోగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విధుల్లో ఉండాల్సిన వారు గంజాయి రవాణాకు అండగా నిలవడం పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పాత నేరాల లింకులు వెలుగులోకి ప్రధాన నిందితుల్లో కొందరిపై గతంలోనే దోపిడీ, ఎన్‌డిపిఎస్, చీటింగ్, ఎక్స్‌టార్షన్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా ఒక నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో పాత కేసులు ఉండటం గమనార్హం.

పథకం ప్రకారం రవాణా.. మధ్యలో దొరికిన ముఠా ఒడిశా వైపు నుంచి గంజాయిని తెచ్చి నగర పరిసరాల్లో పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఈ ముఠా కదిలినట్లు టాస్క్‌ఫోర్స్ గుర్తించింది. పోలీస్ తనిఖీలను తప్పించుకోవడానికి అధికార పరిచయాలు, ఖాకీ సంబంధాలు వినియోగించినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. విచారణ విస్తరణ కేసును ఎన్‌డిపిఎస్ చట్టం కింద నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరికి సరఫరా చేసిన మూలాలు, డబ్బు లావాదేవీలు, ఇతర సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 19, మార్చి 2026


# జిల్లాలో అట్టహాసంగా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

=విశాఖపట్టణం, మార్చి 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "దివ్యాంగ శక్తి" పథకం విశాఖపట్నంలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వద్ద బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీర్ వైద్య సేవాట్రస్టు కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పాల్గొని జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అక్కడ నుంచి దివ్యాంగ ప్రయాణికులతో బస్సులు ఆయా నియోజకర్గాలకు బయలుదేరి వెళ్లాయి. దివ్యాంగులతో పాటు 8వ పేజీలో

**మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వద్ద నుంచి ఆయా నియోజకవర్గాలకు బయలుదేరిన ఉచిత బస్సులు -పాల్గొన్న జిల్లా కలెక్టర్, పీవీఎన్ మాధవ్, వెలగపూడి, విష్ణుకుమార్ రాజు, వంశీ, సీతంరాజు సుధాకర్**



# దివ్యాంగ చిన్నారులతో జిల్లా కలెక్టర్ ఆత్మీయ విందు

**కలిసి భోజనం చేస్తూ ముచ్చటించిన కలెక్టర్, చిన్నారుల ప్రతిభకు ప్రశంసలు**


8లో

# వైభవంగా నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య పండగ మహోత్సవం

అనకాపల్లి, మార్చి18, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య పండగ మహోత్సవం బుదవారం అత్యంత వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. చిన్న, మధ్యతర పరిశ్రమల మంత్రిత్వ శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సమాజం మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే కమిటీ బోర్డ్ చైర్మన్ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణ తాల రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయ ట్రస్టీ బోర్డు చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ కార్య నిర్వాహణాధికారి యాళ్ల శ్రీధర్ కార్యవర్గం సిబ్బంది పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దసంఖ్యలో బక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీష్, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తదితర ప్రముఖులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సీపట్నంలో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం-ప్రభాతవార్త

దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించే "దివ్యాంగ శక్తి" పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కేవలం మూడు నెలల్లోనే నెరవేర్చిందని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా 40 శాతం లేదా అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరికీ నేటి నుంచి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని ఆయన వివరించారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నడిచే సిటీ ఆర్డినరీ బస్సులలో కూడా ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. అయితే నాన్-స్టాప్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులలో మాత్రం ఇప్పటి వరకు ఉన్న 50 శాతం రాయితీ యధాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉండగా, ప్రస్తుతం కేవలం 2 లక్షల మంది మాత్రమే ఆర్టీసీ పాస్ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నా రని, ఈ కొత్త ఉచిత ప్రయాణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ కోరారు. ఉచిత రవాణా సదుపాయంతో పాటు దివ్యాంగుల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల 65 వేల 817 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 6,000 చొప్పున పింఛను అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ. 469 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా, 8వ పేజీలో

# మత సామరస్యాన్ని కాపాడుదాం.. కలిసికట్టుగా నడుద్దాం..

**ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు గంటా, వంశీ**



8లో

# ముగిసిన వైఎస్ షర్మిల ఉపాధి హామీ పోరాట యాత్ర

**కీలకంగా ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ కమలాకర్ -అభినందించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి**


8లో



# త్వరలో రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం : అశ్విని వైష్ణవ్

8లో

# స్టీల్‌ప్లాంట్ భూమి పూజకు రండి..

**ప్రజలకు ఆహ్వానాలు అందిస్తున్న 'లాలం'**


8లో

# గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం


8లో

# విశాఖపట్నం పోర్ట్‌ను సందర్శించిన నేషనల్ డిఫెన్స్ కాలేజ్ ఫ్యాకల్టీ, కోర్స్ సభ్యులు


8లో

# ఘనంగా ఈస్ట్ షిరిడి సాయిబాబా 33వ ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు -భక్తిశ్రద్ధలతో బాబాకి ప్రత్యేక అభిషేకాలు -శోభాయమానంగా అలంకరించిన ఆలయ ఆవరణ -బాబాకి అనేక రకాల ప్రసాదాలు నైవేద్యం**


8లో

# లైకా మజాకా..

**రైల్లో 6 కేజీల గంజాయి గుర్తింపు -డాగ్ స్క్వాడ్ శునకం చాకచక్యం -ట్రైనర్‌కు సీపీ అభినందనలు**


8లో

# అవంతి ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం-ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలోని తామరం వద్ద గల అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2001 డిసెంబర్ 4న కేవలం 16 లక్షల రూపాయలతో 32 ఎకరాల స్థలంలో ప్రారంభమైన ఈ కళాశాల, నేడు వృక్షంలా ఎదిగి వేలాది మందికి విద్యాదానం చేస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాడు తోట గోపాలకృష్ణ ద్వారా తనకు పరిచయమైన అవంతి శ్రీనివాసరావు, ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల స్థాపిస్తానని చెప్పినప్పుడు తాను పూర్తి సహాయ సహకారాలు అందించానని ఆయన గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఎకరా 50 వేలు ఉన్న భూమి విలువ నేడు 2 కోట్లకు చేరిందన్నారు. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో 10,500 మంది విద్యార్థులు ఇక్కడ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, వారిలో ఏకంగా 8,300 మంది ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. ప్రస్తుతం కళాశాలలో 2,491 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, 86 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనమని స్పీకర్ కొనియాడారు. కళాశాలలో పనిచేస్తున్న 160 మంది టీచింగ్, 200 మంది నాన్-టీచింగ్ స్టాఫ్‌లో అత్యధికులు (వరుసగా 140, 190 మంది), అలాగే 25 బస్సుల డ్రైవర్లు, క్లీనర్లు సైతం స్థానికులే కావడం వల్ల ఈ ప్రాంత వాసులకు ప్రత్యక్షంగా, ఆటో డ్రైవర్ల వంటి వారికి పరోక్షంగా ఎంతో 8వ పేజీలో

# అత్యాధునిక వసతులతో 'ఎంకే వన్'


8లో

రెండు దశాబ్దాలుగా గృహ వినియోగదారుల విశ్వాసం ఆ సంస్థ సొంతం -ఎండాడలో ప్రజల మెచ్చే డిజైన్లతో.. మెరుగైన వసతులతో 'ఎంకే బిల్డర్స్ అండ్ డెవలపర్స్' ప్రాజెక్టు

## మాట తప్పని కూటమి సర్కార్



గాజువాక, మార్చి 18,ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాజువాక టీడీపీ కార్యాలయంలో 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కేవలం 2 లక్షల మందికే సబ్సిడీ అందేదని, నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా 12.76 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కలుగుతుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ. 207 కోట్లు భరిస్తోందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తమిరే శివప్రసాదరావు, డి.వి. సత్యరావు, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

గాజువాక, మార్చి 18,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. బుధవారం గాజువాక ఆర్టీసీ డిపోలో 'దివ్యాంగ శక్తి' (ఇంద్రధనస్సు) పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 40 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న ప్రతి దివ్యాంగుడికి పల్లె వెలుగు నుంచి ఎక్స్‌ప్రెస్ సర్వీసుల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. గత డిసెంబరులో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని రెండు నెలల్లోనే అమలులోకి తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,దివ్యాంగులు, ఆర్టీసీ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూ పోరాటాన్ని జయప్రదం చేయండి

గాజువాక,మార్చి 18,ప్రభాతవార్త



అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, సాగు భూమి సాధన కోసం ఈనెల 24న నిర్వహించే రాష్ట్రవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాంద్రేగుల సత్యాంజనేయ పిలుపు నిచ్చారు. బుధవారం 63వ వార్డు భగత్ సింగ్ జంక్షన్ వద్ద గోడ పత్రికను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.రాంబాబు, గెందప్పారావు, త్రినాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నూకాలమ్మ తల్లి పండుగ మహోత్సవం

గాజువాక,మార్చి 18,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు కాపు తుంగ్లాం గ్రామంలో కొత్త అమావాస్య సందర్భంగా శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ మహోత్సవంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఉగాది నాడు పంచాంగ శ్రవణం

మాధవధార, మార్చి 18, ప్రభాతవార్త

మాధవధారలో గల భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఉగాది రోజున ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ ఆవరణలో అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో గాయత్రీ జ్యోతిర్నిధి వారిచే ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా పరాభవ నామ సంవత్సర ఉగాది రాశి ఫలాలు గూర్చి వివరించనున్నట్టు శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ పంచాంగ శ్రవణంలో ప్రజలు నేరుగా వచ్చి పాల్గొవచ్చన్నారు.

## మద్ది, పొట్నూరు గ్రామాలలో భక్తి శ్రద్ధలతో నూకాలమ్మ ఉత్సవాలు

పద్మనాభం, మార్చి 18, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామం, పొట్నూరు గ్రామాలలో కొలువు దీరిన నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో బుధవారం జరుపుకున్నారు. ముందుగా పొట్నూరు గ్రామంలో ఘటాలను ఊరేగించారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్దకి చేరిన ఘటాలకి ప్రజలు పసుపు, కుంకుమలు, చీరలతో పూజలు చేసారు. తరువాత రాత్రి అమ్మవారి అనుపోత్సవంను నిర్వహించారు. అలాగే గుడిలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.

## 34వ వార్డులో శ్రీ నూకాలమ్మ అమ్మవారిని, శ్రీ పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

34వ వార్డు పరిధిలో నేతాజీ నగర్ వద్ద శ్రీ నూకాలమ్మ అమ్మ వారిని, మసీదు వీధి వద్ద శ్రీ పైడి మాంబ అమ్మవారిని దక్షిణ నియో జకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా 34వ వార్డులోకి విచ్చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణకి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదము స్వీకరించారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదు వీధిలో స్థానిక ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు మసీదును సందర్శించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమినేతల పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగాల పేరిట మోసం

### పీటీ వారెంట్‌పై నిందితుడు అరెస్ట్ -రూ.లక్షలు వసూలు చేసి దుబాయ్ పంపిస్తామంటూ యువకుడికి టోకరా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి లక్షల రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన కేసులో ఓ నిందితుడిని నగర పోలీసులు పీటీ వారెంట్‌పై అరెస్ట్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో నమోదైన కేసులో ఇప్పటికే నలుగురిపై చర్యలు కొనసాగుతుండగా, తాజాగా ప్రధాన నిందితుల్లో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, విశాఖకు చెందిన బాధితుడికి దుబాయ్‌లో ప్రముఖ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి, వీసా, టికెట్, ప్రాసెసింగ్ పేర్లతో భారీ మొత్తంలో నగదు వసూలు చేశారు. కొంతకాలం తరువాత ఉద్యోగం కల్పించకపోవడంతో పాటు ఇచ్చిన హామీలు నిలబెట్టకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

### వీసా పేరుతో డాలర్లు కూడా తీసుకున్న ముఠా

విచారణలో భాగంగా నిందితులు బాధితుడి నుంచి భారత కరెన్సీతో పాటు విదేశీ కరెన్సీ రూపంలో కూడా డబ్బులు తీసుకున్నట్లు తేలింది. ఈ వ్యవహారంలో నకిలీ పత్రాలు, వీసా సంబంధిత హామీలు చూపించి మోసానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

### పీటీ వారెంట్‌పై జైలునుంచి తీసుకువచ్చి అరెస్ట్

ఇప్పటికే మరో కేసులో జైలులో ఉన్న నిందితుడిని పీటీ వారెంట్ ద్వారా తీసుకువచ్చి విశాఖపట్నం సిటీ పోలీసులు విచారించిన అనంతరం అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల మాటలు నమ్మి డబ్బులు చెల్లించవద్దని పోలీసులు సూచించారు. అధికారిక ధృవీకరణల తర్వాతే వీసా, ఉద్యోగ అవకాశాలపై ముందుకు వెళ్లాలని హెచ్చరించారు

### ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్

సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా 7995095799 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## భాజపా ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ



గాజువాక, మార్చి 18,ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశ రక్షణ కోసం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఈ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పార్టీ శ్రేణులకు, ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, వడ్లపూడి మండల అధ్యక్షులు చేబ్రోలు అశోక్, అగనంపూడి మండల ఇంచార్జ్ కోసూరు తాతారావు, బొత్స జగదీష్, కృష్ణారెడ్డి, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులకు వినతులు

ఆనందపురం, మార్చి 18, ప్రభాతవార్త:



జిల్లా పర్యటనలో భాగంగా భీమిలి ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వ హించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాంకు దళితులు పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పిం చారు. ఈ సందర్భంగా డివిజనల్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమ్మెద అప్పల సూరి, జలగడుగుల శ్రీనివాసు మండలంలో పలు గ్రామాల్లో ఉన్న దళితుల భూ సమస్యలను సీతారాం దృష్టికి తీసుకొని వెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన అయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినట్టు తెలిపారు.

## క్యాన్సర్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

ఆనందపురం, మార్చి 18, ప్రభాతవార్త:




క్యాన్సర్ పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని గ్లోబల్ క్యాన్సర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నవ్య చెప్పారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య మాట్లాడుతూ క్యాన్సర్ పై సరియైన అవగాహన లేక అధిక మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే నయం చేయొచ్చని చెప్పారు. వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గ్రామాలలో క్యాన్సర్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారని వారికి సరైన శిక్షణను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ అడ్వైజర్ కోన ప్రకాష్, ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, జె. నాగేశ్వరరావు, జోనల్ నాయకులు పచ్చిపులుసు కనకారావు, పడాల రామకోటేశ్వరరావు, వినోద్ కుమార్, కె.ఎన్ రావు, ఫెలోషిప్ అధ్యక్షుడు ప్రభుదాస్, అస్పత్రి మేనేజర్ శ్రీనివాస్, మహిళా ఆర్.ఎం.పి సభ్యులు పద్మ, కోరాడ వరలక్ష్మి,ఎం.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బదిలీలను నిలిపివేయాలి

గాజువాక,మార్చి 18,ప్రభాతవార్త



జీవీఎంసీ గాజువాక, అగనంపూడి జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్మికుల అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ అనుబంధ జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం జోనల్ ఏఎంఓహెచ్ కిరణ్‌కుమార్‌కు యూనియన్ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా విభాగం నేతలు బత్తిన మీనాక్షి, కసింకోట సత్యవతి మాట్లాడుతూ.. 2023 ఆప్కాస్ నియామకాల్లో భాగంగా మరణించిన, అనారోగ్యంతో ఉన్న వారి స్థానంలో అర్హులైన యువతను కాదని, పదవీ విరమణ పొందిన వారితో పనులు చేయించడం సరికాదన్నారు. విధుల్లో ఉన్న వారికి ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. అనారోగ్యంతో ఉన్న వారి పిల్లల పేర్ల మార్పుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జోన్ కార్యదర్శి గొలగాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్యకు ఘన సన్మానం



గాజువాక,మార్చి 18,ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో జీవీఎంసీ 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందాల లావణ్యను ఆయన ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్పొరేటర్లు ముందుండాలని, వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 87వ వార్డులో వైభవంగా నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

గాజువాక,మార్చి 18,ప్రభాతవార్త



కూర్మన్నపాలెం సమీపంలోని కణితి కాలనీలో కొత్త అమావాస్య పురస్కరించుకుని నూకాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. కణితి గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఏటా ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తామని, ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం నూకాలమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో మరింత ఉత్సాహంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించగా, సాయంత్రం మంగళవాయిద్యాల నడుమ ఘటాలు, కలశాలతో గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో వైకాపా 87వ వార్డు అధ్యక్షుడు బొడ్డ గోవింద్, గ్రామ దేవతల కమిటీ చైర్మన్ ప్రగాడ శ్రీనివాస్, అధ్యక్షుడు సూరిశెట్టి పెంటారావు, చిత్రాడ సన్యాసిరావు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ఐడబ్ల్యుఎఫ్ అవార్డు

ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

జల సంరక్షణ, మలినజల శుద్ధి నిర్వహణలో వినూత్న సాంకేతికతలను అమలు చేస్తూ ముందంజలో నిలుస్తున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్) కు ప్రతిష్ఠాత్మకమైన 'లీడింగ్ వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్ మోడల్ అవార్డు' లభించింది. ఈ అవార్డును ఇండియా వాటర్ ఫౌండేషన్ ఐడబ్ల్యుఎఫ్ ప్రదానం చేసింది. ఈ గుర్తింపు వాటర్ ట్రాన్స్‌వర్సాలిటీ గ్లోబల్ అవార్డ్స్ అండ్ కాన్క్లేవ్ 2026 కార్యక్రమంలో భాగంగా ప్రకటించారు. న్యూఢిల్లీ లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా చేతుల మీదుగా కేఎల్ఇఎఫ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అవార్డు స్వీకరించారు. జల వనరుల సమర్థ వినియోగానికి కేఎల్ఇఎఫ్ యూనివర్సిటీ '4 ఆర్' విధానాన్ని,రెడ్యూస్, రీచార్జ్, రీసైకిల్, రీయూజ్ అమలు చేస్తోంది. ఈ విధానం ద్వారా క్యాంపస్‌లో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తోంది. యూనివర్సిటీ చాన్స్‌లర్ ఇంజి. కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి కోసం జల వనరుల బాధ్యతాయుత వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. పరిశోధన, సాంకేతిక వినియోగం, బాధ్యతాయుత చర్యల ద్వారా విద్యాసంస్థలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించగలవని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సీఐఐ-ఎస్ఆర్ పారిశ్రామిక వాతావరణ చర్యల పోటీ లో కూడా 'వాటర్ స్టీవర్డ్‌షిప్' విభాగంలో గుర్తింపు పొందింది.

## పంచాయతీలలో కిసాన్ మోర్చా గ్రామ కమిటీల ఏర్పాటు

ఆనందపురం, మార్చి 18, ప్రభాతవార్త:



గ్రామస్థాయిలో బీజేపీ ని బలోపేతం చేయడానికి కిసాన్ మోర్చా గ్రామ కమిటీల ఏర్పాటు చేస్తున్నామని కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పివివి ప్రసాదరావు పట్నాయక్ తెలిపారు. ఆనందపురం మండలం లోని వెల్లంకి, ఆనందపురం, వేములవలస గ్రామ పంచాయతీలలో బుధవారం పర్యటించి పంచాయతీ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని, ఆ పథకాల లబ్ధి రైతులు, రైతు కూలీలకు పూర్తిస్థాయిలో అందేలా ఈ గ్రామ కమిటీలు కృషి చేస్తాయని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణరాజు, రైతులు పాల్గొన్నారు.

## పోలమాంబ జాతరకు గోడపత్రిక ఆవిష్కరణ



ఆరిలోవ, మార్చి 18, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువైవున్న గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు ఈ నెల 21 అమ్మవారి రాట మహోత్సవంతో మొదలుకొని 27 నుండి 31 వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుపుతున్నారు. కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు టిడిపి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జాతర మహోత్సవముల గోడ పత్రికను ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 గ్రామాల ఆరాధ్య దైవము, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత పండుగను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తారని ఈ ఏడాది అంతకన్నా వైభవంగా జరిపించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అదేవిధంగా ఈసారి పెదగదిలి, సంజయ్ గాంధీ కాలనీ గ్రామాలు కలుపుకొని పెద్ద ఎత్తున జాతర నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు, ప్రధాన కార్యదర్శి కెర్రు తాతారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే జాతర మహోత్సవములు ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిపించాలని మాట్లాడారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వాలంటరీలను నియమిస్తామని అన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: గంటా

మధురవాడ, మార్చి 18, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ ఆర్టీసీ డిపోలో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభిం చారు. అనంతరం దివ్యాంగులకు కార్డులు పంపిణీ చేసి, వారితో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ.. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం -2 తదితర అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖను ఐటీ - టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి శివాజీ, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, వాండ్రసి అప్పలరాజు, లొడగల అప్పారావు, అచ్యుతరావు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, నాగోతి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## ఖాకీ ముసుగులో గంజాయి గుట్టు

### టాస్క్‌ఫోర్స్ దాడిలో ఇద్దరు కానిస్టేబుళ్లు సహా ఐదుగురు అరెస్ట్ -8 కిలోల గంజాయి, 5 మొబైళ్లు, కారు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతూ ఖాకీ ముసుగులో వ్యవహరించిన ఇద్దరు పోలీసు సిబ్బందితో పాటు మరో ముగ్గురిని నగర సిట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. విశాఖ నగర శివారులో జాతీయ రహదారి--26 వద్ద ఫార్చ్యూనర్ కారులో తరలిస్తున్న 8 కిలోల గంజాయి, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 18వ తేదీ తెల్లవారుజామున ప్రత్యేక సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు చేపట్టింది. అనుమానాస్పదంగా వెళ్తున్న టయోటా ఫార్చ్యూన్ కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. కారులో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి రవాణా నెట్‌వర్క్‌పై కీలక సమాచారం లభించింది.

### ఇద్దరు కానిస్టేబుళ్ల పాత్ర బయటపడింది..

అరెస్టైన వారిలో వేపాడ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్, మరో కొత్తవలస పోలీస్‌స్టేషన్ సిబ్బంది కుటుంబ సభ్యుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, ప్రైవేట్ ఉద్యోగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విధుల్లో ఉండాల్సిన వారు గంజాయి రవాణాకు అండగా నిలవడం పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

### పాత నేరాల లింకులు వెలుగులోకి ..

ప్రధాన నిందితుల్లో కొందరిపై గతంలోనే దోపిడీ, ఎన్‌డీపీఎస్, చీటింగ్, ఎక్స్‌టార్షన్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా ఒక నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో పాత కేసులు ఉండటం గమనార్హం.

### పథకం ప్రకారం రవాణా.. మధ్యలో దొరికిన ముఠా

ఒడిశా వైపు నుంచి గంజాయిని తెచ్చి నగర పరిసరాల్లో పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఈ ముఠా కదిలినట్లు టాస్క్‌ఫోర్స్ గుర్తించింది. పోలీస్ తనిఖీలను తప్పించుకోవడానికి అధికార పరిచయాలు, ఖాకీ సంబంధాలు వినియోగించినట్లు అనుమానం వ్యక్తమవుతోంది.

### విచారణ విస్తరణ..

కేసును ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరికి సరఫరా చేసిన మూలాలు, డబ్బు లావాదేవీలు, ఇతర సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## హిట్ అండ్ రన్ బాధితులకు ఊరట

### నలుగురికి రూ.2 లక్షల పరిహారం జమ -పోలీస్ సహాయక కేంద్రం ద్వారా నేరుగా ఖాతాల్లో జమ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న హిట్ అండ్ రన్ బాధితులకు నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం మరోసారి అండగా నిలిచింది. వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో నమోదైన హిట్ అండ్ రన్ కేసుల్లో గాయపడిన నలుగురికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.2 లక్షలు పరిహారంగా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు నగర పోలీస్ అధికారులు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం చొరవతో ఆరిలోవ, గాజువాక, నాలుగో పట్టణం, కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధుల్లో జరిగిన ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు పరిహారం మంజూరైంది. ఆరిలోవ పరిధిలో గాయపడిన ఒకరికి, గాజువాక పరిధిలో మరోకరికి, నాలుగో పట్టణ పరిధిలో ఒకరికి, కంచరపాలెం పరిధిలో గాయపడిన మరో బాధితుడికి రూ.50 వేల చొప్పున చెల్లించారు.

### ఇప్పటివరకు 146 మందికి రూ.1.15 కోట్లు

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు నమోదైన హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో మృతుల కుటుంబాలు, గాయపడినవారికి కలిపి మొత్తం 146 మంది బాధితులకు రూ.1.15 కోట్లు పరిహారం అందించినట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో 28 మంది మృతుల కుటుంబాలకు రూ.56 లక్షలు, 118 మంది గాయపడిన వారికి రూ.59 లక్షలు చెల్లించబడినట్లు తెలిపారు.

### సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్

హిట్ అండ్ రన్ కేసుల్లో పరిహారం కోసం దరఖాస్తు చేయదలచిన బాధితులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లోని రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని అధికారులు సూచించారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్ 7995095793 ద్వారా కూడా సమాచారం పొందవచ్చన్నారు.

ong-10_ong-10.qxd 3/18/2026 10:58 PM Page 1






# ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం దివ్యాంగ శక్తి పథకం

- డిసెంబరులో హామీ ఇచ్చి రెండు నెలల్లోనే ప్రారంభం
- జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర






**అనకాపల్లి, మార్చి 18 (ప్రభాతవార్త);** దివ్యాంగులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లోనే కార్యరూపంలోకి తీసుకొచ్చి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం చాటుకుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం అనకాపల్లి ఆర్టీసీ డిపోలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేశ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. దివ్యాంగులతో బస్సు రిబ్బన్ కట్ చేయించారు. బస్సులో ప్రయాణించి. ప్రయాణికులకు టికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎంతో అభిమానం అన్నారు. గతంలో దివ్యాంగులకు పెన్షన్ రూ.500 ఉంటే దాన్ని రూ.3000 చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే. వైసీపీ ప్రభుత్వం సాధారణ పెన్షన్ మాదిరిగానే అమలు చేశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక ఏకంగా రూ.6000కు పెంచమన్నారు. మహిళలకు ఇస్తున్నట్లుగానే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని దివ్యాంగ దినోత్సవం రోజున ప్రతిపాదించగా రెండు నెలల్లోనే అమలు చేసి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. సహాయకులకు కూడా 50 శాతం రాయితీ కల్పించడం గొప్ప విషయమన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఉన్న అవకాశాలను మెరుగుపరచు కోవాలని సూచించారు. అనకాపల్లి జిల్లాను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చబోతున్నాం అన్నారు. సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో అర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నామని. ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే.. కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు కోసం కేంద్రం నుండి వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అస్తిత్వాన్ని కాపాడుకున్నాం. అదే స్పూర్తితో అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకం ద్వారా దివ్యాంగులు రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచితంగా ఐదు రకాల బస్సు సర్వీసులో ప్రయాణించవచ్చునని, దేశంలోనే ప్రప్రదంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ డిపో నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రయాణం చేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకంపై లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వి. ప్రవీణా, రాష్ట్రా గృహ నిర్మాణం, గవర, అర్బన్ ఫైనాన్స్, గ్రామీణ అభివృద్ధి, కొప్పల వేలమ కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవిందా సత్యనారాయణ మల్ల సురేంద్ర, ప్రగాఢ నాగేశ్వర రావు పి వి జి కుమార్, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఆర్టీసీ సిబ్బంది, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న "కంబాల, వీసం"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నూకాలమ్మ అమ్మవారిని మండలంలోని వేంపాడు నక్కపల్లి గ్రామాల్లో ఉన్న నూకలమ్మవారిని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిశీలకులు వీసం రామకృష్ణ లో దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకున్నారు.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణమునకు విరాళములు

**(ఎస్. రాయవరం మార్చి 18 ప్రభాతవార్త)**



మండల కేంద్రమై నఎస్ రాయవరం గ్రామంలో నూతనంగా అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం లో భాగంగా బుధవారం భక్తులు భారీ సంఖ్యలో విరాళంలో అందజేశారు. వచ్చేనెల గుడి ప్రారంభోత్సవంలో భాగంగా భక్తులు విరాళములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. విశాఖపట్నం వాస్తవ్యులు బోలిశెట్టి కృష్ణ తండ్రి తలుపులు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అలాగే పితాన సతీష్ తండ్రి పెంటయ్య 66 వేల 666 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోలిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు అలాగే చుట్టుపక్కల గ్రామాలు, మండలాల ప్రజలు అందరు కూడా ఈ ఆలయ నిర్మాణాని విరాళములు ఇచ్చేందుకు భక్తులు భక్తితో ముందుకు వస్తున్నారని వారికి అయ్యప్ప స్వామి ఆయురారోగ్యైశ్వర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఆలయ ప్రారంభోత్సవం కూడా ఘనంగా నిర్వహిస్తామనిఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొణతాల శ్రీనివాసరావు,ఎడ్ల వరహాలరావు,దాడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి "నాదెండ్ల మనోహర్"

**(పాయకరావుపేట, ప్రభాతవార్త)**



రాష్ట్ర సివిల్ సప్లై మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అన్నవరం సత్యదేవుని దర్శించుకున్నారు బుధవారం ఉదయం దర్శనానికి వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు తన పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు కార్యక్రమాలు నిర్వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నవరం చేరుకున్న మంత్రిని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ,జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్ మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నవరం దేవస్థానం ఈవో మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో నిర్వహించిన అనంతరం ప్రసాదం అందజేశారు. ఆయనతోపాటు స్వామివారిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోపాటు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ ,ప్రముఖ న్యాయవాది ఎర్ర లచ్చన్న తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో నూకాలమ్మ జాతర.. వేలాదిగా తరలివచ్చిన మత్స్యకారులు.!

**(అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**



కొత్త అమావాస్య సందర్భంగా మండలంలోని ఉద్దండ పురం, డిఎల్ పురం, అమలాపురం ,జానకయ్యపేట, పెద్ద తీనార్ల గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో నూకాలమ్మ ఆలయాలు వేలాదిమంది భక్తులతో కళకళ లాడాయి. ఈ సందర్భంగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మత్స్యకారులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం కన్నుల వైభవంగా నిర్వహించారు.

## కన్నులు వైభవంగా నూకాలమ్మ సంబరం..

- పలు సేవా కార్యక్రమాలు.. అమ్మవారిని దర్శించుకున్న
- రాజకీయ ప్రముఖులు.. తరలివచ్చిన భక్తులు.!

**(అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**



కొత్త అమావాస్య సందర్భంగా చరిత్ర కలిగిన నక్కపల్లి నూకాలమ్మ పండగను కన్నులు వైభవంగా ఆలయ ఉత్సవ కమిటీ తోపాటు గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకున్నారు క్యూ లైన్ లో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకున్నారు. విశేష అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వీసం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటేష్ లతోపాటు కమిటీ సభ్యులు వచ్చిన వేలాది మంది భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలు రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నూకాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించే విషయంలో గ్రామ పెద్దలతో సహా కమిటీ సభ్యులు సహకరించడం పట్ల ఉత్సవ కమిటీ సంతోషం వ్యక్తం చేస్తూ వారందరికి అభినందనలు తెలిపారు.





## వైభవంగా నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య పండుగ మహోత్సవం..

**భారీగా వచ్చిన భక్తులు... అమ్మవారిని దర్శించుకున్న కరణం ధర్మశ్రీ...**

**ఎలమంచిలి, మార్చి 18, ప్రభాతవార్త:**





పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య పండుగ ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజాము ఆలయ ధర్మకర్తలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అమ్మవారి దర్శించుకునే అవకాశం కల్పించారు. అమ్మవారిని దర్శించేందుకు మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కలు తీర్చుకున్నారు. భారీగా భక్తుల తరలి రావడంతో క్యూ లైన్ లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొన్నది. నూకాంబికా అమ్మవారిని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. పలు సేవా సంస్థలు ఎండను తట్టుకునేందుకు వీలుగా భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను భారీ మందు గుండు సామాగ్రి వెలిగిస్తూ గ్రామ పురవీధుల్లో తిరిగారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు రావి నూకరాజు, ఆడారి శంకర్రావు, కోరిబిల్లి సుబ్బారావు, గంధం శివ, శ్రీరాముల నాయుడు, కొటారు శీను, ఆధ్వర్యంలో కొత్త అమావాస్య పండుగ ఘనంగా నిర్వహించారు.

## నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్‌లో జన్మభూమి, రత్నాచల్ స్టాప్ ఇవ్వాలి

: వైకాపా జిల్లా నాయకులు "ఎల్లేటి"

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాయకరావుపేట నియోజకవర్గం లో భాగమైన ఎస్ .రాయవరం కోటవురట్ల, నక్కపల్లి మండలాలకు అనుసంధానంగా ఉన్న నర్సీపట్నం రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల అవసరాలకు గుర్తించి జన్మభూమి, రత్నాచల్ సూపర్ ఫాస్ట్ రైలులకు ప్రత్యేక స్టాప్ ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వాణిజ్య విభాగం కన్వీనర్, నక్కపల్లి మాజీ సర్పంచ్ ఏల్లేటి సత్యనారాయణ బుధవారం కోరారు. అత్యంత ప్రతిష్టాత్మంగా నక్కపల్లి మండలంలో పరిశ్రమలు వస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు రవాణా సౌకర్యం చాలా అవసరమని, దాన్ని దృష్టిలో ఉంచుకొని జన్మభూమి, రత్నాచల్ ఆగేటట్లు కృషి చేయాలని ఆయన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు .ఈ రెండు రైళ్లు ఆగితే అటు నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలకు ఇటు పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే పలు రైళ్లు ఆగుతూ వస్తున్నాయని, అందులో భాగంగా రెండు నిమిషాలు పాటు ఈ రెండు ట్రైన్లు ఆగితే ఎంతో ప్రజలకు ఉపయోగపడుతుందని, అటు ఉదయకాల సమయంలో రాజధాని కి వెళ్ళాలి అన్న అటు నుంచి ఇక్కడికి రావాలన్నా ప్రజలకు మేలు చేకూరుతుందని, ఇదే కాకుండా నిత్యము రాకపోకల కొనసాగించే ఉద్యోగస్తులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రెండు ట్రైన్లు నర్సీపట్నం రోడ్డులో ఆగేటట్లు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టి పెట్టాలని కోరారు.

## అనకాపల్లి పట్టణమంతా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ

**అనకాపల్లి మార్చి 18 :(ప్రభాతవార్త)**



శ్రీ నూకంబికా అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలు పట్టణమంతా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ ఘనంగా మొదటిరోజు మంగళవారం రాత్రి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగాయి.. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. నూకంబిక కోలాట సంఘం విశాఖపట్నం దువ్వాడ వారి చే, నందిని డాన్స్ అకాడమీ గాజువాక వారిచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, సాయి సూర్య మ్యూజిక్, డాన్స్ అకాడమీ (శ్రీ లక్ష్మీ రెడ్డి) గాజువాక వారిచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రారంభకులుగా డాక్టర్. శేషు కుమార్, శ్రీధరాల సోమరాజు, ఉప్పల శ్రీనివాసరావు, గ్రంధి లక్ష్మణ్ కుమార్, డాక్టర్ నవీన్ కోలాటి, ఉద్దగిరి గోవిందా కృష్ణ, సూరే సతీష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , హౌసింగ్ బోర్డు చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల సురేంద్ర , జోనల్ కమిషనర చక్రవర్తి, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ, పాల్గొని కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం కళాకారులను అభినందించారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, నెలరోజులపాటు జరుగుతున్న నూకంబికా అమ్మవారి ఉత్సవాలు అనకాపల్లిలో భక్తి, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ కన్నుల పండుగగా మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబికా దేవస్థానం చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింల కుటుంబాలకు రంజాన్ తోఫా.. పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు..

**ఎలమంచిలి, మార్చ్ 18, ప్రభాతవార్త**



రంజాన్ సందర్భంగా పట్టణములోని మసీదులో బుధవారం జామియా మస్జిద్ మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా (కిట్లు) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 175 ముస్లింల కుటుంబాలకు రంజాన్ తోఫా ముస్లిం పెద్దలు కూటమి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో దేశ సుభిక్షం కోసం ప్రార్థన చేయటం మంచి శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ సొసైటీ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం భాష, బిజెపి అనకాపల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ సయ్యద్ బీబీ,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రీ ఝాన్సీ, కొటారు నరేష్, గుర్రాల శేఖర్, జామియా మసీదు అధ్యక్షులు షేక్ బాబ్జి, కార్యదర్శి కన్నా సాహెబ్, షేక్ మక్బూల్, షేక్ చోట, షేక్ ఖాసిం, మాజీ మార్కెట్ డైరెక్టర్, షేక్ బషీర్ అహ్మద్ బాబ్జి, ఎండి కాజా మోహిద్దీన్, మసీదు గురువు ఇంద్రిస్ అహ్మద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త అమావాస్య జాతర

**కశింకోట,మార్చి 18, ప్రభాతవార్త**



కొత్త అమావాస్య సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో గల శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయాల్లో ఘనంగా కొత్త ఆమస్య వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉన్న అమ్మవారిని ప్రజలు దర్శించుకున్నారు. చీరలు సారెలు, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కసింకోట శ్రీ నూకాంబిక ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వహకులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు.

## దళిత ప్రధాన ఉపాధ్యాయుడిపై అసభ్యకరంగా వ్యవహరించిన తోటి ఉపాధ్యాయుడి పై చర్య తీసుకోండి

- దళిత సంఘాలు డిమాండ్.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**




మండలంలోని వేంపాడు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రావాడ చిరంజీవిపై అసభ్యకరంగా వ్యవహరించిన తోటి ఉపాధ్యాయుడు శివాజీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వివక్షత వ్యతిరేక పోరాటం సంఘం డిమాండ్ చేసింది. నక్కపల్లి లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు శివప్రకాష్, జిల్లా కార్యదర్శి సుబ్బులక్ష్మి, అంబేద్కర్ మిషన్ సేన జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ రావ్ లు మాట్లాడుతూ శివాజీ అనే ఉపాధ్యాయుడు అత్యంత దారుణంగా ప్రధానోపాధ్యాయులుగా ఆ పాఠశాలలో ఉన్న చిరంజీవిపై అసభ్యకరమైన పదజాలలు వాడడమే కాకుండా కులం పేరుతో దూషించడం దారుణమని, ఉపాధ్యాయుల పట్ల ఈ విధంగా సాటి ఉపాధ్యాయుడు తక్కువ చేసి మాట్లాడడం మంచిది కాదని అన్నారు. చిరంజీవి పై జరిగిన సంఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఉపాధ్యాయుడు శివాజీపై ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా వ్యవహరించడం అన్యాయమని వారు అన్నారు .పాయకరావుపేట నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గ అయినప్పటికీ దళితుల పట్ల వివక్షత కొనసాగుతుందని, ఇంత వివక్షత కొనసాగుతున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దళిత యువకులు పై మండలంలోని డొంకాడ గ్రామంలో జరిగిన దాడి విషయంలో శివాజీ పాత్ర ఉన్నప్పటికీ ఎటువంటి చర్య తీసుకోవడం దళిత యువకులకు అన్యాయం జరిగిందని అన్నారు. పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి చిరంజీవి న్యాయం చేయాలని తక్షణమే సస్పెండ్ చేయాలని, విద్యాలయాల్లో ఇటువంటి వివక్షత లేకుండా చూడాలని కుల వివక్షత పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించకపోతే పెద్ద ఎత్తున చిరంజీవికి మద్దతుగా ఉద్యమం చేపడుతామని ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు శివాజీ పై చర్య తీసుకోవాలని కోరుతూ తాసిల్దార్ కు రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుకోటి చిరంజీవి, రాష్ట్ర కమిటీ సభ్యులు సుబ్బన్న, జిల్లా అధ్యక్షులు ఈర్ల చిరంజీవి లు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో కుల వ్యవక్షత పోరాటం కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్తమావాస్య జాతర

(ఎస్. రాయవరం మార్చి 18 ప్రభాత వార్త )

మండలంలో ఎస్ రాయవరం వాకపాడు, బంగారమ్మ పాలెం వాతాడ, చిన్న గుమ్ములూరు , దార్లపూడి ధర్మవరం అగ్రహారం గ్రామాల్లో బుధవారం గ్రామదేవత శ్రీ నూకంబిక అమ్మవారి కొత్తమావాస్య జాతర ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఘటాలను పురవీధుల్లో డబ్బులు మేళ తాళాలు, మందు గుండు సామగ్రితో అమ్మవారిని ఆలయం వరకు ఊరేగించారు. ఉదయము నుండి భారీ సంఖ్యలో భక్తులు ఆలయం నకు చేరుకొని మ్రొక్కులు,ముడుపులు, చెల్లించుకున్నారు, పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకుఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.








# జిల్లాలో అట్టహాసంగా దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

**జిల్లాలో సుమారుగా 6వేల మందికి పైగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం: దివ్యాంగ శక్తి ఉచిత బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**పాడేరు,మర్చి18, ప్రభాతవార్త:**
జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "దివ్యాంగ శక్తి పథకాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ ఘనంగా ఉచిత ప్రయాణ బస్సు ను "దివ్యాంగ శక్తి" బుదవారం ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు ను ఆయన పచ్చజెండా ఊపి బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఉచిత ప్రయాణ సౌకర్యం పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా సుమారు 6,వేల మందికి పైగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కలుగుతుందన్నారు. సామాజిక భద్రత దివ్యాంగులు ఆర్థికంగా ఎదగడానికి మరియు వారి ప్రయాణించేటప్పుడు రవాణా ఖర్చులు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు. పారదర్శక తతోపాటు అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ఈ పథకం అందేలా చూడాలని, బస్సుల్లో వారికి కేటాయించిన సీట్ల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని గతంలో నాలుగు రకాలు ఉంటే ప్రస్తుతం 21 రకాల దివ్యాంగులకు అవకాశం కల్పించమన్నారు. వీరితోపాటు ప్రయాణించే సహాయకులకు 50 రాయితీతో ప్రయాణించవచ్చున్నారు. వీరు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చున్నారు. ఇంతవరకు బస్సు పాస్ పొందని వారి ఎవరైనా ఉంటే సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజు కలిగిన రెండు ఫోటోలతో పాటు డిపో ఆర్టీసీ డిపో మేనేజర్ కి దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి దరఖాస్తును పరిశీలించి అర్హతను బట్టి ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ బస్సులో ప్రయాణించిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో సహపంతి భోజన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో పాటు పాల్గొని భోజనం చేశారు. భోజన అనంతరం వారి వారి గమ్యానికి చేరుకునే విధంగా బస్సును ఏర్పాటు చేశారు. వారు తమకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జిల్లా ప్రజా రవాణా అధికారి పి.శ్రీనివాసరావు, ఏపీఎస్ఆర్టీసీ యూనియన్ నాయకులు చందు,ప్రసాదరావు, ఇతర రవాణా శాఖ అధికారులు, ఏపీ సీఎస్ చైర్మన్ డి. వెంకట్రావు, మాజీ ఎంపీపీ బొర్రా విజయ రాణి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతన్న సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు : కిల్లో సన్యాసమ్మ (సంధ్య..)

**ముంచంగి పుట్టు మార్చి 18 (ప్రభాతవార్త)**



రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం "రైతన్నా మీకోసం" వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని, ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య,పార్టీ నాయకులు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, జర్రెల పంచాయతీ, డేగలపూట్టు గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ హాజరయ్యారు. రైతులు, వ్యవసాయదారులను కలిసి కూటమి ప్రభుత్వం అన్నదాతల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు నూతన సాగు విధానాలను అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలును కలిపి మొత్తం రూ.20 వేలును మూడు విడతలుగా రైతులకు అందించామని చెప్పారు. ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ మూడవ విడత ప్రయోజనాలను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంతం పాత్రో, మండల టి ఎన్ టి యు అధ్యక్షులు పెనుమాలి చిరంజీవి, ఏఎంసీ డైరెక్ట్ కొర్ర వాసుదేవ్, ఓటర్ సభ్యుడు కిల్లో కృష్ణారావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 20న గంజాయిగూడ లో ఉచిత పశు వైద్య శిబిరం

**అరకు రూరల్, మార్చి 18, ప్రభాత వార్త :**



అరకులోయ మండలంలోని పెద్దలబుడు పంచాయతీ పరిధిలోకి వచ్చే గంజాయిగూడ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిబి లక్ష్మి, కార్యదర్శి సమరెడ్డి జగ్గన్న తెలిపారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గంజాయిగూడ గ్రామ మరియు పరిసరాల గ్రామాల పాడి పశువుల సౌకర్యార్థం ఈనెల 20వ తేదీ శుక్రవారం న ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందని చెప్పారు. పాడి పశువులు ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్లను పరీక్షించి అవసరమైన మందులు, ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు ఉచిత పశు వైద్య శిబిరంలో అందివ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని గంజాయిగూడ పరిసరాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిబి లక్ష్మి కోరారు.

## టీటీడీ చైర్మన్‌గా బిఆర్ నాయుడు అనర్హుడు

- పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ
- మహిళలపై టిడిపి గుండాల దాడికి వ్యతిరేకంగా పాడేరులో మహిళల నిరసన

**పాడేరు,మార్చి18, ప్రభాతవార్త:**



తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు కామ క్రీడలకు వ్యతిరేకంగా తిరుపతిలో శాంతియుత నిరసన తెలియజేస్తున్న మహిళలపై టిడిపి గుండాలు దాడి చేయడం, వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వేధిస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ పాడేరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాలు మేరకు వైసిపి మహిళలు తీవ్ర స్థాయిలో నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా కేంద్రం పాడేరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ నాయుడు కి వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నిరసన తెలిపారు. బి ఆర్ నాయుడు ను టీటీడీ చైర్మన్ గా తొలగించి తిరుపతి పవిత్రతను కాపాడాలంటూ వారు నినదించారు. ఈ సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టకుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏమీ లేకుండానే హిందూ ధర్మం మంట కలిసి పోయిందంటూ గగ్గోలు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు హిందువుల పవిత్ర దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను బిఆర్ నాయుడు దెబ్బతీస్తుంటే ఎందుకు మాట్లాడలేదని భాగ్యలక్ష్మి నిలదీశారు. దేవుడితో రాజకీయాలు చేసే నాయకులు హిందూ సంప్రదాయాలను మంటగలుపుతూ మహిళలతో అక్రమ సంబంధాలు కొనసాగిస్తున్న అలాంటి వ్యక్తినే టిటిడి చైర్మన్ గా కొనసాగించడం సిగ్గుచేటు అని ఆమె అన్నారు. కామ నాయుడుని కాపాడుకోవడం కోసం చంద్రబాబు నాయుడు శత విధాలా ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువులు అతి పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బిఆర్ నాయుడు అనర్హుడు అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై నిరసన వ్యక్తం అవుతున్న దానిపై కనీసం చంద్రబాబు నాయుడు గాని పవన్ కళ్యాణ్ గాని స్పందించ కపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏమీ జరగకుండానే జరిగిందని అబూత కల్పనలతో దేవాలయాల మెట్లన్నీ తుడిచేసిన పవన్ కళ్యాణ్ ఈరోజు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. రోజుకో ప్రెస్ మీట్ పెట్టి జగన్ ని తిట్టుకోవడమే పనిగా పెట్టుకునే చంద్రబాబు బిఆర్ నాయుడు ను ఎందుకు రక్షిస్తున్నారనీ భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ,యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్న దొర,వంజరి సీతారాం నాయుడు,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గబ్బడి శేఖర్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తెడబరికి సురేష్ కుమార్, స్టూడెంట్ వింగ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మజ్జి నాగ భూషణ్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టి అప్పాలు, అనంతగిరి ఎంపీపీ తెడబరికి మిథుల, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభసూర్యనారాయణ, మాజీ పీఏసిఎస్ చైర్మన్ లకే రామసత్యవతి వైఎస్ఆర్సిపి మహిళా నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండవరోజు ఎస్ఎస్సి పరీక్షల ప్రశాంతం: డిఈఓ కృష్ణరావు

**పాడేరు,మర్చి18, ప్రభాతవార్త:**
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కృష్ణారావు తెలిపారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు 99.48 శాతం హాజరు నమోదు అయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి (ఎస్ ఎస్ సి ) వార్షిక పరీక్షలు అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో కొనసాగుతున్నాయని అన్నారు. బుధవారం జరిగిన హిందీ (09హెచ్ ) పరీక్షకు సంబంధించి జిల్లా విద్యాశాఖ గణాంకాలను విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన నిఘా, కనీస సౌకర్యాల మధ్య పరీక్షలు నిర్వహించాడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 11,384 మంది విద్యార్థులకు గాను 11,325 మంది పరీక్షకు హాజరయ్యారు. కేవలం 59 మంది విద్యార్థులు మాత్ర మే వివిధ కారణాల వల్ల గైర్హాజరయ్యారని తెపారు. పోలవరం డివిజన్ పరిధిలో అత్యధికంగా 99.64 హాజరు నమోదు కావడం విశేషం. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పర్యవేక్షించయని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు.

## గంజాయి సరిహద్దు గ్రామాలలో ఆపరేషన్ వజ్రపహార్..

**గూడెంకొత్తవీధి, మార్చి 18 (ప్రభాతవార్త):**
గంజాయి నివారణకు చేపడుతున్న ఆపరేషన్ వజ్రప్రహర్ లో భాగంగా జీకేవీధి కొయ్యూరు మండలాల పోలీసులు సంయుక్తంగా సరిహద్దు గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అన్నవరం, కన్నవరం ప్రాంతాల్లో బుధవారం జికెవిధి సిఐ సుధాకర్ నేతృత్వంలో రెండు మండలాల ఎస్ఐలు బుధవారం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. 50 లీటర్ల సారా, పులుపు లభ్యమైనట్లు ఎస్సై సురేష్ తెలిపారు. పులుపు ని అక్కడే పారబోసమని తెలిపారు. గంజాయి, సారా ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. గ్రామాల్లో, ఇళ్లల్లో గంజాయి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- సామాజిక సేవలో ఆదివాసి గిరిజన సంఘం ముందంజ
- రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర

**హుకుంపేట, మార్చి 18, ప్రభాతవార్త**



మండలంలోని బూర్జ పంచాయతీ పరిధిలోని మజ్జివలస గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యంతో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఈ శిబిరాన్ని ఆదివాసి గిరిజన సంఘం, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమాలతో పాటు సామాజిక సేవలో కూడా సంఘం ముందంజలో ఉంటుందని తెలిపారు. ఆదివాసుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూనే వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరంలో విద్యాధికారి భాగ్యరాజు, వైద్య అధికారి రిషి ఆధ్వర్యంలో వైద్య బృందం కంటి పరీక్షలు, బీపీ, షుగర్, కేన్సర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. బూర్జ పంచాయతీతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన అనేక మంది రోగులు పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. రోగులు భారీ సంఖ్యలో హాజరై సేవలు పొందడంతో శిబిరానికి విశేష స్పందన లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎపిడెమిక్ సీజన్ దృష్ట్యా అల్లూరి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు వి. లక్ష్మణరావు, టి. కృష్ణరావు, పి. సోమన్న, బాలకృష్ణ, ఎంపీటీసీ మజ్జి హరి, వార్డు సభ్యుడు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సంతృప్తి స్థాయిని పెంచాలి: జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్:**

**పాడేరు,మర్చి18, ప్రభాతవార్త:**



జిల్లాలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (శిబిశిశీ) ద్వారా ప్రజల నుండి అందే వినతులపై అధికారులు అత్యంత వేగంగా స్పందించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ రెండు జిల్లాల అధికారులకు ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు పి.జి.ఆర్.ఎస్ (శిబిశిశీ) పరిష్కారంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకూడదని, గడువులోగా వాటిని పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు గడువు లోపు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. అలా అందించినప్పుడు ఐ.వి.ఆర్.ఎస్ (ఙశిశీ) కాల్స్‌పై అవగాహన ప్రభుత్వ సేవలు మరియు పథకాలపై ప్రజలకు మంచి అభిప్రాయాం ఉంటుందని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు నిర్ణిత గడువులోపు సమస్యను పరిష్కరించకపోతే, ప్రజల నుండి నెగిటివ్ ఫీడ్బ్యాక్ మాత్రమే వస్తుందని తెలిపారు. ప్రజాభిప్రాయంను సేకరించేందుకు వచ్చే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ప్రాధాన్యతను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలి. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ అల్లూరి మరియు పోలవరం జిల్లాల పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారులు,సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గ్రామాల్లో స్థాయిలో జరుగుతున్న రోడ్లు,మంచినీటి సదుపాయం,గృహ నిర్మాణ పనులు నిస్వార్థంతో గడువులోపు పనిచేసినప్పుడు ప్రజలలో సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రెండు జిల్లాల జాయింట్ కలెక్టర్స్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్స్, డిఆర్ఓలు,ఆర్డీవోలు, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ నోడల్ అధికారులు, మండల్ స్పెషల్ ఆఫీసర్లు, మండల తాసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

## చింతలవీధిలో ఘనంగా కొత్త అమావాస్య పండుగ వేడుకలు : శ్రీ నుకాలమ్మ తల్లి దర్శనానికి బారులు తీరిన భక్త జనం:

**పాడేరు,మార్చి18, ప్రభాతవార్త:**



కొత్త అమావాస్య పండుగ సందర్భంగా పాడేరు మండలం చింతలవీధి కొలువుదీరి ఉన్న శ్రీ నుకాలమ్మ తల్లి గుడికి బుదవారం భక్తులు అధిక సంఖ్యలో నుకాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఉద్యమం నుంచి నుకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కొత్త అమావాస్య సందర్భంగా మధ్యాహ్నం గమ్మవారి గుడివాడ ఆలయ నిర్వాహకులు భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది భక్తులు హాజరై శ్రీ నుకాలమ్మ తల్లి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## కొత్తాబు గ్రామంలో రైతన్న మీకోసం సాగులో ఆధునిక సాంకేతికతతోనే అధిక లాభాలు..

- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,మార్చి18, ప్రభాతవార్త:**



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, ఆధునిక సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర ఎ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పాడేరు మండలం, కొత్తభూ గ్రామంలో నిర్వహించిన ఖిరైతన్న మీకోసంఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతులకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. సాగులో అనుసరించాల్సిన పంచ సూత్రాల పై రైతులకు



వివరణాత్మక అవగాహన కల్పించారు. భూగర్భ జలాలను కాపాడుకుంటూ, తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు డ్రిప్ (బిందు సేద్యం) మరియు స్ప్రింక్లర్లను తప్పనిసరిగా వాడాలని సూచించారు. సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్‌లో మంచి ధర ఉన్న అవకాడో, నేరేడు, పనస, లిచీ వంటి ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. అలాగే కూరగాయల సాగు ద్వారా నిలకడైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయంలో కూలీల కొరతను అధిగమించేందుకు యంత్ర పరికరాలను వాడాలని, ముఖ్యంగా డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందుల పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని వివరించారు. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ వ్యవస్థ ద్వారా అన్ని సేవలు ఒకే యాప్‌లో లభిస్తాయని వెల్లడించారు. పండించిన పంటను నేరుగా అమ్మడం కంటే, వాటిని ప్రాసెస్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్కెట్ చేస్తే రైతులు గరిష్ట లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువుల లభ్యతతో పాటు మట్టి నమూనాల సేకరణ, ఆయిల్ పామ్, కోకో తోటల అభివృద్ధి మరియు ఉల్లి సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లేరి నీలకంఠం, గ్రామస్తులు రాగం బొంజన్న, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారులు,మండల వ్యవసాయ అధికారి వీఆర్ఏ శ్రీనివాస్, ఏ డి ఏ ప్రభాకర్ రావు, ఏ ఇ ఓ పార్వతి మరియు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి యమ్ కరుణాకర్ రావ్ .పశు సంవర్ధక శాఖ ఏ డి ఏ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత పరిరక్షణకే పోలీసు వ్యవస్థ

**డుంబ్రిగుడ: మార్చి:18:( ప్రభాతవార్త):**



సమాజంలో మహిళల భద్రత, బాల, బాలికల పరిరక్షణకే పోలీసు వ్యవస్థ కట్టుబడి ఉందని ఎస్సై సురేష్ అన్నారు. మండలంలోని నందివలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, సేటు నో డ్రగ్స్ విద్యార్థినిలతో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ గా4మెలిగి ఉన్నత చదువులను అధిరోహించడానికి ఆస్కారం కలుగుతుంది అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాపరాయి జలవిహారిలో ఉపాధిని కల్పించండి

**డుంబ్రిగుడ: మార్చి: 18:( ప్రభాతవార్త):**
పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో స్థానికులకు ఉపాధిని కల్పించాలని చాపరాయి జలవిహారి అభివృద్ధి సొసైటీ కోశాధికారి అరుణ్ రాజ్ డిమాండ్ చేశారు. పోతంగి పంచాయతీ ద్వారా చాపరాయి జలవిహారికి స్థానికుల ద్వారా నిర్వాహణ కొనసాగేదన్నారు 2023లో ఎకో టూరిజం ద్వారా ఐటీడీఏ చొరవ తీసుకుని అభివృద్ధి చేసిందన్నారు. 10 మంది నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు సర్పంచి నేతృత్వాన పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందన్నారు. 10మంది తో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. వీరిలో అప్పట్లో 5గురికి ఉపాధి కల్పించి మిగిలిన వారికి మొండి చూపడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా ఐటీడీఏ పీవో స్పందించి చాపరాయి జలవిహారిలో ఉపాధికల్పించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు.

# దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించిన చైర్మన్ సియ్యారి దొన్నుదొర

- ఉచిత ప్రయాణంతో ఆనందాన్ని వ్యక్తం చేసిన దివ్యాంగులు

**అరకులోయ, మార్చి 17, ప్రభాతవార్త :**
దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం దివ్యాంగుల శక్తి పథకాన్ని బుధవారం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్నుదొర, జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి చెట్టి చిరంజీవి, బిజెపి నాయకులు రామ్ చందర్ , దివ్యాంగులతో, ఆర్టీసీ అధికారులు తో కలిసి పచ్చ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. అనంతరం బస్సులో దివ్యాంగులతో కలిసి చైర్మన్ కొద్ది దూరం ప్రయాణించి వారి, సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ దివ్యాంగ శక్తి పథకం అమలుతో దివ్యాంగుల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే




ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. దివ్యాంగ శక్తి పథకం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కానప్పటికీ దివ్యాంగులకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు. దివ్యాంగుల సాధికారతకు, వారి భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్ డి సి నీలకంఠం, తహసీల్దారు కుమారస్వామి, ఆర్ ఐ శంకర రావు, ఏఎంసి చైర్మన్ బిబి లక్ష్మి , తెలుగుదేశం పార్టీ అరకులోయ మండల అధ్యక్షులు లైకోయి మహదేవ్, మాజీ అధ్యక్షులు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాజీ ఎంపీటీసీ కుమార్, టిడిపి పార్టీ నాయకులు కిల్లో శ్యాం, చందు పాడి, వెంకట్, నాగరాజు, మోహన్ దాసు, లక్ష్మీకాంత్, పాంగిరాజు , జనసేన పార్టీ నాయకులు మధుసూదన్, సమర్ధి నరేష్ , జనసేన పార్టీ వీర మహిళ దామరసింగ్ దివ్య, బి జె పి నాయకులు ఆర్టీసీ సిబ్బంది గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ముని్సపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో వివి రమణ..

**ఎలమంచిలి మార్చి 18 (ప్రభాతవార్త):** ముని్సపాలిటీ పాలకవర్గం గడువు ఈ నెల 17తో ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముని్సపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆటో జంక్షన్ ఆర్డీవో వివి రమణ ను నిర్మించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ముని్సపల్ కమిషనర్ ప్రసాద్ రాజు బుధవారం తెలిపారు. ప్రత్యేక అధికారిగా ఆర్డీవో రమణ బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు.



## స్టీల్ ప్లాంట్ భూమి పూజకు రండి..
## ప్రజలకు ఆహ్వానాలు అందిస్తున్న" కొప్పిశెట్టి" .!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** అత్యంత ప్రతిష్టాత్మకంగా అనకాపల్లి జిల్లా గర్వించదగ్గ కార్యక్రమాన్ని అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈనెల 23వ తేదీన జరిగే స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రావాలంటూ ప్రతి ఇంటికి రాజకీయాలకతీతంగా ఆహ్వానాలు అందిస్తున్నారు. ఈ మేరకు బుధవారం పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో అమలాపురం గ్రామం తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర హోంమంత్రి ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ స్వాగతం పలుకుతున్నారు. 2029 నాటికి స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి అవుతాయని సుమారు 80000 కోట్ల రూపాయలతో మొట్టమొదటిగా నిర్మిస్తున్నారని ఈ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర మంత్రులు వస్తున్నారని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగం కావాలని వెంకటేష్ వాళ్లకు వివరిస్తూ ఇంటింటికి పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, సూరకాసుల గోవింద్,ఏరిపల్లి అప్పలరాజు ఉన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు...

**ఎలమంచిలి ,మార్చి 18, (ప్రభాతవార్త):** పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసాయి. ఫిబ్రవరి 23న మొదటి సంవత్సరం, 24 రెండవ సంవత్సరం పరీక్షలు మొదలే మార్చి 17న మొదటి సంవత్సరం, 18 రెండవ సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషాలకు అవధులు లేకుండా పోయింది. స్నేహితులు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.



## బాధితుల కుటుంబానికి సీఎం సహాయనిధి అందజేత

**అగనంపూడి ప్రభాతవార్త** జీవీఎంసీ 85వ వార్డు దొంకాడ గ్రామానికి చెందిన అట్టా అచి యమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబానికి 1,13 వేల 350 రూపాయలు సీఎం సహాయం నిధి చిక్కును 85 వార్డు అధ్యక్షుడు కర్రి దశాంధ్ర మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బాధితురాల చెక్కును తీసుకొచ్చారని. వారికి అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విందుల రాజు, నూకరాజు, బొబ్బరి పెంటరావు ఎల్లపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**చోడవరం, మార్చి 18, (ప్రభాతవార్త):** కొత్త అమావాస్య సందర్భంగా చోడవరంలో బుధవారం జరిగిన శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయన్ని స్వాగతించి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో గల అనేకమంది భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాద స్వీకరించి మొక్కులు చెల్లించారు. జాతర సందర్భంగా పట్టణ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.



## చోడవరంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**చోడవరం, మార్చి 18, (ప్రభాతవార్త):** రావికమ్మత ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్.పి.పి., గాడి కాసులమ్మ, మహిళా సర్పంచ్ లను ,ఎమ్.పి.టీ. సిలను మహిళా ఉద్యోగులను స్థానిక ఎమ్మెల్యే కె. యస్. ఎన్. రాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, వారికి కేటాయించిన పథకాలు అన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.అలాగే సి. డి. పి. ఒ, వి మంగ తాయారు మాటాడుతూ ఐ సి డి యస్ నుండి అందించే సేవలన్నీ సక్రమంగా ఉపయోగించుకోవాలని చెప్పారు. అనకాపల్లి డి. ఎమ్. సి, మేరీ సువార్త వన్ స్టాప్ సెంటర్ డి. సి. పి. యు ఆధ్వర్యంలో చేపట్టి కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.పి.డి.ఓ.,పి.వి. ఎన్ ఆంజనేయులు , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్య దీపిక ,అంగన్వాడి సూపర్వైజర్లు శాంతి ప్రియ అంగన్వాడీ కార్యకర్తలు, వన్ స్టాప్ సెంటర్ నుండి, డి. సి. పి. యు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



## తాకాశి వీధి నూకాంబిక నిదర్శించుకున్న మంత్రులు

**అనకాపల్లి, ప్రభాతవార్త** అనకాపల్లి తాకాశి వీధి పుట్టలో స్వయంభూగా వెలసిన నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం సందర్భంగా బుధవారం రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాశి రాజేష్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాశి కిషోర్ , తాకాసి కన్నబాబు (చిన్ని) , హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతీ బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, తాకాశి వీధి పెద్దలు, తాకాశి సత్యం దొర, తాకాశి నాగేశ్వరరావు, తాకాశి విశ్వేశ్వరరావు, అదట రమణబాబు, తాటి రామకృష్ణ, శ్రీరామదాసు గోవిందరావు, పలక చంటి, కారుకుండి కన్నారావు, ఉత్సవ కమిటీ మెంబర్స్, పాల్గొన్నారు.



## ఉగాదికి "దార్ల రవి" ప్రత్యేకత.!

(నక్కపల్లి, ప్రభాతవార్త )ఉగాది సంధర్భముగా కలశంతో మామిడి, కోయిల, ఉగాది పేరుతో శుభాకాంక్షల తెలియజేస్తూ మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు కు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కతో తయారీ చేశాను. దీనిని తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టింది అని రవి తెలిపారు.






# అవంతికి యూనివర్సిటీ స్థాయి: స్పీకర్ అయ్యన్న



**మాకవరపాలెం మార్చి 18 (ప్రభాతవార్త :** అవంతి ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీగా రూపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక అవంతి ఇంజన్ కళాశాల 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం జరిగింది. సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవంతి విద్యాసంస్థల పనితీరును అభినందించారు. మాకవరపాలెం లో అవంతి ఇంజనీరింగ్ కళాశాల గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు రూరల్ ప్రాంత విద్యార్థి విద్యార్థులకు ఉన్నత చదువులు అందుబాటులో తీసుకొచ్చారని సందర్భంగా కళాశాల చైర్మన్ మొత్తంశెట్టి శ్రీనివాసరావును అభినందించారు. మాకవరపాలెంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు 200లో 25 సంవత్సరాల క్రితం తానే ఇంకిస్థాపన చేశానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో తానే పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 10,500 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు తయారుచేసిన అవంతి విద్యాసంస్థలను ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అవంతి యూనివర్సిటీగా రూపొందించాలన్న శ్రీనివాసరావు ఆశయానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని అయ్యన్న అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో విద్యాపరంగా అభివృద్ధి చెందాలని తన ఆకాంక్షను దీనిలో భాగంగానే పాలిటెక్నిక్,డిగ్రీ,ఇంజనీరింగ్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రతి ఇంటిలో పిల్లలతోపాటు తల్లిదండ్రులు తెలుగు భాషలోనే మాట్లాడాలని తెలుగులో ఉన్న మధురాన్ని ఆస్వాదించాలని అయ్యన్న హేతువు పలికారు. మమ్మీ,డాడీలు మానుకొని అమ్మా,నాన్న అన్నా తమ్ముడు అక్క చెల్లి అనే పదాలలోని మధురాన్ని పిల్లలు అర్థం చేసుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్యం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అవంతి ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించి దినదిన అభివృద్ధి చెందిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలన్న సంతృప్తి తనకు మిగిలింది అన్నారు. అయ్యన్నపాత్రుడు ఆశీస్సులతో అవంతి యూనివర్సిటీ సాయికి ఎదగాలన్నదే తన ఆశయం అన్నారు. కార్యక్రమంలో జేఎన్టీయూ విజయనగరం వైస్ ఛాన్సలర్ వివి సుబ్బారావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఈ ప్రాంత వాళ్లకి అందించాలని ఉద్దేశంతోనే జేఎన్టీయూ విజయనగరం స్థాపించడం జరిగిందన్నారు. విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఉపాధికి ప్రత్యేక వెబ్సైటు తయారు చేశామని ఉద్యోగ కావాలనుకునేవారు విద్యార్హతతో పాటు సెట్ లో నమోదు చేసుకుంటే అర్హతను బట్టి ఉద్యోగం కల్పించే ఏర్పాటు చేస్తామన్నారు. అనకాపల్లి జిల్లా పరిశ్రమల అధికారి పి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 142 పరిశ్రమలు ఉన్నాయని ఉద్యోగం ఆశించే వారికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇంకా పెళ్లి జిల్లా కేంద్రంగా మరిన్ని భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. యువత విన్నూ నూతన ఆలోచన విధానంతో ముందుకు వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 నుంచి 75 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించి, ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి.మోహన్ రావు అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్సరాలుగా వివిధ దశలలో సాధించిన విజయాలను సభ ముందు ఉంచారు. అన్ని కోర్సులు ఏర్పాటు చేయడంతో పాటు స్వయం ప్రతిపత్తి సాధించిన అవంతి మాకవరపాలెం గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకులను విద్యాపరంగా సాంకేతిక ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రావణి ఫిషింగ్ సర్వీస్ విశాఖపట్నం ఎండి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. టాటా కన్సల్టెన్సీ హెచ్ ఓ ఈ ఏ డాక్టర్ రామరాజు పూసపాటి మాట్లాడుతూ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంకేతికతతో ముందుకు సాగితే విజయం తధ్యమన్నారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఐపీఎల్ తరహాలో అవంతిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో పాటు 10జట్లు మధ్య 75 పోటీలు జరిగినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పొందిన జట్టుకు స్పీకర్ అయిన చేతుల మీదుగా ట్రోఫీ క్రీడాకారులకు అందజేశారు. అవంతి రజితోత్సవ వేడుకల పురస్కరించుకొని అగ్ని విద్యార్థులకు వాలీబాల్ కోకో త్రో బాల్ వంటి పోటీ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రముఖ తెలుగు నేపథ్య గాయకులు కుమారి లిప్సిక, శ్రీ ధనుంజయ్ ఎవరైనా పాటలతో యువతను ఉర్ర తొలగించారు. కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ ఎం వి ఎస్ నందీప్, జనరల్ సెక్రటరీ ప్రియాంక, డైరెక్టర్ శ్రావణ్ కుమార్ అధిక సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చోడవరం,మార్చి 18, ప్రభాతవార్త** దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇంద్రధనుస్సు పథకం ప్రవేశపెట్టిందని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. బుధవారం సాయంత్రం చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆయన "దివ్యాంగ శక్తి (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో చోడవరం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో నూకాలమ్మతల్లి పండగ జాతర

**గొలుగొండ మార్చి 18, ప్రభాతవార్త** కొత్త అమావాస్య సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం గ్రామాల్లో ఘనంగా జరిగింది. గ్రామస్తులంతా ఒక తల్లి చెట్టు ఏర్పాటు చేసుకొని చెట్టు వద్ద శుద్ధిచేసి అమ్మవారిని ప్రతిష్టించి, ప్రదక్షిణలు చేసి ముక్కులు సమర్పించి కానుకలు అందజేశారు. మరికొన్ని గ్రామాల్లో గుళ్ళ వద్ద అమ్మవారి పండగ దప్పులు స్మతలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఉగాదికి ముందు వచ్చే నూకాలమ్మ తల్లి అమ్మవారి పండగ జాతర మహోత్సవ ప్రజలంతా జరుపుకుంటున్నారు. లింగంపేట నూకాలమ్మ తల్లి పండగ ఈ సాయంత్రం సంబరంతో అమ్మవారిని చేరుతుంది. అంతకుముందే గ్రామాల్లో అమ్మవారి పండగ జరగడం ఆనవాయితీ. లింగంపేటలో తొమ్మిది రోజులు పాటు నూకాలమ్మ అమ్మవారి ఈత మహోత్సవం కనుల పండుగగా వైభవంగా జరుగుతుంది.



## వాసవి యూత్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చోడవరం, మార్చి 18, (ప్రభాతవార్త):** కొత్త అమావాస్య సందర్భంగా చోడవరం నూకాలమ్మ అమ్మవారి దేవాలయం వద్ద బుధవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. చోడవరం వాసవి యూత్ క్లబ్ సభ్యులైన ఆదిత్య ట్రేడింగ్ కంపెనీ ఉప్పల కిరణ్, ముమ్మిడి శెట్టి గుప్తా ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పాల్గొని ప్రసాదం భక్తులకు అందజేశారు. ఎప్పటికప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవి యూత్ క్లబ్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ 2 నాళం మూర్తి సత్యవరపు శ్రీను,ఫాస్ట్ ప్రెసిడెంట్స్, డైరెక్టర్లు, క్లబ్ మెంబర్స్ ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ , సెక్రటరీ పచ్చి గొల్ల నాగేశ్వరరావు,ట్రెజరర్ మెల్లూరి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూకాంబికా అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి

*- 15 కోట్ల వ్యయంతో అద్భుతంగా నూతన ఆలయ నిర్మాణం*

*- రాష్ట్ర పండుగగా నూకాంబికా అమ్మవారి జాతర..*

*- జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర..*

**అనకాపల్లి, మార్చి 18; (ప్రభాతవార్త)** ఉత్తరాంధ్రవాసుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంభిక అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎంపి డాక్టర్ సి ఎం రమేష్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రభుత్వం తరపున నూకాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర. స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ సుమారు రూ.15 కోట్ల వ్యయంతో నూతన ఆలయ నిర్మాణ చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఘనకీర్తి కలిగిన అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో పాటుగా నేడు తొలి అమావాస్య సందర్భంగా నిర్వహించే జాతరలో పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పండుగగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు నేడు అధికారికంగా జాతర నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన అధికారులందరికి అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలవాలి. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషికి అమ్మవారి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎల్.సుధారాణి, ఆలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీధర్, ఆలయ చైర్మన్ నాగ శ్రీను, రాష్ట్ర గృహ నిర్మాణ, గవర, అర్బన్ ఫైనాన్, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, మళ్ల సురేంద్ర, పీలా గోవింద సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వరరావు, టీడీపీ సీనియర్ నేత దాడి రత్నాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కొత్త ఎల్లవరంలో ముగ్గురు పిల్లలు అక్కున చేర్చుకున్న ఐసిడిఎస్

**గొలుగొండ మార్చి 18, ప్రభాతవార్త** మండలంలో కొత్త ఎల్లవరం గ్రామపంచాయతీలో ముగ్గురు పిల్లలను ఐసిడిఎస్ అధికారులు హక్కును చేర్చుకున్నారు. వివరాల్లోకెళ్తే కొత్త అల్లవరం గ్రామానికి చెందిన పైల పెద్ది నాయుడు, లక్ష్మి దంపతులకు ముగ్గురు పిల్లలు, తోపాటు మరో పసికందు సంతానం. ఇటీవలే పిల్లల తల్లి లక్ష్మి ఈ నెల 17న మృతి చెందింది. దీంతో పిల్లల తండ్రి జులాయిగా తిరుగుతూ పిల్లల ఆదరణ చూడకపోవడంతో గ్రామ సర్పంచ్ కొల్లు రాంబాబు ఐసిడిఎస్ అధికారులకు విషయాన్ని చేరవేశారు. లక్ష్మికి మొదటి కాన్పులో ముగ్గురు పిల్లలు, రెండో కాన్పులో మరో బాబు జన్మనిచ్చిందని, ముగ్గురు పిల్లలను జిల్లా కేంద్రం అనకాపల్లి లో ఉన్న శిశు సంరక్షణ కేంద్రానికి గ్రామ పెద్దలు, తండ్రి ఆమోదంతో తరలిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ తెలిపారు. బాబు నెలలు కావడంతో ప్రస్తుతం ఎవరైనా దత్తత తీసుకునే అవకాశం ఉందని అటువంటి వారు ఉంటే సంప్రదించాలని కోరారు. గ్రామ పెద్దలు కొల్లు రాంబాబు, మండల ఐ టీడీపీ ఇన్చార్జ్ కొల్లు గణేష్, తండ్రి సమక్షంలో ఐసిడిఎస్ అధికారులకు పిల్లలను అప్పగించారు. కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## మూతబడిన పెట్రోల్ బంక్ పున ప్రారంభం..

**గూడెంకొత్తవీధి,మార్చి 18 (ప్రభాతవార్త ):** గత వారం రోజులుగా మూతపడిన గూడెం కొత్త వీధి పెట్రోల్ బంక్ ఎట్టకేలకు తెరుచుకుంది. బుధవారం రాత్రి నుంచి బంకు సూపరిండెంట్ జుర్ర శ్రీనివాసరావు విక్రయాలను పున ప్రారంభించారు. గిరిజన సహకార సంస్థ, పాడేరు ఐటిడిఏ సంయుక్తంగా జీకే వీధిలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకు హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ ఇంధనాన్ని సరఫరా చేస్తోంది. అయితే ఆ సంస్థకురూ. 25 లక్షలు బకాయి ఉండడంతో ఆ సంస్థ ఇంధనం సరఫరాను నిలిపివేసింది. దీంతో వారం రోజుల కిందట పెట్రోల్ బంక్ మూతపడింది. వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు పత్రికల్లో ప్రచురితం కావడంతో జిసిసి చింతపల్లి డి ఎం సింహాచలం, జీకే వీధి బ్రాంచ్ మేనేజర్ రాజబాబు, బంక్ సూపర్వైజర్ శ్రీనివాసరావులు మళ్లీ బంకు తెరిచేలా చర్యలు చేపట్టారు. బకాయి నిధులను హెచ్పి సంస్థకు చెల్లించడంతో బుధవారం సాయంత్రం ఇంధన ట్యాంకర్ ను పంపించారు. దీంతో బుధవారం రాత్రి 7 గంటల నుంచి పెట్రోల్ డీజిల్ విక్రయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బంక్ సిబ్బంది ముక్కలి గిరి, లకే రామచంద్రుడు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సభను జయప్రదం చేద్దాం ..
### - బాధ్యతగా ప్రతి ఒక్కరం పని చేద్దాం: జడ్పీ సీఈవో

**(నక్కపల్లి, ప్రభాతవార్త)** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి కేంద్రంగా ఈ నెల 23వ తేదీన ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని జయప్రదం చేసే విషయంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పి సీఈవో నారాయణమూర్తి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో సమావేశమై చర్చించారు. అన్ని గ్రామాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేయాలని ఎక్కడ పారిశుధ్యం లోపించకూడదని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఎదురు కాకూడదని పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సభకు సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను సీఈఓ నేరుగా పరిశీలించారు. ఆయనతో పాటు మండల స్థాయి అధికారులు దెందుకూరి సీతారామరాజు, చలపతిరావు ,ఏపిఎం శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, కార్యదర్శులు జయప్రకాష్ ,పివిపి రాజశేఖర్ ,సర్పంచ్ ప్రగడ వీరబాబు ఉన్నారు.



## నూకాలమ్మ సంబరాల్లో వైకాపా నేతలు ..కళాకారులకు అభినందనలు.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)** కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ సంబరాల్లో వైకాపా నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,ఉప సర్పంచ్ రాజు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, వైకాపా నాయకులు గొర్ల గోవిందు, తల్లా భార్గవ్ ,గొడుగులు బంగారు రాజు, కొలనాటి దుర్గాప్రసాద్, అల్లాడ కొండబాబు ముద్ద శ్రీనివాసరావు ,చిరంజీవి ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు లంక శ్రీనివాసరావు లతోపాటు పట్టణానికి చెందిన పలువురు దర్శించుకున్నారు.



## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఆహ్వాన పత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు

**పాయకరావుపేట మార్చి 18 (ప్రభాతవార్త):** పాయకరావుపేట పట్టణంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీన నక్కపల్లి మండలంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు సంబంధించి ఆటో పై ప్రచారం ప్రారంభించి ఆహ్వాన పత్రాలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చంచలపు ప్రదీప్, పట్టణ టిడిపి అధ్యక్షుడు యాళ్ల వరహాలు బాబు, పెద్దిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, దువ్వు శ్రీనివాస్ యాదవ్, గొల్లపల్లి నాగు, బోడపాటి శ్రీను, మహేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు

19 -3 pg 9.qxd:19 -3 pg 9.qxd 1/1/02 5:58 AM Page 1



## వసంతోదయం

సృ ష్టికి పు నా ది
యుగ యుగాలకు ఆది
తెలుగు వారి ఉగాది
ప్రకృతి చైతన్యానికి ఆరంభం
అందుకే ఉగాదికి
ఇంత సంబరం
చిగురింపజేసే హృదయాలలో
సరికొత్త ఆశలు
సంతోషపు పూరేకులు
హరితవర్ణ శోభితమై..
ఆహ్లాదభరతమై...
కొత్త ఆశలతో...
కొత్త కోర్కెలతో..
అలరించే వసంత మాసం
నవజీవనానికి పునాది
ఆ శుభ ముహూర్తమే ఉగాది

- కాయల నాగేంద్ర,



## ఉగాది పచ్చడి..

**కావలసినవి పదార్థాలు :** కొత్త చింతపండు- కొద్దిగా, వేపపూత-తగినంత, తురిమిన కొత్త బెల్లం-సరిపడినంత, చిన్న తరగిన మామిడికాయ ముక్కలు కొద్దిగా, నీళ్లు - ఒక లీటరు.

**తయారు చేసే విధానం :** చింతపండులో గింజలు, నార లేకుండా శుభ్రం చేసి కొద్దిసేపు ఓ గిన్నెలో నానబెట్టాలి. ముందుగా వేపపూతను నీటిలో పోసి కడగాలి. మామిడి ముక్కలు, బెల్లం తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ఓ పాత్రలో చల్లటి నీటిని తీసుకోవాలి. అందులో సిద్ధంగా వుంచుకున్న చింతపండు రసం, బెల్లంతురుము, మామిడిముక్కలు వేయాలి. తరువాత కొద్దిగా వేపపూత వేయాలి. పడీ పడనట్లుగా చిటెడు ఉప్పు వేసి బాగా కలిపితే బెల్లం తురుము కరిగి ఉగాది పచనచడి తయారువుతుంది. తాగే సమయంలో ఒకద్దిమంది పుట్నాలపప్పు వేసుకుంటారు. మరికొంతమంది చెరకుముక్కలు, కొబ్బరి పొడి, పండుముక్కలు కలుపుకుంటారు.

## బొబ్బట్లు



**కావలసిన పదార్థాలు :** మైదా-అరకిలో, పచ్చి సోనగపప్పు- పావు కిలో, బెల్లం-పావు కిలో, యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - సరిపడినంత.

**తయారు చేసే విధానం :** మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. మైదా పిండిలో సరి పడినన్ని నీళ్లు పోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగ వంపేయాలి. ఈ పప్పులో బెల్లం తరుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలపిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా తీసుకొని రెడీ చేసి పెట్టు కున్న సెనగపప్పు ముద్దని మధ్యలో పెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతీలా చేసి పెనంపై నెయ్యి వేసి కాల్చాలి.

## మామిడి బజ్జీలు



**కావల్సినవి :** బియ్యపిండి- కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము- అరకప్పు, ఉల్లిపాయలు- అర కప్పు, ఉల్లికాడలు- అరకప్పు, కొత్తిమతీర-పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు- టేముల్‌స్పూను, పుదీనా- టేముల్ స్పూను, అల్లం- అంగుళం ముక్క, వెల్లుల్లి- రెండు రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి-ఒకటి బేకింగ్‌సోడా- చిటికెడు, వాము-పావు టీస్పూను, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా,ఉప్పు తగినంత, **తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలనినంటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్లు పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చిన సైజులో బజ్జీల్లా వేతసుకొని వేయించుకోవాలి. □

## కౌన్సెలింగ్ ద్వారా కొందరిని మార్చలేము !

వ్యథ

**ప్రశ్న :** నా భర్త బాగా చదువుకుని ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్నారు..ఆయన ప్రవర్తనలో కొన్ని లోపాలు ఉన్నాయి. నన్ను ఒక బానిసలా చూస్తారు. నాతో పాటు ఇతర మహిళల శీలాన్ని కూడా అనుమానిస్తుంటారు. తనను తాను చాలా గొప్పగా భావిస్తారు. ఎదురు చెప్పినా సహించరు. నేను యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాను. మాకు ఒకటే అమ్మాయి. ఆమె ఇంటర్ చదువుతోంది. ఆమెపై కూడా అనవసర అనుమానాలు పెంచుకుని కఠినమైన నియమాలు పెడుతున్నారు. దీనివల్ల ఆమె కూడా తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతోంది.ఇలాంటి వ్యక్తిని కౌన్సెలింగ్ ద్వారా మార్చడం సాధ్యమా? - ఒక సోదరి, తిరుపతి

**జవాబు:** మనుషుల ఆలోచనలు, ప్రవర్తనలను మార్చడంలో కౌన్సెలింగ్ ప్రభావవంతమైన పద్ధతి. అయితే ప్రతి వ్యక్తిని పూర్తిగా మార్చడం ఎప్పుడూ సాధ్యం కాదు. ఎందుకంటే కొంతమంది వ్యక్తుల వ్యక్తిత్వ లక్షణాలు చాలా గట్టిగా ఏర్పడి పోతాయి. చిన్ననాటి అనుభవాలు, కుటుంబ వాతావరణం, వ్యక్తిగత నమ్మకాలు, అలవాట్లు కలిసి ఒక వ్యక్తి స్వభావాన్ని నిర్మిస్తాయి. సైకాలజిస్టుల అనుభవం ప్రకారం కొన్ని రకాల వ్యక్తులను మార్చడం చాలా కష్టం. ఉదాహరణకు అహంకార వ్యక్తిత్వం ఉన్న వారు తామే గొప్పవాళ్లమని నమ్ముతారు. తమ తప్పులను ఒప్పుకోరు. ఇతరులను తక్కువగా చూస్తారు. విమర్శను సహించలేరు. అసాంఘిక వ్యక్తిత్వం స్వభావం ఉన్న వ్యక్తులు ఇతరుల భావాలను పట్టించుకోరు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం, హింసాత్మక ప్రవర్తన అలవాటుగా ఉంటుంది. తమ చర్యలకు పశ్చాత్తాపం కూడా చూపరు. అనుమాన వ్యక్తిత్వం కలిగివారిలో అనుమానం ఎక్కువగా ఉంటుంది. ఇతరులపై నమ్మకం ఉండదు,. చిన్న విషయాన్ని కూడా కుట్రగా భావించే స్వభావం ఉంటుంది. సంకుచిత అభిప్రాయాలు ఉన్న వ్యక్తులు తమ అభిప్రాయం మాత్రమే సరైందని భావిస్తారు. కొత్త ఆలోచనలను అంగీకరించరు. ఇతరుల మాట వినరు. బాధ్యతా రహిత స్వభావులు తమ తప్పులకు ఇతరులనే బాధ్యుల్ని చేస్తారు. సమస్యలకు తాము కారణమని అంగీకరించరు. మారడానికి ప్రయత్నం చేయరు. ఇలాంటి వ్యక్తులను వారి సమ్మతి లేకుండా మార్చడం చాలా కష్టం. ఎందుకంటే మొదట వారు తమలో సమస్య ఉందని ఒప్పుకోరు. రెండవది మారాలనే ఆసక్తి ఉండదు. మారాలనే కోరిక లేకపోతే ప్రపంచంలో ఉన్న ఉత్తమ సైకాలజిస్టు కూడా వారిని మార్చలేరు. సమాజంలో అనేక కుటుంబ సమస్యలకు వ్యక్తిత్వ లక్షణాలే కారణమవుతుంటాయి. అందుకే ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి మారడానికి సిద్ధంగా ఉండాలి. స్వీయ అవగాహన ఉన్నప్పుడు మాత్రమే నిజమైన మార్పు ప్రారంభమవుతుంది. కాబట్టి మీరు ఆయనతో వ్యవహరించేటప్పుడు మెలుకువగా ఉండడం, అవసరమైతే కుటుంబ కౌన్సెలింగ్ ప్రయత్నించడం మంచిది.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది

తెలుగు సంస్కృతిలో కాలగణన అనేది కేవలం అంకెలు కాదు, అది ఒక నిరంతర ప్రవాహం. మన తెలుగు పంచాంగం ప్రకారం 60 సంవత్సరాల చక్రం ఉంటుంది. అందులో 40వ సంవత్సరమే 'పరాభవ'. 'పరాభవ' అంటే లోక రీత్యా 'అవమానం' అనే అర్థం స్ఫురించినప్పటికీ, ఆధ్యాత్మికంగా ఇది అహంకారాన్ని పారద్రోలి, వినయాన్ని ప్రసాదించే కాలం అని అర్థం. ఉగాది అంటే 'యుగము' + 'ఆది'. బ్రహ్మదేవుడు చైత్ర శుద్ధ పాడ్యమినాడు సూర్యోదయ సమయంలో సృష్టిని ప్రారంభిం 'చాడని 'చతుర్వర్గ చింతామణి' వంటి గ్రంథాలు చెబుతున్నాయి. వేదాలను దొంగిలించిన సోమకాసురుడిని సంహరించి, మత్స్యావతారంలో ఉన్న విష్ణుమూర్తి తిరిగి బ్రహ్మకు వేదాలను అప్పగించింది ఉగాది రోజే. విక్రమాదిత్యుని విజయం తర్వాత శాలివాహన శకం ఈ రోజు నుండే ప్రారంభమైంది. అందుకే దీనిని చైత్ర శుక్ల ప్రతిపద ('ప్రతిపద' అంటే మొదటిది లేదా తొలి అడుగు అని అర్థం. తిథి పరంగా ఆలోచిస్తే ప్రతి పక్షంలో వచ్చే మొదటి తిథిని 'ప్రతిపద' అం టారు. దీనినే వాడుక భాషలో మనం 'పాడ్యమి' అని పిలుస్తాము.)అని కూడా అంటారు. పరాభవ నామ సంవత్సర విశిష్టత గురించి తెలుసుకుం దాం. ప్రతి ఉగాదికి ఒక పేరు ఉంటుంది. ఈ 60 సంవత్సరాల పేర్లకు ఒక్కో అర్థం ఉంది. 'పరాభవ సంవత్సరంలో జన్మించిన వారు లేదా ఈ కాలంలో జీవించే వారు పట్టుదల కలిగి ఉంటారని, ఆధ్యాత్మిక చింతన ఎక్కువగా ఉం టుందని జ్యోతిష్య శాస్త్రం చెబుతోంది. ఈ ఏడాది వానలు, పంటలు ఎలా ఉంటాయో పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకోవడం ఆనవాయితీ. పరాభవ నామ సంవత్సరంలో లోక కల్యాణం కోసం శాంతి పూజలు నిర్వహించడం శుభకరం. ఉగాది పచ్చడి కేవలం రుచి కోసం చేసేది కాదు. ఇది మానవ జీవితంలోని ఆరు ప్రధాన రుచుల సమ్మేళనం మరియు ఆరోగ్య ప్రదాయిని . తీపి కొత్త బెల్లం సుఖ సంతోషాలు మధుర స్మృతులు. పులుపు చింతపండు నేర్పుగా వ్యవహరించాల్సిన చిక్కు ముడులు. చేదు వేపపూత అనుకోకుండా వచ్చే కష్టాలు, సవాళ్లు. ఉప్పు ఉప్పు జీవితం రుచికరం గా ఉండటానికి కావాల్సిన ఉత్సాహాన్ని స్తుంది. కారం పచ్చిమిర్చి ఆవేశం, కోపం, పౌరుషాల మిళితం. వగరు లేత మామిడి కొత్తదనానికి చిహ్నం, ఆశ్చర్యకర మైన మార్పులు. ఈ ఉగాది పచ్చడిలో ఆరోగ్య రహస్యాలు కూడా దాగి ఉన్నాయి. వసంత కాలంలో శరీరంలో 'వాత, పిత్త, కఫ' దోషాలు సమతుల్యంగా ఉండవు. వేప పూత రక్తశుద్ధిని చేస్తుంది, చింతపండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, బెల్లం శక్తిని ఇస్తుంది. ఇదొక సహజ సిద్ధమైన 'డీటాక్స్' పానీయం. పంచాంగ శ్రవణం కాల జ్ఞానాన్ని ఎలా సూచిస్తుందో తెలుసుకుందాం. ఉగాది నాడు కొత్త పంచాంగాన్ని పూజించి, పండితుల ద్వారా వినడం అత్యంత ముఖ్యం. ఇందులో ఐదు భాగాలు (తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు) ఉంటాయి. ఆదాయ వ్యయాలు ప్రతి రాశి వారికి ఈ ఏడాది ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేస్తారు. రాజ పూజ్యం అవమానాల సామాజిక హోదా ఎలా ఉంటుందో వివరిస్తారు. లోక రీతి దేశంలో వర్ష పాతం, రాజకీయ మార్పులు, వ్యాధుల ప్రబలత వంటి అంశాలను ముందుగానే అంచనా వేస్తారు. ఇతర రాష్ట్రాలలో వైవిధ్య భరితంగా ఎలా చేస్తారు. భారతదేశం అంతటా ఈ నూతన సంవత్సర వేడుకలు వివిధ రూపాల్లో జరుగుతాయి. మహారాష్ట్రలో గుడి పడ్వా అని చేస్తారు. వీరు ఇంటి ముందు 'గుడి' అంటే విజయ కేతనం ఎగురవేస్తారు. సింధీలు 'చేతీ చాంద్' అని చేస్తారు. వరుణ దేవుని ఆరాధిస్తూ ఈ పండుగ జరుపుకుంటారు. మణిపూర్‌లో 'సజీబు నోంగ్మా పాన్బాకొండ' పేరుతొ చేస్తారు. ఈరోజు దేవతలను పూజిస్తారు. ఇండోనేషియాలో 'బాలి' అని చేస్తారు. అక్కడ కూడా 'న్యేపి' పేరుతో మౌనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. ఇలా వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల సాంప్రదాయ పద్ధతుల్లో ఉగాది పండుగను జరుపుకుంటారు. ఇప్పుడు పూజా విధానం గురించి తెలుసుకుందాం. అభ్యంగన స్నానం అంటే నువ్వుల నూనె రాసుకుని తలస్నానం చేయడం వల్ల లక్ష్మీ ్రదేవి కటాక్షం కలుగుతుందని నమ్మకంతో ఉదయాన్నే తలస్నానం చేస్తారు. ఇంటి ద్వారాలకు మామిడి ఆకులు, వేప కొమ్మలతో తోరణాలు కట్టడం వల్ల గాలి శుద్ధి అవుతుంది, దుష్టశక్తులు రాకుండా ఉంటాయని ఇంటి గుమ్మాలను తోరణాలతో అలంకరిస్తారు. షోడశోపచార పూజ చేస్తారు. అంటే ఇష్ట దైవానికి ధూప, దీప, నైవేద్యాలు (ముఖ్యంగా ఉగాది పచ్చడి,బొబ్బట్లు) సమర్పిస్తారు. పితృదేవతలను స్మరించుకోవడం కూడా కొన్ని ప్రాంతాల్లో ఆచారంగా ఉంది. సామాజిక కోణంలో ఆలోచిస్తే అనేక ప్రాంతాలలో, దేవాలయాల్లో కవి సమ్మేళనాలు జరుగుతాయి. తెలుగు సాహిత్యంలో ఉగాదికి ప్రత్యేక స్థానం ఉంది. పూర్వం రాజుల కాలం నుండి నేటి వరకు ఉగాది నాడు కవి సమ్మేళనాలు నిర్వహించడం ఆనవాయితీ. ప్రకృతిని వర్ణిస్తూ, సమాజంలోని మార్పులను ఎండగడుతూ కవులు తమ కవిత్వాన్ని వినిపిస్తారు. ఇది అక్షరానికి, మేధస్సుకు ఇచ్చే గొప్ప గౌరవం. కవులకు సత్కారం కూడా చేస్తారు. పరాభవనామ సంవత్సరం పరివర్తనకు నాంది పలుకుతూ మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. పేరులో పరాభవం ఉన్నా, అది మనలోని దుర్గుణాలకు పరాభవం కలగాలని, సద్గుణాలు విజయం సాధించాలని కోరుకోవాలి. కొత్త చిగురులా పాత జ్ఞాపకాలను వదిలేసి, కొత్త ఆశలతో జీవితాన్ని ప్రారంభించ డమే ఉగాది పండుగ యొక్క పరమార్థం. ఈ పరాభవ నామ సంవత్సరంలో పరాభవాలు యుద్ధాలు అశాంతిలు అన్నీ తొలగిపోయి మనందరికీ విజయాలు కలగాలని కోరుకుంటూ స్నేహితులందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపేలు

- పింగళి భాగ్యలక్ష్మి








## పూజకి ముస్తాబు

ప్రతి పండక్కి పూజగదికి చేసే అలంకరణే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఉగాది రోజున కూడా దీన్ని కొన సాగిస్తుంటాం. ఉదయాన్నే చక్కగా తల స్నానం చేసిన తర్వాత పూజ గదిని శుభ్రం చేసి ముగ్గులు వేయాలి. ఆపై దేవుడి విగ్రహాలను శుభ్రం చేసి.. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం గది గుమ్మానికి పచ్చటి మామిడాకులు కట్టి, పూలదండలతో అలంకరించాలి. ఇందులోనూ కాస్త వైవిధ్యం కోరుకునే వారు పూలు, మామిడాకులు కలిపి సరికొత్తగా లభిస్తున్న తోరణా లను ఇంటి గుమ్మానికి, పూజ గది గుమ్మానికి వేలాడదీస్తే పండగ శోభ ఉట్టిపడుతుంది. రాత్రిపూట శోభా యమానంగా కనిపించ డానికి, చిన్న చిన్నఫ్లోరసెంట్ బల్బులను కూడా మందిరానికి అమర్చవచ్చు.. అలాగే గుమ్మాలకు టెర్రాకోటాతో రూపొందించిన డోర్ హ్యాంగింగ్స్‌ని కూడ వేలాడదీయచ్చు. ఇక సాధారణంగా పూజగదిలో రోజూ ఇత్తడి సామగ్రిని ఉపయోగించడం మనకు అలవాటు! అయితే ఈ పండగ రోజున మీకు వీలుంటే వీటికి బదులుగా వెండి, రాగి వంటి వస్తువుల్ని వాడచ్చు. □



## వనజీవి దరిపల్లి రామయ్య బయోపిక్




రామయ్యగా ప్రసిద్ధి చెందిన వనజీవి దరిపల్లి రామయ్య జీవిత కథ వెండితెరపైకి వచ్చింది. సమాజానికి పర్యావరణ సందేశాన్ని అందించిన ఈ మహనీయుడి జీవితం ఆధారంగా రూపొందిన వనజీవి రామయ్య బయోపిక్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే గద్దర్ అవార్డుల్లో బెస్ట్ షార్ట్ ఫిలిమ్స్ విభాగంలో ఎంపికైంది. తాజాగా చిత్రయూనిట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ప్రత్యేక ప్రివ్యూ ప్రదర్శన నిర్వహించిందిఈ చిత్రాన్ని భారతీయ భాషల్లో కూడా విడుదల చేయాలని నిర్ణయించినట్లు చిత్ర బృందం వెల్లడించింది. దర్శకుడు వేముగంటి మాట్లాడుతూ, కోటి మొక్కలు నాటి ప్రకృతికి సేవ చేసిన రామయ్య గారి జీవితం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రామయ్య పర్యావరణ పరిరక్షణలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. 'వృక్షో రక్షతి రక్షి తః" అనే నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఊరూరూ తిరిగిన ఆయన, పద్మశ్రీ అవార్డు వచ్చింది. శుభకార్యాల్లో మొక్కలను బహుమతులుగా ఇవ్వడం ద్వారా సరికొత్త ఆచారాన్ని నెలకొల్పారు. చెట్ల గింజలను సేకరించి అటవీ ప్రాంతాల్లో చల్లడం ఆయన నిత్యకృత్యంగా ఉండేది.

## చంద్రబోస్ ఆవిష్కరించిన 'ధర్మస్థల నియోజకవర్గం' లిరికల్ సాంగ్



మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'ధర్మస్థల నియోజక వర్గం'. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేర్సు భాస్కర్ నిర్మిస్తోన్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం.. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపు కుంటోంది. ఈ చిత్ర మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఇటీవలే మేకర్స్ ప్రారంభించారు. ఈ పాట ఆవిష్కరణ అనంతరం లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ.. 'ధర్మస్థల నియోజకవర్గం ' కాన్సెప్ట్ నాకు బాగా నచ్చింది. ఈ సినిమాలో 'న్యాయం చేయరా దేవుడా..' అనే లిరికల్ సాంగ్‌ని విడుదల చేసినందుకు సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ.. 'న్యాయం చేయరా దేవుడా..' పాటకు లిరిక్స్ అందించడమే కాకుండా, మేము అడగగానే ఆవిష్కరించిన ఆస్కార్ విజేత చంద్రబోస్ గారికి మా టీమ్ తరపున ధన్య వాదాలు తెలుపుకుంటున్నాము. సంగీత దర్శకుడు మహావీర్ ఎల్లెందర్ మాట్లాడుతూ.. నేను సంగీతాన్ని అందించిన ధర్మ స్థల నియోజక వర్గం సినిమా నుండి ఈ రోజు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ గారు స్వరపరిచిన న్యాయం చేయరా దేవుడా సాంగ్ ఆయన చేతుల మీదుగా విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

## తెర

## ఉగాదిన 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల




'ఉస్తాద్ భగత్ సింగ్' చూసిన ప్రతి ఒక్కరూ అనుకుంటారు: ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్' రూపంలో ఒక మంచి తెలుగు సినిమా వస్తుంది: కథానాయిక శ్రీలీల 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా కాగా, ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, మాస్ సినిమాకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఉగాది కానుగా మార్చి 19వ తేదీన 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం చిత్ర బృందం, ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను నిర్వహించింది. ఈ సందర్భంగా కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. "ముందుగా మీడియా మిత్రులకు కృతజ్ఞతలు. చాలా రోజుల తరువాత మిమ్మల్ని ఇలా కలవడం సంతోషంగా ఉంది. ఈ ఉగాది 'ఉస్తాద్ భగత్ సింగ్' కాబోతుంది. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లా డుతూ.. "చాలా చాలా సంతోషంగా ఉంది. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేయాలనేది మా కల. అది ఉస్తాద్ భగత్ సింగ్‌తో నెరవేరింది. ఐదారేళ్ళ క్రితం సినిమా చేయాలనుకున్నాము. కోవిడ్, పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం వంటి కారణాల వల్ల.. గతేడాది జూన్ లో సినిమా ప్రారంభించాము. కథానాయిక శ్రీలీల మాట్లాడుతూ.. "ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు. తెలుగు నూతన సంవత్స రాది కానుకగా మా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదలవుతుండటం మాకు చాలా చాలా ప్రత్యేకం. సినిమా పట్ల మేము చాలా నమ్మకంగా ఉన్నాము.

## అవార్డులు గెల్చుకున్న 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా వరుసగా అవార్డ్స్ సొంతం చేసుకుంటోంది. ఇటీవలే ఈ సినిమాకు ఉత్తమ నటిగా రశ్మిక గద్దర్ అవార్డ్ సొంతం చేసుకుంది. ఇక తాజాగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో ఈ సినిమాకు మూడు అవార్డ్స్ దక్కాయి. చెన్నైలో జరిగిన శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ 28వ ఉగాది పురస్కారాల్లో ఉత్తమ నటిగా రశ్మిక, ఉత్తమ విలన్ గా దీక్షి త్ శెట్టికి అవార్డ్స్ దక్కాయి. ఉత్తమ రచన, దర్శకత్వం విభాగంలో బాపు రమణల పురస్కారం దర్శకుడు రాహుల్ రవీంద్రన్ గెల్చుకున్నారు. దీక్షి త్ శెట్టి, రాహుల్ రవీంద్రన్ ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా అవార్డ్స్ స్వీకరించారు. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించారు.

## జాక్ పాట్ కొట్టిన రియా కపూర్..



ఏకంగా 4వేల కోట్ల బడ్జెట్ మూవీలో! భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమాలో నటించే ఛాన్స్ రావడం అంటే మామూలు విషయం కాదు. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమాలో నటించే ఛాన్స్ రావడం అంటే మామూలు విషయం కాదు. తాజాగా నటి రియా కపూర్ ఈ మెగా ప్రాజెక్టులో తాను భాగమయ్యానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. రణబీర్ కపూర్ సరసన కీలక సీన్లలో కనిపిస్తానని ఆమె చెప్పడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా చర్చ మొదలైంది. అసలు ఆమె పోషిస్తున్న పాత్ర ఏంటి? ఫ్యాన్స్ ఏమనుకుంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. రణబీర్ కపూర్‌తో స్క్రీన్ షేరింగ్: రణబీర్ కపూర్ 'రాముడి' పాత్రలో నటిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో తనకు చాలా ముఖ్యమైన రోల్ దక్కిందని రియా కపూర్ స్వయంగా వెల్లడించింది. కేవలం చిన్న పాత్ర మాత్రమే కాకుండా, కథను మలుపు తిప్పే కీలక సన్నివేశాల్లో తాను కనిపిస్తానని ఆమె పేర్కొంది. ఇక ముఖ్యంగా రణబీర్ కపూర్‌తో కలిసి నటించే సీన్స్ సినిమాకు హైలైట్‌గా ఉంటాయని చెప్పడంతో అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోయింది. అయితే తన క్యారెక్టర్ పేరును మాత్రం ఆమె ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచింది. ఇంటర్వెల్‌లో స్నాక్స్ సరిపోవు..ఫుల్ మీల్స్ ఆర్డరివ్వాలి సోషల్ మీడియాలో ఫ్యాన్ థియరీస్: రియా కపూర్ ప్రకటన వచ్చినప్పటి నుండి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రామాయణంలో ఆమె ఏ పాత్రలో కనిపించవచ్చు అనే దానిపై ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.

## 'హ్యాపీ రాజ్' ఫస్ట్ సింగిల్ అద్దిరా లెక్క రిలీజ్



స్టార్ కంపోజర్‌హీరో జివి ప్రకాష్ కుమార్ అప్ కమింగ్ మూవీ 'హ్యాపీ రాజ్'. హీరో డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ వద్ద సహాయ దర్శకుడిగా పని చేసిన మరియా రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బియాండ్ పిక్చర్స్ బ్యానర్ పై జైవర్ధ నిర్మించారు. మ్యాడ్ ఫేం శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిచింది. మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పీ ద్వారా మార్చి 27న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సృష్టిస్తోంది, ఇటివల విడుదలైన పోస్టర్ కి అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'అద్దిరా లెక్క" సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరన్ అదిరిపోయే బీట్స్‌తో ఈ సాంగ్‌ని కంపోజ్ చేశారు. గాయకుడు గోవింద్ ప్రసాద్ ఎనర్జీతో పాడిన ఈ పాటకు రెహ్మాన్ రాసిన లిరిక్స్ మంచి వైబ్ తీసుకొచ్చాయి.ఈ సాంగ్‌లో జివి ప్రకాష్ కుమార్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ స్పెషల్ హైలైట్‌గా నిలిచాయి. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, స్టెప్స్ అన్నీ కలిసి సాంగ్‌ను మరింత ఎంటర్టైనింగ్‌గా మార్చాయి.రిలీజ్ అయిన వెంటనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటూ, ఇన్స్టంట్ హిట్‌గా మారింది.

## ఆదుకుని సహకరించండి..

### మూడేళ్లుగా మంచాన పడ్డ ఇంటి యజమాని



చీపురుపల్లి మార్చి 18 ప్రభాతవార్త. పేరా ప్లీజ్. అనే వ్యాధితో 2023 నుండి మంచానపడ్డ దువ్వూరి సాయి కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని తన భార్య దువ్వూరి లావణ్య బుధవారం నాడు తన ఇంటి వద్ద విలేకరులతో వాపోయారు. 2023 వరకు ఓ ప్రైవేట్ షాపులో పనిచేసుకుంటూ కుటుంబాన్ని తన భర్త పోషించే వారిని ఆ ఏడాది మార్చి నెల 28న అనారోగ్య కారణంతో మంచాన పడిన నాటినుండి తమ జీవనోపాధి కుంటిపడిందని వివరించారు. ఆ వ్యాధి కారణంగా పొట్ట భాగం నుండి క్రింది వరకు శరీరానికి ఎటువంటి స్పర్శ లేకుండా పోయిందని మంచానపడ్డ బాధితుడు కూడా వివరించారు. నాటినుండి ఇప్పటివరకు తిరగని ఆసుపత్రులు లేవని, వారు వాపోయారు.

## చెప్పిందే చేసి చూపించే నాయకుడు చంద్రబాబు .. కళా

చీపురుపల్లి మార్చి 18 ప్రభాతవార్త.. ఎన్నికల ముందు ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చారో వాటిని శతశాతం నెరవేర్చి సుదీర్ఘ అనుభవం గల నాయకుడిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి మా చంద్రబాబు నాయుడు అని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి లోని వికలాంగుల ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా సక్సెస్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తారని చేయబోయేదే చెప్తారని వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు పెన్షన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా దీవెన, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలను ఘనంగా చేపట్టారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, డి డి ఓ కే హేమ సుందర్, ఆర్టీసీ అధికారులతో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, పనస మణికంఠ, గరివిడి మండలం నాయకులు ఆరిపాక సురేష్ , పైన బలరాం, చీపురుపల్లి గరివిడి, మెరకముడుదాం, గుర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు మద్దతు ధర ఇవ్వాలి..

### జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు డిమాండ్..



చీపురుపల్లి మార్చి 18 ప్రభాతవార్త.. మొక్కజొన్న పండిస్తున్న రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు 2400 మద్దతు ధర ఉండగా బయట మార్కెట్లో 1500 నుండి 1600 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీని కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు అంబల్ల గౌర్నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు కరణం సన్యాసినాయుడు, ఎస్ సీతమ్ నాయుడు, కెల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక





శృంగవరపుకోట, మార్చి 18, ప్రభాతవార్త.. మండలం లోని కిల్తంపాలెం నవోదయకు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. చామాలపల్లి గ్రామానికి చెందిన టి.రిషిత, వి.శశికుమార్ ఇద్దరు విద్యార్థులు దొగ్గపేట ప్రభుత్వ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నారు.ఇటీవల నవోదయలో నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో వీరిద్దరూ అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి ఎంపికయ్యారు.ఇద్దరు విద్యార్థులు ఎంపిక పట్ల స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## పాడి పశువులకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్ తప్పనిసరి

### డివిజన్ ఉప సంచాలకులు దామోదర్ రావు



చీపురుపల్లి మార్చి 18 ప్రభాతవార్త.. ఎదకు వచ్చిన ప్రతి పాడి పశువుకు త్రిబుల్ ఎస్ ఇంజక్షన్లు తప్పనిసరిగా రైతులు చేయించాలని ఆ శాఖ విజయనగరం డివిజన్ ఉపసంచాలకులు ఎన్ దామోదర్ రావు సూచించారు .చీపురుపల్లి మండలం పుర్రెయవలస గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశు ఘణా బివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖఆధ్వర్యంలో కృత్రిమ గర్భ దారణ ద్వారా పుట్టిన ఆడ దూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ సారిక మోహనరావు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విజయనగరం డివిజన్ ఉపసంచలకులు డా. ఎన్. దామోదర రావు దూడలను పరిశీలించి వాటి పోషణ విషయంలో తగు సూచనలు తెలియచేశారు. ప్రతి ఒక్కరూ ఎదకు వచ్చిన తమ పాడిపశువు త్రిబుల్ ఎస్ గర్భ దారణ ఇంజక్షన్ లు చేయించుకోవాలని రైతులు కి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో 50 మంది రైతులు తమ దూడల ను ప్రదర్శించడం జరిగింది. పాడి రైతులకు బహుమతులు,మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. సిహెచ్.సుబ్రమణ్యం చీపురుపల్లి సహాయసంచలకులు, డి ఎల్ డి ఏ డాక్టర్ జగదీశ్, డాక్టర్.హైమావతి, ఎల్ ఎస్ ఏ వాసు ఏ హెచ్ ఏ లు ,గోపాలమిత్ర గ్రామ ఉప సర్పంచ్ కంది అప్పలనాయుడు, కంది రమణ, సారిక రమణ,గురన సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నాం

శృంగవరపుకోట,మార్చి18, ప్రభాతవార్త.. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి సరికొత్త పథకాలకు శ్రీకారం చుడుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.బుధవారం ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ వేదికగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే దిశగా దివ్యాంగుల శక్తి పథకాన్ని ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే హామీ ఇచ్చిన మేరకు మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని అయితే మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినప్పటికీ దివ్యాంగుల ఆర్థిక భారాన్ని తగ్గించాలనే మానవీయ కోణంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని ఆమె కొనియాడారు.ప్రతి అర్హుడు ఈసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మురళీ,తహశీల్దార్ శ్రీనువాసరావు,ఆర్టీసీ అధికారులు మండల పార్టీ అధ్యక్షులు డోకుల చిన్న అచ్చం నాయుడు,పీఏసీఎస్ చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇందుకూరు శ్రీనురాజు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్,కూటమి నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## రైతులకు వరం.. రైతన్నా మీకోసం

నెల్లిమర్ల, మార్చి 18, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు వరం అని టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు అన్నారు.రైతన్నా మీకోసం వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గొర్లిపేట,సారిపల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులతో కలిసి రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం గురించి సమగ్రంగా వివరించారు. కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాజారావుతోపాటు రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న , ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు ,మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు ,గొర్లెపేట గ్రామం పార్టీ అధ్యక్షులు గొర్లె జగన్నాథం ,మహంతి శ్రీహరి ,పాపినాయుడు ,సారిపల్లి గ్రామం పార్టీ అధ్యక్షులు ,సారిపల్లి బాబురావు , బోను మహంతి ఆదినారాయణ, సారిపల్లి గోపాల కృష్ణమూర్తి, మత్స్యకార సహకార సొసైటీల డైరెక్టర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

**భూసాయివలసలో...**

రామభద్రపురం మండలం భూసాయివలస గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి వి టీ రామారావు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆదారిత పంటల సాగు, అగ్రి టెక్, డ్రోన్ వినియోగం, పంటల మద్దతుధర, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ముచ్చెర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరావు , ఉప సర్పంచ్ కె తిరుపతిరావు,మండల వ్యవసాయ అధికారి అమరా శివ, రైతు సేవా కేంద్ర సిబ్బంది బి రాజశేఖర్,తినివీ పి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా జీడి మామిడి

గరివిడి మార్చి.18 ప్రభాత వాత్త ఏడాది జీడి మామిడి పంట ఆశాజనకంగా ఉండటంతో రైతన్న మోములో దరహాసం వెల్లివిరిస్తోంది. దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉండటంతో అన్నదాత ముఖాల్లో ఆనందం తొంగిచూస్తోంది. లేలేత పూతతో పాటు చిలకాకు పచ్చని రంగులో జీడి పిక్కలు జీడి చెట్లకు చిక్కగా కనిపిస్తుండటంతో దిగుబడి అధికంగా ఉంటుందని రైతాంగం సంబర పడుతోంది. ఏడాదంతా పంటకు అవసరమైన క్రిమిసంహారక మందులు చల్లి,ఆపై ఎరువుల వేసి,కలుపు మొక్కలు తొలగించి పంటకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టిన రైతన్నలు విరగ కాసిన పిక్కలతో కళకళలాడుతున్న జీడిమామిడి చెట్లు వంక చూసి అమితానందానికి లోనవుతున్నారు. గరివిడి మండలంలో 1270 ఎకరాల్లో జీడి మామిడి సాగులో ఉంది.ప్రధానంగా బొండపల్లి, ఎం.దుగ్గివలస, మందిర వలస,గధబ వలస, ఆవగూడెం,అయితంవలసల్లో అధికంగా ఉంది. దిగుబడి అధిక స్థాయిలో ఉంటుందని రైతుల్లో ఆశలు చిగురిస్తున్న వేళ మున్ముందు కూడా ప్రకృతి సహకరించాలని ఆశిద్దాం.

## అప్రమత్తతతో క్షయ వ్యాధిని జయించాలి



గరివిడి మార్చి 18.. అప్రమత్తతతో క్షయ వ్యాధిని జయించాలని గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైధ్యాధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని ఆమె పేర్కొన్నారు. గరివిడి పశువైద్య కళాశాలలో టి బి వ్యాధి పై అవగాహన సదస్సు గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,చీపురుపల్లి టి బి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య విద్యార్థులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. విద్యార్థులు క్షయ వ్యాధికి దూరంగా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ర్యాబిస్ సోకకుండా మూడవ డోసు టీకా ని విద్యార్థుల కు విజయవంతం గా వేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి టి బి సూపర్ వైజర్ జి.లలిత, పశువైద్య కళాశాల ఇంటర్ షిప్ సమన్వయ కర్త డాక్టర్ బి.ప్రకాష్, ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ గంగునాయుడు, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ రవి కుమార్ ప్రభృతులు పాల్గొని టి బి , ర్యాబిస్ టీకాలు పై పలు అంశాలను వివరించారు. పశువైద్య విద్యార్థులు, కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలపై రైతులకు అవగాహన కోసమే రైతన్న మీకోసం



దత్తరాజేరు, మార్చి 18 ప్రభాత వార్త వచ్చే ఖరీఫ్లో రైతులు పంటలు వేసుకోవడానికి ముందస్తుగా ప్రభుత్వం పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలని రైతులకు అవగాహన కల్పించడానికి రైతన్న మీకోసం ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందమ్మ తెలిపారు బుధవారం దత్తి రాజేరు రైతు సేవ కేంద్ర పరిధిలో చుక్కపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఎరువులు వినియోగం నీటి వినియోగం ఆధారత పంట అగ్రాటెక్ గ్రౌండ్ వినియోగం ఉద్యాన పంటలపై రైతులుకు అవగాహన కల్పించారు పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించారు హార్టికల్చర్ ట్రాన్స్ఫర్మేషన్ రైతు గుర్తింపు నెంబర్ పి ఎం డి ఎస్ నవధాన్యాల సాగు పంటల గురించి రైతులకు చెప్పడం జరిగిందన్నారు ఏపీ సీ ఎన్ ఎఫ్ వారు విత్తన గులుకులు తయారీ విధానం చేసి చూపించడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెప్ప చంద్రశేఖర్ గ్రామ వ్యవసాయ సహాయకులు ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన విప్ జగదీశ్వరి



కురుపాం,మార్చి18 ప్రభాతవార్త. కురుపాం నియోజకవర్గంలో రావాడ రామభద్రపురంలో దివ్యాంగ శక్తి పథకాన్ని కురుపాం , ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బస్సులో కూర్చొని దివ్యాంగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, ఆర్.ఆర్.బి పురం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

కురుపాం, మార్చి18 ప్రభాతవార్త. కూటమి ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల హక్కులను దెబ్బతీసే విధానాలు అమలు చేస్తోందని బెంతోరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయత్నం గిరిజన సమాజానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బి అనిల్ అన్నారు. బుధవారం మండలంలో ఉదయపురం పంచాయతీ సంజీవాయి గ్రామం వద్ద గిరిజనులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించిన రిజర్వేషన్లు, భూమి హక్కులు, విద్యా మరియు ఉపాధి అవకాశాలు ప్రమాదంలో పడతాయని ఇప్పటికే ఉన్న గిరిజనులకు లభిస్తున్న ప్రయోజనాలు తగ్గిపోతాయని, ఇది గిరిజన సమాజానికి మరణాంతక నష్టాన్ని కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.గిరిజనుల హక్కులను కాపాడటం మా బాధ్యత. ఎస్టీ జాబితాలో మార్పులు చేసి ఇతర వర్గాలను చేర్చడం ద్వారా మా వాటాను కొల్లగొట్టే ప్రయత్నాన్ని మేము ఏమాత్రం సహించమని ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునర్విచారించి గిరిజనుల ప్రయోజనాలను రక్షించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని అన్నారు. కార్యక్రమంలో బి. లక్ష్మణ్, బి. వసంత హార్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఎన్ సొల్యూషన్స్ ప్రతినిధుల వితరణ



విజయనగరం మార్చి 18 ప్రభాతవా ర్త విజయనగరం నగర పరిధిలోని వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో మంగళవారం మిమ్స్ వైద్య కళాశాల వైద్య బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరానికి హాజరైన రోగులకు వాటర్ బాటిల్స్, టాటా గ్లూకోజ్, బిస్కెట్ ప్యాకెట్లను నగరానికి చెందిన ఎన్ సొల్యూషన్స్ సోలార్ కంపెనీ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఎన్ సొల్యూషన్స్ అధినేత రవ్వా లక్ష్మి బాయి ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.

## ఘనంగా విజన్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




విజయనగరం, మార్చి 18 ప్రభాతవార్త నగరంలోని ప్రదీప్ నగర్ లోని విజన్ పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆ పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల అభివృద్ధికి . విద్యా ప్రమాణాల పెంపుదలకు విశేష కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ స్వాతిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని, ఆ దిశగా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే



బొబ్బిలి, మార్చి 18 ప్రభాతవార్త . రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకం ఈరోజు బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు. బుడా చైర్మన్ టి లక్ష్మీనాయుడు మాజీ చైర్మన్ ఆర్ శరత్ బాబు. పట్టణ పార్టీ అధ్యక్ష డు శ్రీనివాసరావు బిజెపి జనసేన కార్యకర్తలు తో పాటు దివ్యాంగులు బస్సు ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటం దివ్యాంగులతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులతో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణం చేసి వారిని ఆనందంపజేశారు. కార్యకర్తలు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఆర్టీసీ కమర్షియల్ మేనేజర్ హెచ్ దివ్య మాట్లాడుతూ దివ్యాంగుల కోసం సీట్లలో స్టిక్కర్లు అమర్చుతాం కొత్త బస్సులు వేసే అవకాశం లేదు ఉన్న బస్సుల్లోనే దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు దివ్యాంగులంతా బస్సు పాసుల కోసం కొత్తగా చేయించుకోవాలని అన్నారు.

**రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే**

సీతయ్యపేట గ్రామంలో ఎమ్మెల్యే ఆర్వి ఎస్కెకే రంగారావు ఆధ్వర్యంలో ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధి చేకూరిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే అధికారులు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించి డిమాండ్ ఆధారిత పంటల వైపు మొగ్గు చూపాలని పంట మార్పిడి చేయాలని నీటి భద్రతపై రైతులు అవగాహన కలిగి ఉండాలని చర్చించడం జరిగింది రైతులు విజ్ఞానవంతులు అవ్వాలని ఆయన అన్నారు శాస్త్రీయ పద్ధతులను అవలంబించటానికి సాంకేతికత అందజేసే మొబైల్ యాప్ గురించి వివరించారు సర్పంచ్ వాసిరెడ్డి నారాయణ భాస్కరరావు హార్టికల్చరి వెటర్నరీ మండల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మజ్జి శ్యామ్ సుందర్ శ్యామసుందర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులు హాజరు కావాలి

మక్కువ, మార్చి 18, ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా పామ్ ఆయిల్ రైతు సంగం ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు కావూరి సాంబశివరావు మృతికి సంతాపం తెలుపుతూ సాలూరు మండలం చింతలవలస ఆయిల్ ఫామ్ కలెక్షన్ సెంటర్ వద్ద సంతాప సభ నిర్వహించనున్నట్లు పామాయిల్ రైతులు సంఘం సభ్యులు తెలిపారు. 1990 నుండి రైతులను మాయ చేసే అన్నారు. కావూరి చొరవ తో 10 శాతముగా ఉన్న రైతు వాటా 15 శాతంగా గింతలలో0 శాతంగా ఉన్న వాటాను టన్నుకు 80 కేజీలకు శాశ్వతంగా పెంచాలి అని రైతుల తరపున పార్లమెంటులో పోరాడి శాశ్వతంగా ఇప్పించిన ఘనత కావూరి సాంబశివరావు దేనని సంఘ రైతులు తెలిపారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

### ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



నెల్లిమర్ల, మార్చి 18, ప్రభాతవార్త రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన దివ్యాంగ శక్తి" పథకాన్ని ఆమె బుధవారం నెల్లిమర్లలో లాంఛనంగా ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులో దివ్యాంగులతో కలిసి రామతీర్థం వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, బంగారు సరోజిని, ఎం.ఎం. నాయుడు, గంటా సతీష్, రవ్వ నాని, అప్పికొండ రవికుమార్, అంబల్ల అప్పలనాయుడు, ఎడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు, సారిపల్లి శంకర్, ఎల్లంకి శ్రీహరి, నవుగట్ల పైడిరాజు, అవునాపు మురళీకృష్ణ, ఎంపీడీవో రామకృష్ణారాజు, తాసిల్దార్ కే. శ్రీకాంత్, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు కెల్ల వెంకటరమణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రంజాన్ తోఫా సరుకుల వితరణ



నెల్లిమర్ల, మార్చి 18, ప్రభాతవా ర్త నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో ఉన్న ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సుమారు రెండు లక్షల రూపాయల స్వంత సొమ్ముతో రంజాన్ తోఫా పేరి ట రేషన్ సరుకులను వితరణగా అందజేశారు. ఇందులో భాగంగా బుధవారం నెల్లిమర్లలోని మసీద్ లో జరిగిన కార్యక్రమంలో 130 కుటుంబాలకు రంజాన్ తోఫా సరుకులను పంపిణీ చేశారు. మొత్తం 6 రకాల నిత్యావసర వస్తువులతో ఒక ప్యాకెట్గా సిద్ధం చేసి, వాటిని ఆయా కుటుంబాలకు అంద చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పర్వదినం దానం, దయ, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు,బంగారు సరోజిని, ఎం ఎం నాయుడు, రవ్వా నాని, గంటా సతీష్, అప్పికొండ రవికుమార్, ఎడ్ల గోవిందరావు పతివాడ గోవిందరావు, తుమ్ము వెంకటరమణ,అవనాపు మురళీకృష్ణ, సారిపల్లి శంకర్ ముస్లిం సంఘ ప్రతినిధులు, కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజన్ పాఠశాల స్పోర్ట్స్ డే



పార్వతిపురం, మార్చ్18, ప్రభాతవార్త: నిత్యజీవితంలో ఆటలు అనేవి ఒక భాగంగా ఉండాలని, ఆటలు మనిషిలో ఉత్సాహాన్ని మానసిక వికాసాన్ని కలిగిస్తాయని శ్రీజన్ విద్యాసంస్థల డీన్ యు. శ్రీను అన్నారు. మంగళవారం పాఠశాలలో స్పోర్ట్స్ డే నిర్వహించారు కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు అతిధి గా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డా బి.వెంకట రావు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ముందుగా శాంతి కపోతాలను ఎగురవేసి ప్రారంభించడం జరిగింది. ఆటలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిది మరియు గౌరవ అతిథులు ప్రశంశాపత్రాలను, బహుమతులను అందజేశారు. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన మన్యం నృత్యం, మార్చ్ పాస్ట్, కరాటి , పిరమిడ్లు , కోలాటం, యోగా మొదలైనవి చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ వి.నాగరాజు , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొనారు.

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు

విజయనగరం : నూతన సంవత్సర ఉగాది ప్రతి ఇంట్లో సిరిసంపదలతో పాటు సుఖశాంతులు నింపాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మంత్రి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ అని ఆయన తన సందేశంలో తెలిపారు. తెలుగు వారు గర్వంగా జరుపుకునే ఈ పండుగ వారి నూతన ఆశలకు, ఆశయాలకు వేదిక కావాలన్నారు. పరాభవ నామ సంవత్సరంలో లక్ష్యాలన్నీ సాకారమై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ముందంజలో ఉంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితంలోని కష్టసుఖాల కలయికను సూచిస్తాయని, పరాభవ నామ సంవత్సరంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## కిల్తంపాలెం పంచాయతీ సర్పంచ్ మృతి

శృంగవరపుకోట, మార్చి 18, ప్రభాతవార్త. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ సర్పంచ్ సుంకర ఈశ్వరరావు(70) మృతి చెందారు. ఈయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందారు. కిల్తంపాలెం సర్పంచ్ గా మూడు సార్లు పదవి చేపట్టారు. అలాగే గతంలో మూల బొడ్డవర వైస్ సర్పంచ్ గా కూడా పదవిని చేపట్టారు. గ్రామ ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి సుంకర ఈశ్వరరావు బాగా కృషి చేశారు. అందుకే అనేక సార్లు ఆయనను సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నారు. గౌరీపురంలో నివాసం ఉంటున్న సర్పంచ్ ఈశ్వరరావు మృత దేహం వద్దకు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు ప్రజలు అభిమానులు చేరుకుని నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్**

(ప్రభుత్వ యాజమాన్యంలో గల షెడ్యూల్డ్ బ్యాంక్)

ఫోర్ట్ బొబ్బిలి బ్రాంచ్, విజయనగరం రీజియన్

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల అమ్మకం ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)**

**TL GPAB- A/c No -73144718414 (Old) & 632630000011169 (New)**

వీరికి:

**ఋణగ్రహీత: శ్రీ బండి బాబ్జీ,** తండ్రి : లక్ష్మయ్య, **కెవైసి చిరునామా:** ఇ.నెం. 18-198, ఆకుల రెల్లి వీధి, బొబ్బిలి, విజయనగరం - 535558. **ఆస్తి చిరునామా:** ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, 5వ వార్డు, బ్లాక్-17, సర్వే నెం.343/19, సమీప డోర్ నెం.17-29/2, ఆకుల రెల్లి వీధి యొక్క పడమర వరుస, బొబ్బిలి మున్సిపాలిటీ, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా - 535558. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి కాకల కవిత,** భర్త: కాకల చంద్ర శేఖర్ బాబు, హరిజన వీధి, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం - 535558. **తనఖాదారు/లు: శ్రీ బండి బాబ్జీ,** తండ్రి : లక్ష్మయ్య & **శ్రీమతి కాకల కవిత,** భర్త: కాకల చంద్ర శేఖర్ బాబు, **హామీదారులు: 1. శ్రీ సంబంగి సత్యనారాయణ,** తండ్రి : అప్పల నాయుడు, ఇ.నెం. 4-131, మారెమ్మ గుడి వీధి, తిరుపతి పురం, పశ్చిమగోదావరి - 534134. **2. శ్రీ చొక్కపు శ్రీనివాసరావు,** తండ్రి : సన్యాసి, సి-62, మహారాణిపేట, బొబ్బిలి, విజయనగరం జిల్లా - 535558.

**విషయము: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఫోర్ట్ బొబ్బిలి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్ 2002 క్రింద శ్రీ బండి బాబ్జీ, తండ్రి : లక్ష్మయ్య, గారికి చెందిన ఆస్తి విక్రయించుట**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఫోర్ట్ బొబ్బిలి బ్రాంచ్, వారికి మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం **తేది.09-10-2025న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని **తేది.28.01.2026న** స్వాధీనం చేసుకున్నారు.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఫోర్ట్ బొబ్బిలి బ్రాంచ్,** వారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి యజమాని : శ్రీ బండి బాబ్జీ, తండ్రి : లక్ష్మయ్య :** విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, బొబ్బిలి మున్సిపాలిటీ, బొబ్బిలి టౌన్, ఆకుల రెల్లి వీధి పడమర వైపు, సమీప డోర్ నెం.17-29/2, సర్వే నెం.343/19 పిటి, బ్లాక్ నెం.17, 5వ వార్డు వద్ద గల ఖాళీ స్థలం మరియు అందు గల ఆర్‌సిసి స్లాబ్డ్ ఇంటి యావత్తు స్థిరాస్తి.

**మొత్తం విస్తీర్ణం - 333.33 చ॥గ॥లు.**

**ఐటమ్ నెం.1:** విస్తీర్ణం 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥లు (ఇంటి ఆస్తి)కి **హద్దులు: తూర్పు నుండి పడమర :** 60 అ॥లు (18.300 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం :** 30 అ॥లు (9.150 మీ॥లు), **తూర్పు :** మున్సిపాలిటీ సిసి రోడ్డు, **దక్షిణం :** కోట పోలయ్య గారి మెట్ట భూమి, **పడమర :** బండి బాబ్జీ ఖాళీ స్థలం కొంతమేర మరియు కోట పోలయ్య మరియు గవరయ్య గార్ల మెట్ట భూమి, **ఉత్తరం :** దాత శ్రీమతి కాకల కవిత గారి ఐటమ్ నెం.2 ఖాళీ స్థలం.

**ఐటమ్ నెం.2:** విస్తీర్ణం 133.33 చ॥గ॥లు లేదా 111.47 చ॥మీ॥లు (ఖాళీ స్థలం)కి **హద్దులు: తూర్పు నుండి పడమర :** 60 అ॥లు (18.300 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం :** 20 అ॥లు (6.000 మీ॥లు), **తూర్పు :** మున్సిపాలిటీ సిసి రోడ్డు, **దక్షిణం :** బండి బాబ్జీ గారి ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు (ఐటమ్ నెం.1), **పడమర :** బండి బాబ్జీ గారి ఖాళీ స్థలం, **ఉత్తరం :** సూరపల్లి మరియమ్మ గారి ఇల్లు.

తేది : 16.03.2026 | సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం : విజయనగరం | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరఫున

19-3pg10exH.qxd:19-3pg10exH.qxd 1/1/02 6:09 AM Page 1



# ఐపిఎల్‌లో అన్ లక్కీ హీరోలు

## రన్ అవుట్ జాబితాలో దిగ్గజాలు.. అగ్రస్థానంలో హెడ్‌కోచ్ గంభీర్

**న్యూఢిల్లీ:** మరో పది రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 సందడి మొదలవ్వనుంది. ఈ నెల 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య తొలి మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. అయితే ఇదే సమయంలో ఈ మెగా టోర్నీ చరిత్రలో రన్ అవుట్‌కు సంబంధించి ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా బ్యాటర్లకు అత్యంత భారంగా అనిపించే రన్ అవుట్ గణాంకాలను గమనిస్తే పలువురు దిగ్గజ ఆటగాళ్ల పేర్లు ఆ జాబితాలో ఉండటం విశేషం. క్రీజులో ఒక్క పరుగు కోసం ఆశపడి లేదా తోటి బ్యాటర్‌తో సమన్వయ లోపం కారణంగా విలువైన వికెట్లను సమర్పించుకున్న వారిలో టీమిండియా ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అగ్రస్థానంలో నిలిచాడు. గంభీర్ తన ఐపీఎల్ ప్రస్థానంలో ఆడిన 154 మ్యాచ్‌ల్లో ఏకంగా 16 సార్లు రన్ అవుట్ అయ్యి ఈ అన్‌లక్కీ రికార్డును మూటగట్టుకున్నాడు. గంభీర్‌తో పాటు టీమిండియా మాజీ స్టార్ ఓపెనర్



శిఖర్ ధావన్ కూడా ఇదే తరహాలో 16 సార్లు రన్ అవుట్ అయ్యి మొదటి స్థానాన్ని పంచుకున్నాడు. 2008 నుంచి 2024 వరకు సాగిన తన సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌లో ధావన్ 222 మ్యాచ్‌లు ఆడి అనేకసార్లు పరుగుల కోసం ప్రయత్నిస్తూ వికెట్ పారేసుకున్నాడు. వీరిద్దరూ క్రీజులో పరుగుల వేటలో ఎంత వేగంగా దూసుకెళ్తారో, కొన్నిసార్లు అంతే వేగంగా దురదృష్టవశాత్తూ అవుట్ అవ్వడం విశేషం. మైదానంలో అత్యంత చురుగ్గా ఉండే ఈ ఆటగాళ్లే రన్ అవుట్లలో టాప్ ప్లేస్‌లో ఉండటం గమనార్హం. ఈ జాబితాలో తర్వాతి స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ నిలిచాడు. మొత్తం 257 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్, తన కెరీర్‌లో 15 సార్లు రన్ అవుట్ అయ్యాడు. సాధారణంగా కార్తీక్ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లలో బ్యాటింగ్‌కు వస్తుంటాడు. ఆ సమయంలో స్కోరు బోర్డును పరుగుల ఒత్తిడిలో వేగంగా సింగిల్స్, డబుల్స్ తీయబోయి రన్ అవుట్‌గా వెనుదిరిగేవాడు. ఫినిషర్‌గా జట్టుకు భారీ స్కోరు అందించే క్రమంలో ఆయన ఈ చేదు అనుభవాన్ని పదిహేను సార్లు చవిచూశాడు. కేవలం కార్తీక్ మాత్రమే కాకుండా టీమిండియా ఆటగాళ్లు సురేష్ రైనా, అంబటి రాయుడు కూడా ఈ రన్ అవుట్ల గండం నుంచి తప్పించుకోలేకపోయారు. రైనా 205 మ్యాచ్‌ల్లో, రాయుడు 204 మ్యాచ్‌ల్లో చెరో 15 సార్లు రన్ అవుట్ అయ్యి కార్తీక్‌తో సమానంగా రెండో స్థానంలో నిలిచారు. ఐపీఎల్ 2026లో మరికొన్ని కొత్త నిబంధనలు వస్తున్న తరుణంలో, ఈ రన్ అవుట్ల సంఖ్య తగ్గుతుందో లేదో చూడాలి.

# వరల్డ్ చాంప్ అంతిమ్ ఓటమి

**న్యూఢిల్లీ:** రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత అయిన అంతిమ్ పంఘల్ ఓటమితో 2026 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అర్హత నుంచి అనూహ్యంగా నిష్క్రమించింది. దీంతో భారత జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. మహిళల 53 కేజీల ఫైనల్లో, స్కోరు బోర్డుపై 2-6తో వెనుకబడిన ఆమె, చివరి క్షణాల్లో 25 ఏళ్ల మీనాక్షిచేతిలో పిన్‌ఫాల్‌తో ఓడిపోయింది. అంతిమ్ ప్రయత్నించిన అన్ని మూవ్స్‌ను మీనాక్షి సమర్థవంతంగా తిప్పికొట్టి, తొలిసారిగా సీనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌కు తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఆమె ఈ సంవత్సరం కూడా తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ, ప్రో రెజ్లింగ్ లీగ్‌లో పర్ఫెక్ట్ రికార్డు సాధించి, ఆ తర్వాత ముహమెట్ మాలో ర్యాంకింగ్ సిరీస్‌లో రజత పతకాన్ని గెలుచుకుంది. ఇక హెవీవెయిట్ విభాగం మహిళల 76 కేజీల ఫైనల్‌లో ఫేవరెట్‌గా ఉన్న ప్రియా మాలిక్‌ను కాజల్ ధోచక్ వెనుక నుండి వచ్చి 4-2 తేడాతో ఓడించింది. మరోవైపు, నీలం సిరోహి (50 కేజీలు), మనీషా భాన్వాలా (57 కేజీలు) వంటి ఇతర అగ్రశ్రేణి రెజ్లర్లు ఆధిక్యతతో గెలుపొందారు. డిఫెండింగ్ ఛాంపియన్ మనీషా ఈసారి 62 కేజీల విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకుంది. మరోవైపు, మాజీ ప్రపంచ పతక విజేత మాన్సీ అహ్లావత్, సవిత, భాగ్యశ్రీ ఫాండ్‌లపై విజయాలు సాధించి 62 కేజీల వెయిట్ క్లాస్‌లో స్థానం సంపాదించారు. మరోవైపు, గాయం కారణంగా నిషా దహియా ఎంపిక ట్రయల్స్ నుండి వైదొలగడంతో, 68 కేజీల వెయిట్ క్లాస్‌లో మాన్సీ లాథర్ స్థానం సంపాదించింది.






**న్యూఢిల్లీ:** ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు తమ సత్తా చాటారు. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో టీమిండియా ప్లేయర్లు టాప్ 5లో ఏకంగా మూడు స్థానాలను కైవసం చేసుకోవడం విశేషం. ఐసీసీ విడుదల చేసిన తాజా వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మహిళల విభాగంలో స్టార్ ఓపెనర్, మహిళా టీం వైస్ కెప్టెన్ స్మృతి మంధాన బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కివర్‌బ్రంట్ రెండో స్థానంలో, భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఐదో స్థానంలో నిలిచి టాప్5లో చోటు సంపాదించుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన బెత్ మూనీ, దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్డ్ కూడా మెరుగైన ర్యాంకులు సాధించారు. ఇక పురుషుల విషయంలో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగా, భారత రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రెండో స్థానంలో నిలిచి తన ఫామ్‌ను చాటుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రాహీం జద్రాన్ మూడో స్థానంలో, భారత కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో, యువ సంచలనం శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో నిలిచారు. బౌలింగ్ విభాగంలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ నంబర్ 1 స్థానాన్ని దక్కించుకున్నారు. ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్, దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ తర్వాతి స్థానాల్లో నమీబియాకు చెందిన బెర్నార్డ్ స్కోల్జ్ నాలుగో స్థానంలో నిలిచారు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో కూడా ఆఫ్ఘనిస్తాన్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. అజ్మతుల్లా ఒమర్జాయ్ మొదటి స్థానంలో ఉండగా, సికందర్ రజా (జింబాబ్వే), మహ్మద్ నబీ (ఆఫ్ఘనిస్తాన్) టాప్3లో నిలిచారు.

## సింగపూర్ నేషనల్స్‌లో..
# ఆస్థాకు రజతం

**న్యూఢిల్లీ:** సింగపూర్ నేషనల్స్ ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన ఆస్థా చౌదరి 200 మీటర్ల బటర్‌ఫ్లైలో అత్యుత్తమ సమయాన్ని నమోదు చేసింది. నాలుగేళ్ల క్రితం అపేక్ష ఫెర్నాండెజ్ నెలకొల్పిన 2:18.18 సెకన్ల రికార్డును 22 ఏళ్ల ఈమె ఒక సెకనుకు పైగా మెరుగుపరిచి, సూపర్ ఫైనల్‌లో 2:17.09 సెకన్లతో రెండవ స్థానంలో నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. జపాన్‌కు చెందిన మత్సురా యు (2:15.91 సెకన్లు) వెనుక నిలిచి, ఓవరాల్ విభాగంలో ఆమె స్వర్ణ పతకాన్ని కోల్పోయినప్పటికీ, ఆస్థా ఆశాజనకమైన ఆరంభాన్ని పొందింది. అయితే మత్సురా యు ప్రధానంగా అండర్ 17 విభాగంలో పోటీ పడటంతో, ఆస్థా కూడా 18 ఏళ్లు పైబడిన వారి విభాగంలో అగ్రస్థానంలో నిలిచి, సీనియర్ విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ఈ రోజు అంతకుముందు జరిగిన ప్రిలిమినరీ రౌండ్‌లో ఆస్థా 2:18.37 సెకన్ల సమయాన్ని నమోదు చేసి, తన హీట్‌లో మొదటి స్థానంలో నిలిచి సూపర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అంతకు ముందు భారత్ మరో 3 పతకాలను కైవసం చేసుకుంది. షిరిన్ (1500మీ ఫ్రీస్టైల్), శ్రీహరి నటరాజ్ (100మీ బ్యాక్‌స్ట్రోక్) రజత పతకాలను గెలుచుకోగా, సాజన్ ప్రకాష్ 200మీ ఇండివిడ్యువల్ మెడ్లేలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు.



## వరల్డ్ బాక్సింగ్ కప్..
# చంద్రికకు టైటిల్

**న్యూఢిల్లీ:** వరల్డ్ బాక్సింగ్ ఫ్యూచర్స్ కప్-2026 మహిళల 51 కేజీల టైటిల్‌ను చంద్రిక పూజారి కైవసం చేసుకుంది. దీంతో బ్యాంకాక్‌లో జరిగిన ఈ పోటీల్లో భారత్ ఒక స్వర్ణం, మూడు రజతాలు, ఒక కాంస్యంతో సహా ఐదు పతకాలను సాధించి తన ప్రచారాన్ని ముగించింది. మహిళల 51 కేజీల ఫైనల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన చంద్రిక ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మర్డోనోవా నజోకాట్‌ను ఓడించింది. యూత్ ఒలింపిక్ వెయిట్ కేటగిరీలలో తమతమ విభాగాలలో ఫైనల్స్‌కు చేరిన ముగ్గురు భారత బాక్సర్లు రజత పతకాలతో సరిపెట్టుకున్నారు. గుంజన్ (48 కేజీలు) ఇంగ్లాండ్‌కు చెందిన తన ప్రత్యర్థి చేతిలో 5-0 తేడాతో ఓడిపోగా, జయశ్రీ దేవి (54 కేజీలు) గట్టిగా పోరాడినా అమెరికాకు చెందిన బాక్సర్ చేతిలో 4-1 తేడాతో పరాజయం పాలయింది. పురుషుల 50 కేజీల విభాగంలో, ఎల్. అంబేకర్ మీతేయ్ కూడా ఉక్రెయిన్‌తో జరిగిన తన చివరి బౌట్‌లో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకున్నాడు. అంతకు ముందు ఉక్రెయిన్‌కు చెందిన యెవాన్‌హెలినా పెట్రుక్‌తో హోరాహోరీగా జరిగిన పోరులో సెమీఫైనల్స్‌లో నిష్క్రమించిన తర్వాత రాధామణి లాంగ్‌జామ్ (57 కేజీలు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.



# లాభాల్లో హ్యాట్రిక్ కొట్టిన సెన్సెక్స్, నిఫ్టీ షేర్లు

## రూ.6 లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబయి, మార్చి 18:** దేశీ ఈక్విటీమార్కెట్లు బుధవారం భారీ లాభాల దిశగా దూసుకుపోయాయి. వరుసగా మూడోరోజు కూడా లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీలు హ్యాట్రిక్ కొట్టాయి. ఇన్వెస్టర్ల సంపద ఏకంగా ఆరు లక్షలకోట్లు పెరిగింది. బిఎస్‌ఇలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ విలువలు ఒక్కసారిగాపెరిగి 439 లక్షలకోట్లకు పెరిగింది. ఇన్వెస్టర్లు ఎక్కువగా ఫెడ్‌రిజర్వు పాలసీ నిర్ణయాలపైనే ఫోకస్ పెంచారు.బిఎస్ఇ సెన్సెక్స్ 633.29 పాయింట్లుపెరిగి 76,704.13 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 196.65 పాయింట్లుపెరిగి 23,777.80 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2.87శాతం, నిఫ్టీ 2.71శాతం చొప్పున లాభపడ్డాయి. ఇన్ఫోసిస్ 2.74శాతం,మహీంద్ర అండ్ మహీంద్ర 2.66శాతం, భారతి ఎయిర్‌టెల్ 1.53శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 1.80శాతంపెరిగితే బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.05శాతం పెరిగింది. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 3202 కంపెనీలషేర్లుపెరిగితే 1088 షేర్లుక్షీణించాయి. 147 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి రికార్డుకనిష్టానికి క్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 92.65కి చేరింది. గత ముగింపు 94.20తో పోలిస్తే మరింతగా క్షీణించింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్‌నెల నాటి సెటిల్‌మెంట్లు 0.39శాతం క్షీణించి రూ. 1,55,



370కి చేరాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 15 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 103.57 డాలర్లుగా కొనసాగింది. ఎల్ అండ్‌టి 1.75శాతంపెరిగితే అర్బన్‌కంపెనీ కూడా 10.33వాతం పెరిగింది. బొడాడా ఇంజనీరింగ్ 3.07శాతం, గ్లెడ్స్ ఫార్మా సైన్స్ 3.29శాతం పెరిగింది. మాన్‌కైండ్ ఫార్మాకూడా 1.72శాతంపెరిగింది. ప్రెసి షన్ వైర్స్ ఇండియా 6.51శాతం పెరిగితే ఆఫీస్ స్పేస్ సొల్యూషన్స్ 0.16శాతం క్షీణించింది. ఫ్రాక్టల్ ఎనలిటిక్స్ మాత్రం 1.19శాతంపెరిగింది. ఇక ఐపిఒలపరంగా జిఎస్‌పి క్రాప్‌సైన్స్ ఐపిఒ బిడ్డింగ్‌లో 1.60రెట్లు కొనుగోళ్లుజరిగినట్లు తేలింది. ఐపిఒ ధరలు రూ.304నుంచి 320గా కంపెనీ నిర్ణయించిన సంగతి తెలిసిందే.




## చమురు మార్కెట్లు అతలాకుతలం
## బ్యారెల్ ముడిచమురు 103 డాలర్లు

**టెహ్రాన్, మార్చి 18:** ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్ భద్రతా వ్యవహారాల వ్యూహకర్త అలీ లారిజానీ మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించిన వెంటనే ప్రపంచ చమురు మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. కొన్ని గంటల వ్యవధిలోనే బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 103 డాలర్లను దాటి, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఆందోళనలకు కారణమైంది. లారిజానీ మరణానికి ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం ఈ మార్గం గుండానే జరుగుతుంది. ఇప్పటికే అమెరికా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో ఈ ప్రాంతంలో భారీ బాంబు దాడులు నిర్వహిస్తుండటంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. సప్లై చైన్ దెబ్బతినే ప్రమాదం ఉండటంతో చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## యాపిల్ కంపెనీని నడిపించేందుకే కట్టుబడిఉన్నా: టిమ్ కుక్

**వాషింగ్టన్, మార్చి 18:** టెక్ దిగ్గజం యాపిల్ సీఈవో టిమ్ కుక్ తన పదవీ విరమణపై వస్తున్న ఊహాగానాలకు బ్రేక్ వేసారు. యాపిల్ కంపెనీని నడిపించేందుకే తాను కట్టుబడి ఉన్నానని, ప్రస్తుతానికి తప్పుకునే ఆలోచన లేదని కుక్ స్పష్టం చేశారు. టిమ్ కుక్ తాను పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఎన్నడూ చెప్పలేదని, అదొకపుకారు మాత్రమేనని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా యాపిల్‌తో తనకున్న అనుబంధాన్నిగుర్తు చేసుకుంటూ నేను చేస్తున్న పనిని ఎంతగానో ప్రేమిస్తున్నాను. యాపిల్ లేని జీవితాన్ని నేను ఊహించలేనని భావోద్వేగంగా తెలిపారు.

## ఆధార్‌తో పాన్ దరఖాస్తు మార్చి 31 వరకే..

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఆధార్‌తో పాన్ దరఖాస్తు మార్చి 31 వరకే విధించారు. ఆ గడువు దాటితే. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత కొత్త పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డుతో పాటు అదనపు డాక్యుమెంట్లను కూడా జత చేయాల్సి ఉంటుంది. కేవలం ఆధార్‌తోనే పాన్ పొందాలనుకుంటే మాత్రం మార్చి31వ తేదీయే తుది గడువు అని కేంద్రానికి చెందిన కామన్ సర్వీస్ సెంటర్ తెలిపింది. బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పాన్ కార్డు అత్యంత కీలకమన్నసంగతి తెలిసిందే. ఇప్పటివరకు నూతన పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు కాపీ ఇస్తే సరిపోయేది.అయితే ఏప్రిల్ 1 నుంచి ఆధార్‌తో పాటు బర్త్ సరిటిఫికెట్, ఓటర్‌ఐడీ కార్డు, మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ వంటి వాటిల్లో ఏదో ఒకటి జత చేయాల్సి ఉంటుంది.

# వాడుకలోలేని ఖాతాలపై పిఎన్బీ హెచ్చరిక

## కెవైసి అప్‌డేట్ లేకుంటే మూసివేస్తాం

**ముంబయి, మార్చి 18:** ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇనాపరేటివ్‌ఖాతాల కస్టమర్లను హెచ్చరించింది. చాలా కాలంగా వాడుకలో లేని (ఇన్‌ఆపరేటివ్) ఖాతాలను పునరుద్ధరించుకోవాలని ఇందుకోసం నో యువర్ కస్టమర్ (కేవైసీ) ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపింది. వచ్చేనెల 15వ తేదీలోగా కేవైసీ అప్‌డేట్ చేయని ఖాతాలను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మూసివేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంకు తన సోషల్ మీడియాలో ప్రకటిం చింది. గడువు ముగిసిన తర్వాత అకౌంట్ క్లోజ్ అయితే, ఎలాంటి బ్యాం కింగ్ లావాదేవీలు జరపడం సాధ్యం కాదని పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఒక సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో కస్టమర్ వరుసగా రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, ఆ ఖాతాను ఇన్ ఆపరేటివ్ అకౌంట్‌గా వర్గీ కరిస్తారు. ఇలాంటి ఖాతాలపైనే పీఎన్‌బీ తాజా ప్రకటన చేసింది. ఖాతా దారులు తమ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తు న్నట్లు తెలిపింది. కవైసీ ప్రక్రియ అంటే కస్టమర్ తన గుర్తింపు, చిరునామా వివరాలను బ్యాంకు వద్ద అప్‌డేట్ చేసుకోవడమే. ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి అధికారిక పత్రాలను బ్యాంకు శాఖలో సమర్పించి కేవైసీని పూర్తి చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో బ్యాంకులు ఆన్‌లైన్ ద్వారా కూడా కేవైసీ అప్‌డేట్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పిస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండటం సర్వసాధారణమైపోయింది. ఉద్యోగం మారినప్పుడు కొత్తగా శాలరీ అకౌంట్ తెరవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి ప్రత్యేక ఖాతా, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం అకౌంట్లు తెరవడం వంటి కారణాలతో ఖాతాల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో అన్నిఖాతాలను చురుగ్గా నిర్వహించడం చాలా మందికి కష్టమవు తుంది. కొన్ని ఖాతాలలో కనీస బ్యాలెన్స్ కూడా మెయింటెయిన్ చేయలేకపోవడంతో వాటిని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. దీర్ఘకాలంగా లావాదేవీలు జరగని ఖాతాలపైనే బ్యాంకులు దృష్టి సారిస్తున్నాయి.

# రికార్డు కనిష్టానికి క్షీణించిన రూపాయి: డాలర్ వర్సెస్ రూపీ 92.63

**ముంబయి, మార్చి 18:**అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ మరోసారి రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. బుధవారం ట్రేడింగ్‌లో రూపాయి విలువ 92.63 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు విత్‌డ్రా కొనసాగడం వంటి అంశాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో బుధవారం ఉదయం 92.42 వద్ద ప్రారంభమైన రూపాయి, ఆ తర్వాత మరింత బలహీనపడింది. మంగళవారం రూపాయి 92.37 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఒకదశలో 92.50 స్థాయిని దాటి కిందకు పడటంతో అమ్మకాల ఒత్తిడి పెరిగిందని, దీనికి తోడు బ్యాంకు సెలవుల కారణంగా డాలర్ల లభ్యత తక్కువగా ఉండటం కూడా రూపాయి పతనానికి కారణమైందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ వివరించారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ భారీగా ఉందని ఆయన తెలిపారు. మరోవైపు పెరుగుతున్న దిగుమతుల బిల్లుల కారణంగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల అధిక ముడి చమురు ధరలు, హార్మూజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయాలు కలగడం వంటి అంశాలు భారత్‌కు దిగుమతి వ్యయాన్ని పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థూల ఆర్థిక పరిస్థితులు రూపాయికి ప్రతికూలంగా ఉన్నాయని రానున్న రోజుల్లో డాలర్‌తో రూపాయి విలువ 92.25 నుంచి 92.95 శ్రేణిలో కదలాడవచ్చని త్రివేది అంచనా వేశారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.